సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
బుధవారం | 14 జనవరి 2026 | హైదరాబాద్
సంపుటి 19 | సంచిక 85
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, పుష్య మాసం బహుళ పక్షం ఏకాదశి సా.6.03, అనూరాధ తె.3.38, వర్జ్యం తె.7.15 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.44 నుంచి 12.28 వరకు తిరిగి రా.10.47 నుంచి 11.39 వరకు




## కుంభమేళాకు మించి
# మేడారం జాతర

- సమ్మక్క--సారలక్క జాతరను ఘనంగా నిర్వహించాలి
- 3 కోట్ల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని అంచనా
- రూ.250 కోట్లకుపైగా నిధులతో పనులు, సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణ
- రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క


2 లో

డా. బీ.ఆర్ అంబేడ్కర్ సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో రాష్ట్ర గిరిజన, ఎస్సి సంక్షేమ, ... శాఖ మంత్రి అడ్లూరి లక్షణ్ కుమార్, రాష్ట్ర పంచాయితీరాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖామంత్రి దనసరి అనసూయ (సీతక్క) లు పాల్గొన్నారు.

ఈనెల 28వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ఈసారి దాదాపు మూడు కోట్లమంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వంలోని వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్షణ్ కుమార్, దనసరి అనసూయలు అన్నారు. మేడారం జాతరపై నేడు



## ప్రతి కుక్క కాటుకు పరిహారం
# చెల్లించాల్సిందే

- రాష్ట్రాలకు సుప్రీంకోర్టు హెచ్చరిక
- వీధి కుక్కలకు ఆహారం పెడుతున్న వారిపై అసహనం
- కుక్కల బెడదను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశం

జాతీయ స్థాయిలో వివాదాస్పదంగా మారిన వీధి కుక్కల అంశంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇకపై కుక్కల దాడిలో గాయపడిన లేదా మరణించిన వారి కుటుంబాలకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే భారీ పరిహారం చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. వీధి కుక్కల నియంత్రణలో నిర్లక్ష్యం వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరికలు జారీ చేసింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్వీ అంజారియాతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్ను విచారించింది. గత ఐదేళ్లుగా వీధి కుక్కల నియంత్రణకు సంబంధించి ఉన్న నిబంధనలను రాష్ట్రాలు సరిగా అమలు చేయకపోవడం వల్లే ఈ దుస్థితి తలెత్తినట్లు అభిప్రాయపడింది.

6 లో


## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు


5 లో

- భారత్-అమెరికా వాణిజ్య చర్చల ముందు మార్కెట్లలో అప్రమత్తత
- 250 పాయింట్లు పతనమైన సెన్సెక్స్
- కన్స్యూమర్ డ్యూరబుల్స్, రియల్టీ షేర్లలో అమ్మకాల ఒత్తిడి
- పీఎస్‌యూ బ్యాంకింగ్, మీడియా రంగాల షేర్లు లాభాల్లో పయనం

## ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోంది

- త్రివిధ దళాల సమన్వయానికి ఇది నిదర్శనం
- ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది

6 లో

## భారత భూభాగంలో చైనా కవ్వింపులు

- పాకిస్థాన్‌తో అడ్డగోలు ఒప్పందం
- తీవ్రంగా ఖండించిన భారత్



సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## 'వీబీ-జీ రామ్ జీ" పథకం
# ఎందుకు వద్దు?

- తెలంగాణకు అదనంగా రూ.340 కోట్లు రాబోతున్నాయి
- గ్రామాలకు ఆస్తులను సృష్టించే పథకం
- ప్రతి ఒక్కరికీ 125 రోజుల పని కల్పించబోతున్నాం
- ప్రజలకు మంచి జరుగుతుంటే ఎందుకింత అక్కసు?
- కాంగ్రెస్ నేతలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ నిప్పులు

*కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "వీబీ-జీ రామ్ జీ" పథకం అద్భుతమని కేంద్ర మంత్రి బండిసంజయ్ కుమార్ కొనియాడారు. గ్రామానికి స్థిరఆస్తులను సృష్టించడంతోపాటు ప్రతి ఒక్కరికి కచ్చితంగా 125 రోజుల పని దొరుకుతుందన్నారు. వ్యవసాయ సీజన్‌లో కూలీలు దొరకక ఇబ్బంది పడుతున్న రైతులకు ఈ పథకం ద్వారా ఉపశమనం కల్పించబోతోందన్నారు. గతంతో పోలిస్తే ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అదనంగా మరో రూ.17 వేల కోట్లు కేటాయించబోతోందన్నారు.*


3 లో

## సీఎం ఫొటోల
# వివాదంపై సిట్

- మద్దూర్‌లో నమోదైన సంచలన కేసు
- డీజీపీ శివధర్ రెడ్డి ప్రకటన



2 లో

హైదరాబాద్‌సీసీఎస్ తో పాటు నారాయణపేట జిల్లా మద్దూర్‌లో నమోదైన సంచలన కేసుల్లో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డిప్రత్యేక దర్యాప్తు బృందం ను ఏర్పాటు చేశారు. ఈ సిట్‌కు హైదరాబాద్‌సీపీ సజ్జనార్ నాయకత్వం వహించనున్నా రు. మొత్తం ఎనిమిది మంది సభ్యులతో ఈ ప్రత్యేక బృందాన్ని డీజీపీ ఏర్పాటు చేశారు.

## అత్యంత పేదరిక నిర్మూలనపై
# గ్రామీణాభివృద్ధి శాఖ ఫోకస్

- మహిళా స్వయం సహాయక బృందాల నేతృత్వంలో అర్హుల గుర్తింపు
- అధికారులకు మార్గ నిర్దేశం చేసిన మంత్రి సీతక్క


2 లో

తెలంగాణ రాష్ట్రంలో అత్యంత పేదరికంలో జీవిస్తున్న కుటుంబాలను సమగ్రంగా గుర్తించి, వారికి సహాయం అందించే దిశగా పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కీలకమైన కసరత్తును ప్రారంభించింది. ఈ ప్రక్రియలో భాగంగా అత్యంత పేద వర్గాల గుర్తింపు, వారి అవసరాల అంచనా, అలాగే విడతల వారీగా పేదరికం నుంచి బయటికి తీసుకొచ్చేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క రాష్ట్ర సచివాలయంలో సోమవారం నాడు శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

## అంతా ఇంతే!



బస్సుల్లో, రైళ్లలో విపరీతమైన రద్దీనట పండక్కి ఇలా వెళ్తున్నాడు !

## అందరికీ వికాసం
# బ్రిక్స్ లక్ష్యం

- బ్రిక్స్ సారథిగా ప్రపంచ సంక్షేమం దిశగా అడుగులు
- బ్రిక్స్-2026 లోగో, అధికారిక వెబ్‌సైట్లను ప్రారంభించిన విదేశాంగ మంత్రి
- విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్


6 లో

ఈ ఏడాది బ్రిక్స్ కూటమి సారథిగా ప్రపంచ సంక్షేమానికి తొలి ప్రాధాన్యం ఇస్తామని భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ వెల్లడించారు. కూటమిలోని అన్ని దేశాలను కలుపుకొని ప్రపంచ సంక్షేమానికి ప్రభావవంతంగా కృషి చేస్తామన్నారు. 2026 సంవత్సరం నాటికి బ్రిక్స్ కూటమి ఏర్పాటై 20 ఏళ్లు గడిచాయని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యవధిలో ప్రపంచ ప్రధాన మార్కెట్లు, వికసిత ఆర్థిక వ్యవస్థల మధ్య సహకార భావనను పెంపొందించే వేదికగా బ్రిక్స్ నిలిచిందన్నారు.

## తెలంగాణలో మున్సిపల్
# ఎన్నికలు షురూ

- తుది ఓటర్ల జాబితా ప్రకటించిన ఈసీ
- మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 52,43,023 మంది ఓటర్లు
- 25,62,369 మంది పురుష ఓటర్లు.26,80,014 మంది మహిళా ఓటర్లు
- 640 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు
- నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధికంగా 3,48,051 మంది ఓటర్లు
- కొత్తగూడెం కార్పొరేషన్‌లో అత్యల్పంగా 1,34,775 మంది ఓటర్లు

తెలంగాణలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం తుది ఓటర్ల జాబితాను ప్రకటించింది. ఎన్నికలు జరగనున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 52,43,023 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించింది.


2 లో

## జననాయగన్‌ను అడ్డుకోవటం
# దుర్మార్గం


6 లో

- సినిమాను అడ్డుకోవడం అంటే తమిళ సంస్కృతిపై దాడి చేసినట్టే
- కేంద్రం కావాలనే అడ్డుకుంటోందన్న రాహుల్ గాంధీ
- తమిళుల గొంతు నొక్కలేరని హెచ్చరిక
- హైకోర్టు తీర్పుపై సుప్రీంకు వెళ్లిన నిర్మాతలు

# అత్యంత పేదరిక నిర్మూలనపై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఫోకస్

● మహిళా స్వయం సహాయక బృందాల నేతృత్వంలో అర్హుల గుర్తింపు ● అధికారులకు మార్గ నిర్దేశం చేసిన మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో అత్యంత పేదరికంలో జీవిస్తున్న కుటుంబాలను సమగ్రంగా గుర్తించి, వారికి సహాయం అందించే దిశగా పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కీలకమైన కసరత్తును ప్రారంభించింది. ఈ ప్రక్రియలో భాగంగా అత్యంత పేద వర్గాల గుర్తింపు, వారి అవసరాల అంచనా, అలాగే విడతల వారీగా పేదరికం నుంచి బయటికి తీసుకొచ్చేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క రాష్ట్ర సచివాలయంలో సోమవారం నాడు శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ చీ. శ్రీధర్, డైరెక్టర్ శృతి ఓజా, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, ,ాజు-ా జజూ దివ్య దేవ రాజన్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, కేవలం గణాంకాల ఆధారంగా కాకుండా, గ్రామీణ స్థాయిలో వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించే విధంగా పేదరిక గుర్తింపు జరగాలని స్పష్టం చేశారు. ఇందుకోసం స్పష్టమైన ప్రమాణాలు రూపొందించి, ప్రతి కుటుంబం జీవన స్థితి, ఆదాయ వనరులు, నివాస పరిస్థితులు, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

అత్యంత పేదలను గుర్తించే ప్రక్రియలో మహిళా స్వయం సహాయక బృందాల పాత్ర కీలకమని మంత్రి పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో స్థానిక పరిస్థితులను బాగా తెలిసిన ఈ బృందాల ద్వారా ఇంటింటా సర్వేలు నిర్వహించి, నిజంగా అత్యవసర సహాయం అవసరమైన కుటుంబాలను గుర్తించాలని ప్రాథమికంగా నిర్ణయించారు. అర్హుల గుర్తింపు కోసం విలేజ్ యూనిట్ గా సోషల్ మ్యాపింగ్ జరగాలన్నారు.గ్రామ సభల తరహాలో గ్రామస్తులందరినీ ఒక దగ్గరకు చేర్చి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.అత్యంత పేద కుటుంబాలను గుర్తించిన అనంతరం, వారికి ఉపాధి, నివాసం, ఆరోగ్యం, పోషణ, విద్య, నైపుణ్యాభివృద్ధి వంటి రంగాల్లో విడతల వారీగా సమగ్ర సహాయం అందించే కార్యాచరణ రూపొందించాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. లక్ష్యం కేవలం సహాయం ఇవ్వడం కాకుండా, ఈ కుటుంబాలను దీర్ఘకాలికంగా స్వయం ఆధారితంగా నిలబెట్టడం కావాలని ఆమె స్పష్టం చేశారు.

అయితే రాష్ట్రవ్యాప్తంగా అత్యంత పేదలను గుర్తించే ప్రక్రియ విడుదల వారిగా చేపట్టాలని, అత్యంత వెనుక పడ్డ ప్రాంతాలకు తొలుత ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మరీ ముఖ్యంగా కొన్ని కుటుంబాలకు కావలసిన ధ్రువీకరణ పత్రాలు లేకపోవడం వల్ల, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందుకోలేకపోతున్నారని, వారిని గుర్తించి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని కోరారు. దీనికి సంబంధించి త్వరలో సీఎం నేతృత్వంలో సమావేశం నిర్వహించి తుది నిర్ణయం తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణలో పేదరిక నిర్మూలన దిశగా ఒక వ్యవస్థాత్మకమైన, మానవీయమైన మార్గం రూపొందుతుందని మంత్రి సీతక్క ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆల్ న్యూ కియా సెల్టోస్ ప్రారంభం

**మంత్రి పొన్నం ప్రభాకర్**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సోమాజిగూడలో నూతనంగా ప్రారంభించిన ఆల్ న్యూ కియా సెల్టోస్ షోరూమ్‌ను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫోర్ వీలర్ కార్ల విభాగంలో కియా సంస్థ వేగంగా ముందుకు దూసుకుపోతూ వినియోగదారుల విశ్వాసాన్ని సంపాదించుకుంటోందని ప్రశంసించారు.నూతనంగా ప్రవేశపెట్టిన సెల్టోస్ కారులో అనేక ఆధునిక ఫీచర్లు, అత్యాధునిక రక్షణ వ్యవస్థలు ఉండటంతో పాటు, పెట్రోల్, డీజిల్ మోడళ్లతో పాటు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కొత్త టెక్నాలజీతో రూపొందించబడిందని తెలిపారు. మారుతున్న కాలానికి తగిన విధంగా వినియోగదారుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని కియా సంస్థ వాహనాలను మార్కెట్‌లోకి తీసుకురావడం అభినందనీయమని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈవి పాలసీపై మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, ఈ పాలసీ కింద ఎలక్ట్రిక్ వాహనాలకు జీరో టాక్స్ అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. హైదరాబాద్ నగరంలో కాలుష్య నియంత్రణకు ఇది ఎంతో ఉపయోగకరమని పేర్కొంటూ, కియా సంస్థ కూడా పెట్రోల్, డీజిల్ మోడళ్లతో పాటు ఎలక్ట్రిక్ వేరియంట్లను త్వరలో అందుబాటులోకి తీసుకురావాలని సూచనలు చేశారు.అనంతరం రాబోయే సంక్రాంతి పండుగపై శుభాకాంక్షలు తెలియజేస్తూ, పాడిపంటలు కోసి ఇంటికి వచ్చిన తర్వాత కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకునే ఈ పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. గొబ్బెమ్మలు, రంగురంగుల ముగ్గులు, పిండివంటలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా సంక్రాంతిని జరుపుకోవాలని పిలుపునిచ్చారు.రాబోయే కాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పాడిపంటలు పండించి, రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నానని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కియా సంస్థ ప్రతినిధులు, డీలర్ యాజమాన్యం, స్థానిక ప్రజాప్రతినిధులు, వినియోగదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుంభమేళాకు మించి మేడారం జాతర

● సమ్మక్క--సారలక్క జాతరను ఘనంగా నిర్వహించాలి ● 3 కోట్ల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని అంచనా

● రూ.250 కోట్లకుపైగా నిధులతో పనులు, సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణ రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క





తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఈనెల 28వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ఈసారి దాదాపు మూడు కోట్లమంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వంలోని వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్షణ్ కుమార్, దనసరి అనసూయలు అన్నారు. మేడారం జాతరపై నేడు డా. బీ.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో రాష్ట్ర గిరిజన, ఎస్సి సంక్షేమ, ... శాఖ మంత్రి అడ్లూరి లక్షణ్ కుమార్, రాష్ట్ర పంచాయితీరాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖామంత్రి దనసరి అనసూయ (సీతక్క) లు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సవ్యసాచి ఘోష్, అడిషనల్ డీజీలు విజయ్ కుమార్, స్వాతి లక్రా, వివిధ శాఖ కార్యదర్శులు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్షణ్ కుమార్ మాట్లాడుతూ, గత 2024 మేడారం జాతరకు కోటిన్నర మంది హాజరుకాగా, ఈసారి 2026 లో జాతరకు దాదాపు గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ. 150 కోట్ల నిధులను మంజూరు చేసి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నందున ఈసారి దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని వివరించారు. సమ్మక్క--సారలక్క జాతరను కుంభమేళాకు మించి అద్భుతంగా నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులకు పిలుపునిచ్చారు. ఈ మహాజాతరను విజయవంతంగా నిర్వహించడం ప్రతి అధికారికి ఒక బాధ్యతగా తీసుకుని, ఏ చిన్న లోపం కూడా లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన సూచించారు.దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఈ జాతరకు రూ.150 కోట్లకుపైగా నిధులు కేటాయించి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ఈ నిధులతో మౌలిక వసతులు, భద్రత, రవాణా, పారిశుద్ధ్యం, వైద్య సేవలు వంటి అన్ని విభాగాల్లో సమగ్ర ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు.ఏ ఒక్క భక్తుడికి కూడా ఇబ్బంది కలగకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసిన మంత్రి, జాతరకు వచ్చే భక్తులు సులభంగా గమ్యానికి చేరుకునేలా అన్ని ప్రధాన రహదారులు, అంతర్గత మార్గాల్లో స్పష్టమైన దిశా సూచిక బోర్డులు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు ఎలాంటి అయోమయానికి గురికాకుండా ట్రాఫిక్ నియంత్రణ పటిష్టంగా ఉండాలని, ప్రత్యేక రూట్ మ్యాప్‌లతో పాటు అవసరమైన చోట వన్‌వే వ్యవస్థ అమలు చేయాలని సూచించారు. ఈ జాతరపై క్యాబినెట్ మొత్తం ప్రత్యేక దృష్టి సారించిందని, మంత్రులందరూ సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని మంత్రి అడ్లూరి తెలిపారు. ఇలాంటి స్థాయి సమిష్టి పర్యవేక్షణ గతంలో ఎప్పుడూ జరగలేదని ఆయన పేర్కొన్నారు.తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ సహా పలు రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, అందుకు అనుగుణంగా వసతి, పార్కింగ్, రవాణా సౌకర్యాలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ విషయంలో వీఐపీలు--సామాన్య భక్తులు అనే తేడా లేకుండా, అందరికీ సమాన సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు.రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, ఈసారి జాతర ఏర్పాట్లకు రూ. 150 కోట్లతో పాటు గద్దెల పునరుద్ధరణ పనులకు రూ. 101 కోట్లు మొత్తం 251 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేశారని వివరించారు. జాతరకు వచ్చే ప్రతీ భక్తులకు సాఫీగా దర్శనం లభించేలా ప్రాధాన్యత నిస్తున్నట్టు అన్నారు.

ఇందుకు గాను ప్రతీ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో వివిధ శాఖ కార్యదర్శులు, హెచ్.ఓ.డీ లతో ప్రత్యేకంగా వాట్స్-అప్ గ్రూప్ ను ఏర్పాటు చేసి జాతర నిర్వహణపై ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సీతక్క సూచించారు. శానిటేషన్, తాగునీరు, రవాణా, భద్రతాలపై ప్రత్యేకంగా ద్రుష్టి సారించాలని, ప్రధానంగా టాయిలెట్ లను మరింత పెంచాలని కోరారు. జాతర సందర్భంగా గురు, శుక్ర వారాల్లోనే ప్రతి రోజు కనీసం 40 లక్షల మంది భక్తులు ఉంటారని, ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మేడారం జాతరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2010 నుండి ప్రతీ సంవత్సరం వస్తున్నారని, వచ్చే వందేళ్లకు సరిపడా అభివృద్ధి కార్యక్రమాలకు మొట్టమొదటిసారిగా పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని సీతక్క గుర్తు చేశారు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ రావు మాట్లాడుతూ, జాతర నిర్వహణ ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి



నిరంతరం పర్యవేక్షిస్తున్నందున అన్ని శాఖల ఉన్నతాధికారులు జాతర పనులకు సకాలంలో పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సాధించాలని పేర్కొన్నారు.

జాతర సందర్భంగా భక్తులకు చేసిన ఏర్పాట్లు, రవాణా, ఇతర సౌకర్యాలు, భక్తులు పాటించాల్సిన సూచనలపై విస్తృత స్థాయిలో సమాచారాన్ని అందించాలని తెలిపారు. మేడారానికి వచ్చే ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ నియంత్రణకుగాను డ్రోన్ లను ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా, జాతర సమాచారాన్ని, నియమ నిబంధనలను తెలియచేసే ప్రత్యేక యాప్ ను/ క్యూ.ఆర్ కోడ్ రూపొందించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. పార్కింగ్ ఏరియాలలో కూడా ప్రత్యేకంగా వాటర్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. శానిటేషన్, పరిశు భ్రతపై ప్రత్యేక ద్రుష్టి సాధించాలన్నారు. ప్రస్తుతం మేడారంలో జరుగుతున్న జాతర ఏర్పాట్లు, పురోగతి తదితర విషయాలను తెలియచేసే నివేదికను ప్రతీ రోజూ తమకు సమర్పించాలని సంబంధిత శాఖల కార్యదర్శులను కోరారు.ఈ సందర్భంగా, మేడారం జాతరకు వివిధ శాఖలు చేస్తున్న ఏర్పాట్లు, చేపట్టిన పనులు, వాటి పురోగతి పై ములుగు జిల్లా కలెక్టర్ దివాకర పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. మేడారం జాతరపై ములుగు జిల్లా యంత్రాంగం రూపొందించిన ప్రత్యేక లోగో, యాప్, వీడియోలను మంత్రులు సీతక్క, లక్షణ్ కుమార్, సి.ఎస్ రామకృష్ణ రావు లు ఆవిష్కారించారు.

# ప్రతి పౌరునికి మెరుగైన వైద్య సేవలు

● ప్రభుత్వ హాస్పిటల్లలో ప్రతి ఖాళీ భర్తీ ● రెండేళ్లలో 9572 ఉద్యోగాలు భర్తీ చేశాం ● మరో 7267 ఉద్యోగాల భర్తీ చివరి దశలో ఉంది ● త్వరలో మరిన్ని నోటిఫికేషన్లు ఇస్తాం ● ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

● ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగాలకు ఎంపికైన 1257 మందికి నియామక పత్రాల అందజేత



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ చరిత్రలో మరో భారీ నియామక ప్రక్రియ పూర్తయింది. ఒకేసారి 1,257 మంది ల్యాబ్ టెక్నీషియన్లకు (గ్రేడ్-2) నియామక పత్రాలను అందజేసే బృహత్తర కార్యక్రమం మంగళవారం కోఠీ ఉస్మానియా మెడికల్ కాలేజీ గ్రౌండ్స్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్‌లతో కలిసి అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా వేగంగా ఈ నియామక ప్రక్రియను పూర్తి చేశామన్నారు. 2024 సెప్టెంబర్ 11న నోటిఫికేషన్ విడుదల చేయగా, 2025 నవంబర్ నాటికి నియామక ప్రక్రియను పూర్తి చేశామన్నారు. మొత్తం 23,323 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకాగా, 1257 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని మంత్రి తెలిపారు. డీఎంఈ పరిధిలో 764, డీపీహెచ్‌లో 300, టీవీవీపీలో 180, ఎంఎన్‌జేలో 13 మందికి పోస్టింగ్స్ ఇచ్చామన్నారు."ఒకప్పుడు రోగి లక్షణాలను బట్టి వైద్యం చేసేవారు. కానీ నేడు రోగ నిర్ధారణ జరిగిన తర్వాతే చికిత్స ప్రారంభిస్తున్నారు. ల్యాబ్ టెక్నీషియన్లు ఇచ్చే రిపోర్టులే డాక్టర్లకు ప్రామాణికం. వైద్య వ్యవస్థకు మీరు కళ్లు, చెవుల్లాంటి వారు. మీ రిపోర్టుల్లో కచ్చితత్వం ఎంతో ముఖ్యం. ఎన్ఏబీఎల్ ప్రమాణాలకు అనుగుణంగా ప్రభుత్వ ల్యాబ్స్‌ను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ల్యాబ్ టెక్నీషియన్లు తీసుకోవాలి" అని మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు.

**రెండేళ్లలో 9572 ఉద్యోగాల భర్తీ :** నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేరుస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గత రెండేళ్లలో 70 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసిందని మంత్రి గుర్తుచేశారు. ఒక్క ఆరోగ్య శాఖలోనే ఇప్పటివరకు 9,572 పోస్టులను భర్తీ చేశామని, మరో 7,267 పోస్టుల నియామక ప్రక్రియ వివిధ దశల్లో ఉందని తెలిపారు. ఆర్థిక శాఖ అనుమతి ఉన్న మరో 996 పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేస్తామని, అదనంగా 2,344 పోస్టుల భర్తీకి ప్రతిపాదనలు పంపామని మంత్రి స్పష్టం చేశారు.

**ఆరోగ్య తెలంగాణ లక్ష్యం :** తెలంగాణను ఆరోగ్య రాష్ట్రంగా మార్చేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని మంత్రి పేర్కొన్నారు. ఉస్మానియా నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన, ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపు, ప్రతీ జిల్లాలో ఎన్‌సీడీ క్లినిక్స్, క్యాన్సర్ డే కేర్ సెంటర్లు, ట్రాన్స్‌జెండర్ల కోసం మైత్రి క్లినిక్స్, గాంధీ ఆసుపత్రిలో ఉచిత ఐవీఎఫ్ సేవలు అందుబాటులోకి తెచ్చామని వివరించారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్‌ను సెకండరీ హెల్త్ కేర్‌గా మారుస్తున్నామని మంత్రి వెల్లడించారు.త్వరలోనే నూతన హెల్త్ పాలసీని రూపొందించి, అమలు చేయబోతున్నామని మంత్రి తెలిపారు. ప్రజలకు సేవ చేసే అవకాశం ఉన్న ఆరోగ్యశాఖను సీఎం రేవంత్ రెడ్డి తనకు ఇచ్చారని, ఈ శాఖకు మంత్రిగా ఉన్నందుకు తనకు చాలా ఆనందంగా ఉందని మంత్రి వెల్లడించారు.



**ఉగాది నాటికి సనత్‌నగర్ టిమ్స్‌ఆబత్రీను ప్రారంభిస్తాం :** ఉగాది పండుగ నాటికి సనత్‌నగర్ టిమ్స్‌ఆబత్రీను ప్రారంభిస్తామని వైద్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. సనత్‌నగర్ టిమ్స్‌ఆబత్రీ హాస్పిటల్ ఏర్పాటు పనులను మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. హాస్పిటల్ బిల్డింగ్ నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయి.. ఎలక్ట్రికల్ వర్క్స్ కొన్ని ఇంకా చేయాల్సి ఉంది. ఆపరేషన్ థియేటర్లు, డయాగ్నస్టిక్స్, ఇతర ఎక్విప్‌మెంట్ ఏర్పాటు కూడా చివరి దశలో ఉంది. ఇప్పటికే అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ఎంఆర్ఐ వంటి భారీ యంత్రాల ఫిట్టింగ్ పూర్తయింది. మాది ప్రచార ఆర్భాటం ఉండదు.. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నదే మా ఆరాటం.అన్నిరకాలుగా పూర్తి స్థాయి సౌకర్యాలతో ఉగాది నాటికి పేషెంట్లకు ఇక్కడ వైద్య సేవలు అందిస్తాం. వెయ్యి బెడ్ల ఈ హాస్పిటల్‌లో అన్నిరకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొస్తున్నాం. గుండె సంబంధిత వ్యాధుల చికిత్సలకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా సనత్‌నగర్ టిమ్స్ ఉంటుంది. ఇక్కడే అవసరమైన రీసెర్చ్ జరుగుతుంది. ఇక్కడే అత్యాధునిక ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం. అన్నిరకాల అవయవమార్పిడి సర్జరీలు చేసేలా అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు అందుబాటులో తెస్తున్నాం. ఆరోగ్యశాఖలో గత రెండేళ్లలోనే సుమారు 10 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం.. ఇంకో 7 వేలకుపైగా ఉద్యోగాల భర్తీ అవుతున్నాయి. మరిన్ని నోటిఫికేషన్లు ఇవ్వబోతున్నాం. డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బందికి ఎలాంటి కొరత ఉండదని మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు.

# ఓటమిని జీర్ణించుకోలేక పిచ్చి ప్రేలాపనలు

● అగ్నిగుండం చేస్తే. ప్రజలు మిమ్మల్నే అగ్నిగుండంలోకి నెట్టేస్తారు ● బీఆర్ఎస్ నేతలపై మంత్రి పొంగులేటి ధ్వజం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : అగ్నిగుండం చేస్తే.. ప్రజలు మిమ్మల్నే అగ్నిగుండంలోకి నెట్టేస్తారని, ఇటీవలి సర్పంచ్ ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేక పిచ్చి ప్రేలాపనలు పలుకుతున్నారని బీఆర్ఎస్ నేతలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధ్వజం ఎత్తారు. . మంగళవారం సత్తుపల్లిలోని రాణి సెలబ్రేషన్స్ కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అధ్యక్షతన జరిగిన 81 మంది సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం, సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అగ్గిపెట్టె పట్టుకుని యువతను రెచ్చగొట్టిన వారు చావలేదు కానీ..అమాయకపు వేలాది పిల్లల్ని పొట్టనపెట్టుకున్నరు. ప్రశాంతంగా ఉన్న తెలంగాణను స్వార్థం కోసం మళ్లీ జిల్లాల పేరుమీద ఉద్యమాలు చేస్తాం..అగ్నిగుండాలు చేస్తాం.. అన్నీ గమనిస్తున్నారు మీరు ప్రజల్ని రెచ్చగొట్టి అగ్నిగుండం తయారుచేసి చలికాసుకుంటా అంటే..ప్రజలు మిమ్మల్నే అగ్నిగుండంలోకి నెట్టేస్తారు.శాసనసభలో చర్చించి, రిటైర్డ్ జడ్జీ ద్వారా కమీటి వేసి ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని, కేబినెట్ లో చర్చించి ప్రజలకు అనుకూలమైన విధంగా సరైన పునర్వవస్థీకరణ చేస్తాం. సత్తుపల్లి : పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన బీఆర్ఎస్ నేతలు, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా తీరు మార్చుకోకుండా పిచ్చి కుక్కల్లా మాట్లాడుతున్నారు మొన్నటి పంచాయతీ ఎన్నికల ఫలితాలు చూశాక బీఆర్ఎస్ నాయకులకు మైండ్ బ్లాక్ అయ్యింది.రోడ్డు మీద పిచ్చి కుక్క కరిస్తే ఎలా పిచ్చెక్కినట్లు వాగుతారో.. అదే పద్ధతిలో గత పదేళ్లు పాలించిన వారు బ్లఫ్ చేస్తున్నారు. 10 మంది సర్పంచులను గెలిపించుకుని, కార్యకర్తలందరినీ నిలబెట్టి మేమే గెలిచామని చెప్పుకోవడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు.

**మున్సిపల్ ఎన్నికల్లోనూ అదే గతి! :** గతంలో ఎన్నికల ఫలితాలను సెమీఫైనల్స్‌గా అభివర్ణించిన మాజీ మంత్రులపై పొంగులేటి నిప్పులు చెరిగారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఇది 80 శాతానికి మించినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, మండల పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




# సీఎం ఫొటోల వివాదంపై సిట్

● మద్దూర్‌లో నమోదైన సంచలన కేసు

● డీజీపీ శివధర్ రెడ్డి ప్రకటన




సూర్య తెలంగాణ బ్యూరో : హైదరాబాద్ సీసీఎస్ తో పాటు నారాయణపేట జిల్లా మద్దూర్‌లో నమోదైన సంచలన కేసుల్లో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ప్రత్యేక దర్యాప్తు బృందం ను ఏర్పాటు చేశారు. ఈ సిట్‌కు హైదరాబాద్ సీపీ సజ్జనార్ నాయకత్వం వహించనున్నారు. మొత్తం ఎనిమిది మంది సభ్యులతో ఈ ప్రత్యేక బృందాన్ని డీజీపీ ఏర్పాటు చేశారు.

**సీఎం ఫొటోలు పోస్ట్ చేసిన కేసు.. :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫొటోలను అసభ్యకరంగా పోస్ట్ చేసిన వ్యవహారంలో తెలంగాణా పబ్లిక్ టీవీ వాట్సాప్ గ్రూప్‌నకు చెందిన కావలి వెంకటేశ్‌పై కేసు నమోదైంది. కాంగ్రెస్ నేత గూళ్ల నరసింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 11న మద్దూర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

**మహిళా ఐఏఎస్ అధికారిపై వార్తలపై.. :** తాజాగా ఓ మహిళా ఐఏఎస్ అధికారిని కించపరిచే విధంగా వార్తలు టెలికాస్ట్ చేసిన వ్యవహారంలో హైదరాబాద్ సీసీఎస్‌లో మరో కేసు నమోదైంది. ఈ కేసులో రెండు తెలుగు న్యూస్ ఛానల్స్, ఏడు యూట్యూబ్ ఛానళ్లపై కేసులు నమోదు చేశారు. ఈ వ్యవహారంపై ఐఏఎస్ అధికారుల సంఘం కార్యదర్శి జయేశ్ రంజన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు చర్యలు చేపట్టారు.

**బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసులు :** ఈ రెండు కేసుల్లో నిందితులపై బీఎన్ఎస్ సెక్షన్లు 75, 78, 79, 351(1), 352(2) కింద కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.సిట్ దర్యాప్తు ఈ రెండు కీలక కేసుల్లో దర్యాప్తు బాధ్యతను సిట్‌కు అప్పగించారు.

**సిట్ సభ్యుల వివరాలు ఇవీ...**

నార్త్ రేంజ్ జాయింట్ సీపీ – శ్వేత
చేవెళ్ల డీసీపీ – యోగేశ్ గౌతమ్
హైదరాబాద్ అడ్మిన్ డీసీపీ – వెంకటలక్ష్మి
సైబర్ క్రైం డీసీపీ – అరవింద్ బాబు
విజిలెన్స్ అదనపు ఎస్పీ – ప్రతాప్ కుమార్
సీసీఎస్ ఏసీపీ – గురు రాఘవేంద్ర
సీఐ సెల్ ఇన్‌స్పెక్టర్ – శంకర్ రెడ్డి
సైబర్ సెల్ ఎస్సై – హరీశ్

# తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలు షురూ




తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం తుది ఓటర్ల జాబితాను ప్రకటించింది. ఎన్నికలు జరగనున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 52,43,023 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించింది. వీరిలో 25,62,369 మంది పురుష ఓటర్లు కాగా.. 26,80,014 మంది మహిళా ఓటర్లు, 640 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. పట్టణ స్థానిక సంస్థల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉండటం గమనార్హం.నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధికంగా 3,48,051 మంది ఓటర్లు ఉండగా.. కొత్తగూడెం కార్పొరేషన్‌లో అత్యల్పంగా 1,34,775 మంది ఓటర్లు ఉన్నారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీలో అత్యధికంగా 1,43,655 మంది ఓటర్లు ఉండగా.. అమరచింత మున్సిపాలిటీలో అత్యల్పంగా 9,147 మంది ఓటర్లు ఉన్నారు. రాష్ట్రంలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కోసం పురపాలకశాఖ కసరత్తు ముమ్మరం చేసింది. రిజర్వేషన్లు ఖరారైన తర్వాత నోటిఫికేషన్ విడుదల కానుంది. జనాభా ప్రాతిపదికన వార్డులు, డివిజన్లు, ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల రిజర్వేషన్లను ఖరారు చేయనున్నారు. మొత్తం ఎన్నికల పర్వంలో రిజర్వేషన్ల ప్రక్రియ అత్యంత కీలకం కావడంతో అధికారులు దీనిని సకాలంలో పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారు. రాష్ట్రంలో గడువు ముగిసిన 117 మున్సిపాలిటీలు, 6 కార్పొరేషన్ల ఎన్నికలకు రంగం సిద్ధమైన సంగతి తెలిసిందే.

**తుది ఓటర్ల జాబితాఅప్రకటించిన ఈసీ**

మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 52,43,023 మంది ఓటర్లు
25,62,369 మంది పురుష ఓటర్లు.26,80,014 మంది మహిళా ఓటర్లు
640 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు
నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధికంగా 3,48,051 మంది ఓటర్లు
కొత్తగూడెం కార్పొరేషన్‌లో అత్యల్పంగా 1,34,775 మంది ఓటర్లు
అత్యధికంగా ఆదిలాబాద్ మున్సిపాలిటీలో 1,43,655 మంది ఓటర్లు
అత్యల్పంగా అమరచింత మున్సిపాలిటీలో 9,147 మంది ఓటర్లు

# మేడారంలో.. సీఎం వచ్చే దారికి మరమ్మతులు

**హెలీప్యాడ్ నుంచి దేవస్థానం ప్రధాన ద్వారం వద్దకు వచ్చేలా ఏర్పాట్లు**




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సమ్మక్క- సారలమ్మలను దర్శించుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చే కొత్త దారికి అధికారులు మరమ్మతు పనులు చేపట్టారు. సీఎం నేరుగా హెలీప్యాడ్ నుంచి కాన్వాయ్‌లో కమాండ్ కంట్రోల్ రూమ్ మీదుగా దేవస్థానం ముందు ప్రధాన ద్వారం వద్దకు వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో సీఎం వచ్చే దారికి భక్తుల క్యూలైన్‌గా మార్చేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించారు. దీంతో సీఎం రాకతో భక్తుల దర్శనాలు నిలిపివేసి వారు వేచి ఉండాల్సిన అవసరం లేకుండా కొత్త దారిని ఏర్పాటు చేస్తున్నట్టు అధికారులు తెలిపారు.

**స్నానఘట్టాలకు పెయింటింగ్..**

మహాజాత రకు మేడారం వచ్చే భక్తుల సౌకర్యాల్లో భాగంగా స్నాన ఘట్టాలకు అధికారులు పెయింటింగ్ పనులు ప్రారంభించారు. మెట్లు శుభ్రంగా ఉండే విధంగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. అంతే కాకుండా సమ్మక్క- సారలమ్మలను దర్శించుకోవ డానికి తరలివచ్చే భక్తులకు అధికారులు ఉచితంగా తాగు నీరు సరఫరా చేస్తున్నారు. ఈ క్రమంలో పలు ప్రాంతాల్లో ట్రాక్టర్ ద్వారా ట్యాంకులు ఏర్పాటు చేసి అందజేస్తున్నారు.

# కాంగ్రెస్‌లోకి కవితకు నో ఎంట్రీ

**పీసీసీ చీఫ్ క్లారిటీ**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారంటూ కొద్దిరోజులుగా వస్తున్న వార్తలపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. మంగళవారం నాడు మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. కవితను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే అవకాశమే లేదని స్పష్టం చేశారు. కేసీఆర్ కుటుంబ అవినీతి గురించి కవిత నిజాలు చెప్తున్నారన్నారు. తాము చేసిన ఆరోపణలపై కవిత సమాధానం రూపంలో రుజువైందని చెప్పారు. కవిత మాటలతో కేసీఆర్ అవినీతి నిజమని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని ఆయన చెప్పారు. అజారుద్దీన్, కోదండరామ్ ఎమ్మెల్సీల విషయంలో మంచి స్పందన వస్తోందని నమ్ముతున్నట్లు తెలిపారు. ఏప్రిల్‌లో కార్పొరేషన్ ఛైర్మన్లను భర్తీ చేస్తామని ప్రకటించారు. సర్వేల ఆధారంగా టికెట్లు ఇస్తామని చెప్పారు.మున్సిపల్ ఎన్నికల్లో పొత్తుపై పీఏసీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.




### మారుతున్నకాలానికి అనుగుణంగా

# వైద్య రంగంలో మార్పులు

- మీరు ఇచ్చే రిపోర్ట్స్ ఆధారంగానే చికిత్స
- ల్యాబ్ టెక్నీషియన్స్ డాక్టర్‌కి చెవులు కళ్ళలాగా పని చేయాలి
- రోగుల పట్ల మీరు సానుకూలంగా ప్రేమతో వ్యవహరించాలి.
- మీ దగ్గరకు రోగులు రాగానే అక్కడే వారికి సగం వ్యాధి తగ్గిపోవాలి మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మారుతున్న కాలానికి అనుగుణంగా వైద్య రంగంలో మార్పులు జరుగుతున్నాయని హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. మంగళవారం ఉస్మానియా మెడికల్ కాలేజీలో నూతనంగా ఎంపికైన 1257 మంది ల్యాబ్ టెక్నీషియన్ లకు నియామక పత్రాలు అందజేసిన మంత్రులు దామోదర రాజనర్సింహ,పొన్నం ప్రభాకర్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ సురేఖ ఓం ప్రకాష్ , వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టినా జడ్ చోంగ్తు ,ఇతర అధికారులు ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు ఈ రోజు 1257 మంది ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగాలకి ఎంపికై నియామక పత్రాలు అందుకుంటున్న మీ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. గతంలో గ్రామీణ ప్రాంతాల్లో మన ప్రాబ్లం చెప్తే చికిత్స చేసేది..ఇప్పుడు మనకు ఉన్న ప్రాబ్లం చెప్తే వైద్య పరీక్షలు చేసిన తరువాతనే చికిత్స చేస్తున్నారు..మారుతున్న కాలానికి అనుగుణంగా వైద్య రంగంలో ఆరోగ్య పరీక్షలు మరింత లోతుగా జరుగుతున్నాయి. మీరు ఇచ్చే రిపోర్ట్స్ ఆధారంగానే చికిత్స అందిస్తుంటారు.. మీరు డాక్టర్ కి చెవులు కళ్ళలగా పని చేయాలి. రోగుల పట్ల మీరు సానుకూలంగా ప్రేమతో వ్యవహరించాలి.. మీ దగ్గరకు రోగులు రాగానే అక్కడే వారికి సగం వ్యాధి తగ్గిపోవాలి. ఈ ప్రాంగణంలో కనిపిస్తున్న హాస్టల్ బిల్డింగ్ నిర్మాణం జరుగుతుందంటే దామోదర రాజనర్సింహ. గాంధీ ,ఉస్మానియా ,కాకతీయ మెడికల్ కాలేజీలు ,హాస్పిటల్ లు ఎంతో అభివృద్ధి చేస్తున్నారు. మా హుస్నాబాద్ నియోజకవర్గంలో దామోదర రాజనర్సింహ గారి సహకారంతో 250 పడకల ఆసుపత్రి నిర్మాణం జరుగుతుంది. హుస్నాబాద్ నియోజకవర్గంలో నిత్యం డయాలసిస్ కేసులు ఎక్కువగా వస్తుండడంతో దానిని నివారించడానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నాం. హుస్నాబాద్ ను ప్లాస్టిక్ రహిత నియోజకవర్గం గా తీర్చిదిద్ది 280 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశాం.. 500 పైగా హోటల్ లకు గ్లాస్ లు పంపిణీ చేశాం. దాని ద్వారా క్యాన్సర్ సంబంధిత వ్యాధులు చెక్ పెట్టే దిశగా చర్యలు తీసుకున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

## సమ్మక్క, సారక్క పాట సిడి ఆవిష్కరించిన మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరోప్రతినిధిః వన దేవతలు సమ్మక్క, సారక్క పాట సీడీని మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆవిష్కరించారు. ప్రముఖ కళాకారుడు,గాయకుడు గడ్డం సంతోష్ వారి బృందంతో కలిసి తెలంగాణ కుంభమేళా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా పాట రచించి, పాడి,వీడియో రూపంలో చిత్రీకరించిన సమ్మక్క సారక్క సీతక్క పాట సిడినీ మంగళవారం ప్రజా భవన్ లో మంత్రి సీతక్క చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ పాటలో రాష్ట్ర మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క కూడా తన గానం కలిపి సమ్మక్క సారక్కలపై ఉన్న భావోద్వేగాన్ని పంచుకున్నారు. సమ్మక్క సారక్క జాతర కోసం గడ్డం సంతోష్ వారి బృందం పాడిన పాటను రాష్ట్ర ప్రజలందరూ ఆదరించాలని మంత్రి సీతక్క వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి సీతక్క నవ తెలంగాణ పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గడ్డం సంతోష్ వారి బృందం కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## మర్రి చెన్నారెడ్డికి బిజేపీ నివాళులు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం మర్రి చెన్నారెడ్డికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు ఆయన జయంతి సందర్భంగా మంగళవారం ఘనంగా నివాళులు అర్పించారు. మాజీ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి 107వ జయంతి సందర్భంగా ఇందిరా పార్కులోని ఆయన సమాధి వద్ద పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. కేంద్ర కేబినెట్ మంత్రి, గవర్నర్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎల్లప్పుడూ అసాధారణమైన, గొప్ప నాయకత్వాన్ని ప్రదర్శించిన మర్రి చెన్నారెడ్డి సేవలను స్మరించుకోవడం జరిగింది. మర్రి చెన్నారెడ్డి కృషి, దృఢ సంకల్పం స్ఫూర్తిదాయకం. ఆయన ప్రస్థానం తెలుగు రాష్ట్రాల రాజకీయ, సామాజిక విషయాల్లో తరాతరాలకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మర్రి శశిధర్ రెడ్డి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## అధికారిణుల పట్ల అసభ్యంగా రాయడం, గర్హనీయం

### సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి, రిటైర్డ్ లోకాయుక్తా జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాజ్యాంగం హామీ ఇచ్చిన భావ ప్రకటన స్వేచ్ఛ అత్యంత విలువైనదని, సమాజానికి ప్రాణవాయువు లాంటిదని సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి, రిటైర్డ్ లోకాయుక్తా (గోవా) జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. అయితే రాజ్యాంగం పరిమితుల్లేని స్వేచ్ఛకు హామీనివ్వలేదని తెలిపారు. ఇటీవల ఓ ఐఏఎస్ అధికారిణి వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించేలా ప్రసారం చేసిన కథనాలను సుదర్శన్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో ఖండిరచారు. సోషల్ మీడియా అయినా సరే, ప్రధాన స్రవంతిలోని మీడియా అయినా సరే.. ప్రచార సాధనాలు ఏవైనా, బాధ్యత లేకుండా భావ ప్రకటన స్వేచ్ఛను వినియోగిస్తే నియంత్రణ కూడా అదే స్థాయిలో ప్రతిస్పందిస్తుందని, ఇది కూడా అత్యంత ప్రమాదకరమని పేర్కొన్నారు. స్వీయ నియంత్రణ, సమాజం పట్ల బాధ్యతగా ప్రవర్తించడం చేతగాకపోతే మీ భావ ప్రకటనా స్వేచ్ఛను మరొకరు నియంత్రించకుండా మీకు మీరే ఆ బాధ్యతల నుంచి తప్పుకుంటే మంచిదని సూచించారు. తమ బాధ్యతను అత్యంత సమర్ధవంతంగా నిర్వహించేటువంటి యువ అధికారిణిల పట్ల అసభ్యంగా, బాధ్యతా రహితంగా దుశ్చర్య అని తన ప్రకటనలో తప్పుబట్టారు.

# పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

### విద్యుత్ ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కరిస్తామన్న డిప్యూటీ సీఎం భట్టి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : విద్యుత్ ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. పవర్ సెక్టర్ లో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ మరియు వారి కుటుంబ సభ్యులకు నూతన సంవత్సరము మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యోగుల సమస్యల పైన మాట్లాడుతూ వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం యత్నిస్తానని, ఈ విషయంలో ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదంటూ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ప్రజా భవన్లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ డైరీ 2026ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ రత్నాకర్ రావు, జనరల్ సెక్రెటరీ సదానందం, అసోసియేట్ ప్రెసిడెంట్ జెఎల్ జనప్రియ, అడిషనల్ జనరల్ సెక్రెటరీ వెంకటేశ్వర్లు, రమేష్, వెంకటేశ్వర, బ్రహ్మాజీ, సురేష్ కుమార్, శ్రీనివాసరెడ్డి, సామ్య నాయక్, కిరణ్ కుమార్, గోపాల్ రావు, విద్యాసాగర్, సత్యనారాయణ రాజు, కిషోర్ కుమార్, తిరుపతి, సురేష్ బాబు, పివి రావు, అశోక్ కుమార్, యుగంధర్, బ్రహ్మాజీ, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సవరణ బిల్లు వెనక్కి తీసుకోనేలా చూడండి : కాగా, కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ సమావేశంలో విద్యుత్ సవరణ బిల్లు 2025 ను తీసుకు వచ్చిందని, ఈ బిల్లు వెనక్కి తీసుకోనేలా చూడండని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు విన్నవించారు. ఈ బిల్లు గురించి వివరిస్తూ విద్యుత్ సవరణ బిల్లు 2025 పై జాతీయ స్థాయి ఇంజనీర్స్ మరియు ఎంప్లాయిస్ ఫెడరేషన్, రాష్ట్రస్థాయి అసోసియేషన్లను కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఈ నెల 12న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మీటింగ్ కు పిలిచి సవరణ అంశాలను వెల్లడించినట్లు గుర్తు చేశారు. ఈ సమావేశం కేంద్ర విద్యుత్ శాఖ కార్యదర్శి పంకజ్ అగర్వాల్ ఆధ్వర్యంలో జరిగిందని, ఈ మీటింగ్ లో ఆల్ ఇండియా పవర్ ఇంజనీర్స్ ఫెడరేషన్ తరఫున చైర్మన్ శైలేందర్ దుబే, తెలంగాణ పవర్ ఇంజనీర్ అసోసియేషన్ తరపున ఏం. శివశంకర్, చీఫ్ అడ్వైజర్, పి సదానందం, సెక్రటరీ జనరల్ తో పాటు సెక్రెటరీ జనరల్ గా తాను కూడా పాల్గొన్నానని పి రత్నాకర్ రావు తెలిపారు. ఈ మీటింగ్ లో ప్రతిపాదిత విద్యుత్ సవరణ బిల్లు వెనక్కి తీసుకోవాలని అందరూ డిమాండ్ చేయడం జరిగిందన్నారు. ఈ బిల్లు వలన ఇటు ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థలు, పేద, మధ్య తరగతి విద్యుత్ వినియోగదారులకు ముఖ్యంగా రైతులు మరియు రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు నష్టం కలిగించే విధంగా ఉన్నాయన్నారు. విద్యుత్ పంపిణీ రంగంలో ఇప్పుడు ఉన్నటువంటి విద్యుత్ వ్యవస్థ ఉపయోగించి ఇతరులకు డిస్ట్రిబ్యూషన్ లైసెన్స్ ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకించామన్నారు. ప్రైవేట్ కంపెనీస్ కి ఒక ఏరియాలో మల్టిపుల్ లైసెన్స్ ఇవ్వడం వలన వాళ్ళు కమర్షియల్, ఇండస్ట్రియల్ వినియోగదారులకు సప్లై చేయడానికి ముందుకు వస్తారని, మిగతా వినియోగదారులకు ప్రభుత్వ డిస్కంలు విద్యుత్ ను అందించవలసి వస్తుందన్నారు. దీంతో ఇప్పుడున్న విద్యుత్ సంస్థలు ఇంకా నష్టాలు చవిచూడాల్సి వస్తుందని భట్టి విక్రమార్కకు తెలిపారు.

# ‘వీబీ-జీ రామ్ జీ” పథకం ఎందుకు వద్దు?

- తెలంగాణకు అదనంగా రూ.340 కోట్లు రాబోతున్నాయి
- గ్రామాలకు ఆస్తులను సృష్టించే పథకం
- ప్రతి ఒక్కరికీ 125 రోజుల పని కల్పించబోతున్నాం
- ప్రజలకు మంచి జరుగుతుంటే ఎందుకింత అక్కసు?
- కాంగ్రెస్ నేతలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ నిప్పులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన “వీబీ-జీ రామ్ జీ” పథకం అద్భుతమని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. గ్రామానికి స్థిర ఆస్తులను సృష్టించడంతోపాటు ప్రతి ఒక్కరికి కచ్చితంగా 125 రోజుల పని దొరుకుతుందన్నారు. వ్యవసాయ సీజన్ లో కూలీలు దొరకక ఇబ్బంది పడుతున్న రైతులకు ఈ పథకం ద్వారా ఉపశమనం కల్పించబోతోందన్నారు. గతంతో పోలిస్తే ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అదనంగా మరో రూ.17 వేల కోట్లు కేటాయించబోతోందన్నారు. తెలంగాణకు సైతం రూ.340 కోట్లు అదనంగా రాబోతున్నాయని తెలిపారు. ఇంత గొప్ప పథకాన్ని అడ్డుకోవాలని చూడటం కాంగ్రెస్ నీచ రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరును తీసేయడంపై కాంగ్రెస్ అనవసరం రాద్ధాంతం చేస్తోందన్నారు. తొలుత ఈ పథకానికి మహాత్ముడి పేరే కాంగ్రెస్ పెట్టలేదని చెప్పారు. పాలకులు మారినప్పుడు పథకాల పేర్లు మారడం సహజమేనని, గతంలో వాల్మీకీ, అంబేద్కర్ పేర్లతో వాజ్ పేయి ప్రభుత్వం వాంబే స్కీం పేరుతో ఇండ్ల నిర్మాణ పథకాన్ని ప్రవేశపెడితే... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వారి పేర్లను తొలగించి ఇందిరాగాంధీ ఆవాస్ యోజన పథకంగా మార్చారని గుర్తు చేశారు. హైదరాబాద్ ఎయిర్ పోర్టుకు ఎన్టీఆర్ పేరుండగా, కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుగా నామకరణం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మంగళవారం కరీంనగర్ లోని త్రిధా హోటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయర్ బాస సత్యనారాయణ, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, వాసాల రమేశ్, రాజేంద్రప్రసాద్ లతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ వీబీ జీ రామ్ జీ పథకం ఉద్దేశాలను తెలిపారు. కాంగ్రెస్ తీరుపై నిప్పులు చెరిగారు. వి బి రామ్ జీ పథకం అనేది గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించడంతోపాటు గ్రామానికి దీర్ఘకాలిక ఆస్తులు కూడబెట్టేందుకు ఉద్దేశించినది. ఉపాధి పథకం కింద ఏటా 86 వేల కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేసినా గ్రామానికి ఆస్తులు మాత్రం పెద్దగా పెరగ లేదు. తవ్విన గుంతలే తవ్వడం వంటి పనులే చేశారు. “వీబీ-జీ రామ్ జీ” కూలీలకే కాదు, రైతుల నెత్తిన పాలుపోసే పథకం. ఈ కొత్త చట్టంతో వ్యవసాయ సీజన్ లో గరిష్టంగా 60 రోజుల పాటు ఈ చట్టం కింద పనులు చేపట్టకుండా నోటిపై చేసే అధికారం రాష్ట్రాలకు ఇచ్చినం. దీనివల్ల రైతులకు అదనపు భారం ఉండదు.. పేదల కూలీ పనులకు ధోకా ఉండదు. వ్యవసాయ సీజన్ లో కచ్చితంగా ఏటా 60 నుండి 80 రోజుల పని దొరుకుతుంది. ఇవిగాక జీ రామ్ జీ పథకం ద్వారా 125 రోజుల పని పక్కా... మొత్తంగా ఏటా సగటున 200 రోజులు పని పక్కా అని అన్నారు. ఈ పథకం సమర్ధవంతంగా అమలవ్వడానికి అడ్మినిస్ట్రేషన్కు సంబంధించిన నిధులను 6 నుండి 9 శాతానికి పెంచినం. ఉపాధి పనుల ఎంపిక గ్రామ సభల ద్వారా ఎంపిక. పనుల ద్వారా గ్రామానికి ఆస్తులను నిర్మించాలనేది ప్రజలే నిర్ణయిస్తారు. కేంద్ర ప్రభుత్వం గైడ్ గా వ్యవహరిస్తోందే తప్ప అజమాయిషీ చేయదు అని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై బీజేపీ స్టాండ్ క్లియర్ గా ఉంది. మతపరమైన రిజర్వేషన్లను తొలగించాల్సిందే. బీజేపీ అధికారంలోకి వస్తే మతపరమైన రిజర్వేషన్లను తొలగించి బీసీలకు రిజర్వేషన్లను అమలు చేసి తీరుతాం అని స్పష్టం చేశారు.

# సీఎం రేవంత్ మోసకారి

### బీఆర్ఎస్ మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ధ్వజం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్దాలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారని బీఆర్ఎస్ మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ధ్వజమెత్తారు. మంగళవారం సనత్ నగర్, సికింద్రాబాద్, కంటోన్మెంట్ నియోజకవర్గాలకు చెందిన కార్పొరేటర్ లు, మాజీ కార్పొరేటర్ లు, మాజీ బోర్డు సభ్యులు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ లోనే ఉందని, మల్కాజిగిరి లో కలపలేదని పచ్చి అబద్దాలు చెప్పారని అన్నారు. సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని నూతనంగా ఏర్పడ్డ ప్రకాష్ నగర్, మోండా డివిజన్ లను మల్కాజిగిరి జోన్ పరిధిలోని బోయిన్ పల్లి సర్కిల్ లో కలిపిన విషయం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. అదేవిధంగా సికింద్రాబాద్ ప్రాంతంలోని బేగంపేట, మహంకాళి, గోపాలపురం, కారా?నా, బోయిన్ పల్లి, తదితర పలు పోలీస్ స్టేషన్ లను మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోకి కలిపారని, ఇది సికింద్రాబాద్ ను మల్కాజిగిరి లో కలిపినట్లు కాదా అని ప్రశ్నించారు. ఇప్పటికే అధికారులు కార్యకలాపాలు చేపట్టారని పేర్కొన్నారు. ఈ నెల 17 వ తేదీన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి నిర్వహించనున్న శాంతి ర్యాలీ అనుమతి కోసం లష్కర్ జిల్లా సాధన సమితి ప్రతినిధులు ఈ నెల 5 వ తేదీన హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ లో దరఖాస్తు చేస్తే 10 రోజులుగా హైదరాబాద్ కమిషనరేట్ నుండి మల్కాజిగిరి కమిషనరేట్ కు పంపారని, అది తమ పరిధి కాదని అక్కడి నుండి హైదరాబాద్ అదనపు కమిషనర్ కు పంపగా, రైల్వే స్టేషన్ మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోకి వస్తుందని తిరిగి మల్కాజిగిరి కమిషనర్ ఆఫీస్ కు పంపారని వివరించారు. పోలీసు అధికారులు కూడా తమ పరిధులు ఏమిటో తెలియక అయోమయానికి గురవుతున్నారని చెప్పారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలే కారణం అన్నారు. మన ఆత్మగౌరవం, అస్థిత్వంను దెబ్బతీసేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని చెప్పారు. సికింద్రాబాద్ కార్పొరేషన్ ఏర్పాటు కాకపోతే మనకు తీరని నష్టం జరుగుతుందని హెచ్చరించారు. 220 సంవత్సరాల చరిత్ర కలిగిన సికింద్రాబాద్ పేరు లేకుండా చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని తెలిపారు. సికింద్రాబాద్ ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజలు, పలు సంఘాలు స్వచ్చందంగా మద్దతు తెలుపుతున్నాయని అన్నారు. ర్యాలీలో పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇప్పటికే పలు సంఘాలు మద్దతు తెలపగా, ఈరోజు మేరు సంఘం, ఆటో యూనియన్, విశ్వకర్మ సంఘం తదితర సంఘాల ప్రతినిధులు సమావేశానికి హాజరై సికింద్రాబాద్ కార్పొరేషన్ ఏర్పాటు కోసం చేస్తున్న ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

17న భారీ శాంతి ర్యాలీ ..ఈ అంశంపై నిరసనగా ఈ నెల 17న భారీ శాంతి ర్యాలీ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ ర్యాలీ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ప్రారంభమై క్లాక్ టవర్, ప్యాట్నీ, ప్యారడైజ్ మీదుగా ఎంజీ రోడ్లోని గాంధీ విగ్రహం వరకు సాగుతుందని వెల్లడించారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి సికింద్రాబాద్ ప్రత్యేక కార్పొరేషన్ ప్రకటన సాధించేందుకు ఈ ర్యాలీ నిర్వహించనున్నట్లు తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. ‘సికింద్రాబాద్ను ముక్కలు ముక్కలుగా చేస్తే ముక్కలుగా చేస్తా’ అనే మాటల్లో ఆవేశం తప్ప వేరే ఉద్దేశం లేదని తలసాని స్పష్టం చేశారు. రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్నవారంటే తనకు గౌరవం ఉందని ఆయన తెలిపారు. తమ ప్రాంతాన్ని కాపాడుకోవడం తప్ప వేరే ఉద్దేశం లేదని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలుసుకోవాలని సూచించారు. సికింద్రాబాద్ను ముట్టుకోవడం లేదని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారని.. కానీ సికింద్రాబాద్లోని పలు పోలీస్ స్టేషన్లు మల్కాజిగిరి జోన్లో కలిపింది వాస్తవం కాదా? అని తలసాని ప్రశ్నించారు . అలాగే సికింద్రాబాద్ పరిధిలోని పలు డివిజన్లను మల్కాజిగిరి జోన్ పరిధిలోని బోయిన్ పల్లి సర్కిల్లో చేర్చారని ఆరోపించారు. సికింద్రాబాద్ జీహెచ్ఎంసీలోనే ఉందంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన తప్పుడు ప్రకటన ప్రజలను మభ్యపెట్టడానికే అంటూ విమర్శించారు. 220ఏళ్ల చరిత్ర గల సికింద్రాబాద్ ఇమేజ్ను దెబ్బతీసే కుట్రలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. సికింద్రాబాద్ అస్తిత్వాన్ని కాపాడుకోవడం కోసం పోరాటం చేస్తున్నామని వివరించారు. సికింద్రాబాద్ను ప్రత్యేక కార్పొరేషన్గా ప్రకటించి తీరాల్సిందేనని మాజీ మంత్రి తలసాని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్, కార్పొరేటర్ లు సామల హేమ, శైలజ, ప్రసన్న, సునీత, మాజీ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నగేష్, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, డివిజన్ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, ఆకుల హరికృష్ణ, హన్మంతరావు, శ్రీనివాస్ గౌడ్, వెంకటేషన్ రాజు, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి, సభ్యులు పాండు యాదవ్, అనిత ప్రభాకర్, నళిని కిరణ్, లోకనాథం, తదితరులు పాల్గొన్నారు.

# ఛలాన్ల పేరుతో ప్రజల రక్తం తాగకండి

### ప్రభుత్వానికి తెలంగాణ ఇసుక లారీల యజమానుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ విజ్ఞప్తి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ట్రాఫిక్ చలాన్ల పేరుతో సామాన్యుల రక్తం తాగేందుకు యత్నించడం దుర్మార్గమైన చర్య అని తెలంగాణ ఇసుక లారీల యజమానుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ విమర్శించారు. ట్రాఫిక్ చలాన్ల పేరుతో ఇప్పటివే పోలీసులు వేదిస్తున్నారని, ఇది చాలదన్నట్లు డైరెక్ట్ బ్యాంక్ అకౌంట్ లింకో చలాన్ పడగానే మనీ కట్! అంటున్నారని, ఇదేనా మీ గొప్ప విధానం అని నిలదీశారు. ఎన్నికల ముందు పెండింగ్ ట్రాఫిక్ చలాన్లపై 50 శాతం డిస్కౌంట్ ఇస్తామని ఆశ చూపి, అధికారంలోకి వచ్చాక అసలు రంగు బయటపెట్టారని సుర్వి యాదయ్యగౌడ్ మండిపడ్డారు. ఛలాన్ లో ఒక్క రూపాయి తగ్గించకపోగా.. చలాన్ పడగానే నేరుగా బ్యాంక్ ఖాతా నుండి డబ్బులు కట్ చేసే నీచమైన కొత్త సిస్టమ్ తెస్తామని ప్రభుత్వం చెప్పడం సరికాదని, సంక్రాంతి పండుగ వేళ ఇప్పటికే సామాన్యుల ప్రజల ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న అంశాన్ని గమనించి ఈ విధానం విడనాడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించాలనే లక్ష్యంతో చేపట్టిన ‘అరైవ్ అలైవ్ఞ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం నాడు పాల్గొన్న సందర్భంగా వాహనాల స్పీడ్ ఆధారంగా చలాన్లు విధిస్తున్నా, డిస్కౌంట్ ఇచ్చి ఎలాగూ తగ్గిస్తారనే ఆలోచన ఓ పెద్ద సమస్యగా మారిందని చెప్పారు. అందువల్ల ఇకపై ట్రాఫిక్ చలాన్లపై ఎలాంటి డిస్కౌంట్లు ఇవ్వొద్దని సూచించారు. ఏ వాహనమైనా ట్రాఫిక్ రూల్స్ బ్రేక్ చేస్తే యజమాని బ్యాంకు ఖాతా నుంచి ఆటోమేటిక్గా డబ్బులు కట్ అయ్యేలా విధానం ఏర్పాటు చేయాలని సూచించిన విషయాన్ని సుర్వి యాదయ్యగౌడ్ ప్రస్తావించారు.

# తగ్గని సంక్రాంతి ఎఫెక్ట్

- జాతీయ రహదారిపై వాహనాల రద్దీ
- హైదరాబాద్-విజయవాడ హైవేపై బారులు తీరిన వాహనాలు
- పంతంగి టోల్ ప్లాజా వద్ద నెమ్మదిగా కదులుతున్న వాహనాలు
- ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వాహనాల రద్దీని క్రమబద్దీకరిస్తున్న పోలీసులు
- విధినిర్వహణలో కానిస్టేబుల్ మృతి



అమరావతి- హైదరాబాద్‌ః తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రముఖంగా జరురుకునే సంక్రాంతి పండగ వేళ హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి గత మూడు, నాలుగు రోజులుగా రద్దీ వాతావరణం నెలకొంది. దీంతో టోల్ ప్లాజాల వద్ద వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. జాతీయ రహదారిపై ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. రహదారిపై ట్రాఫిక్ జాం కాకుండా ఉండేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదే వాతావరణం సోమవారం వరకు ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు.నెమ్మదిగా కదులుతున్న వాహనాలు : సంక్రాంతి పండగకు సొంతూళ్లకు వెళ్తున్నవారితో హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ పెరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లా పంతంగి, కొర్లపహాడ్ టోల్ ప్లాజాల వద్ద వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. పంతంగి టోల్ ప్లాజా వద్ద మొత్తం 16 టోల్ బూత్లకు గాను, విజయవాడ వైపు ప్రయాణించే వాహనాల కోసం 11 టోల్ బూత్లను తెరిచి వాహనాలను పంపిస్తున్నారు. కొర్లపహాడ్ టోల్ ప్లాజా వద్ద ఆరు బూత్లను తెరిచి విజయవాడ వైపు వాహనాలను పంపిస్తున్నారు. వాహనాల రద్దీకి అనుగుణంగా టోల్ బూత్లను ఆపరేటింగ్ చేస్తున్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వాహనాల రద్దీని పోలీసులు క్రమబద్దీకరిస్తున్నారు.తగ్గని సంక్రాంతి ఎఫెక్ట్ – జాతీయ రహదారిపై వాహనాల రద్దీ .

భారీగా నిలిచిపోయిన వాహనాలు : హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. అబ్దుల్లాపూర్మెట్ ఇనాంగూడ వద్ద కట్టెల లోడ్తో వెళ్తున్న లారీ బోల్తా పడింది. ఈ క్రమలో లారీ లోని కట్టెలు రోడ్డుపై అడ్డంగా పడటంతో దాదాపు 6 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఇమామ్ గూడ నుంచి ఔటర్ రింగ్ రోడ్ వరకు భారీగా వాహనాలు నిలిచిపోయాయి. వెంటనే స్పందించిన పోలీసులు రోడ్డుపై బోల్తా పడిన లారీ, కర్రలను తొలగించారు. హైదరాబాద్- విజయవాడ హైవేపై ట్రాఫిక్ క్లియర్ చేశారు. విజయవాడ వైపు సాఫీగా ప్రయాణాలు సాగుతున్నాయి. విధినిర్వహణలో కానిస్టేబుల్ మృతి : విధుల్లో ఉన్న ఓ కానిస్టేబుల్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం వద్ద చోటు చేసుకుంది. సీఐ మన్మథ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం చౌటుప్పల్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న కానిస్టేబుల్నెమ్మదిగా కదులుతున్న వాహనాలు : సంక్రాంతి పండగకు సొంతూళ్లకు వెళ్తున్నవారితో హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ పెరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లా పంతంగి, కొర్లపహాడ్ టోల్ ప్లాజాల వద్ద వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. పంతంగి టోల్ ప్లాజా వద్ద మొత్తం 16 టోల్ బూత్లకు గాను, విజయవాడ వైపు ప్రయాణించే వాహనాల కోసం 11 టోల్ బూత్లను తెరిచి వాహనాలను పంపిస్తున్నారు. కొర్లపహాడ్ టోల్ ప్లాజా వద్ద ఆరు బూత్లను తెరిచి విజయవాడ వైపు వాహనాలను పంపిస్తున్నారు. వాహనాల రద్దీకి అనుగుణంగా టోల్ బూత్లను ఆపరేటింగ్ చేస్తున్నారు. కోల నరేశ్ (40) మంగళవారం తెల్లవారుజామున జాతీయ రహదారిపై పెట్రోలింగ్ చేస్తున్నారు. విజయవాడ మార్గంలో జాతీయ రహదారి పక్కన ప్రమాదకరంగా నిలిపి ఉంచిన వాహనాలను తీయించేందుకు జాతీయ రహదారి దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నరేశ్ అక్కడికక్కడే మృతి చెందారు.


**తెలంగాణ ప్రభుత్వం**
అటవీ శాఖ

క్ర. సంఖ్య: 1 నుండి 4 వరకు. ఫైల్ నెం. 865671/S6/2025, తేది 12.01.2026 నాడు (1) పని కోసం టెండర్ ప్రచురించబడింది, అదేమిటంటే, 2025-26 సంవత్సరంలో సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ రేంజ్, జహీరాబాద్ బీట్ మరియు సెక్షన్‌లోని జహీరాబాద్ అర్బన్ ఫారెస్ట్ పార్క్‌లో సెక్యూరిటీ రూమ్ నిర్మాణం. ఈ పనికి సంబంధించిన టెండర్ ఐడి: 669574. ఈ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్ @www.tendertclangana.gov.in లోకి లాగిన్ అవ్వడం ద్వారా పని వివరాలను చూడవచ్చు. **పని పేరు: 1)** జహీరాబాద్ అర్బన్ ఫారెస్ట్ పార్క్, జహీరాబాద్ బీట్ మరియు సెక్షన్, జహీరాబాద్ రేంజ్, సంగారెడ్డి జిల్లాలో సెక్యూరిటీ రూమ్ నిర్మాణం: **అంచనా వ్యయం:** రూ. 5,48,277/- 2) టెండర్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ మరియు బిడ్ పత్రాల సమర్పణ: 14.01.2026 ఉ॥ 10:30 నుండి 23.01.2026 మ॥ 3:00 గం॥ల వరకు. 3) సాంకేతిక బిడ్ తెరిచే తేదీ: 23.01.2026 సా॥ 4:30 గంటలకు. 4) ధర బిడ్ తెరిచే తేదీ: 23.01.2026 సా॥ 4:45 గంటలకు. కార్యాలయ చిరునామా: జిల్లా అటవీ అధికారి, సంగారెడ్డి, మల్కాపూర్ ఎక్స్ రోడ్ సమీపంలో, రాంచంద్ రెడ్డి కాలనీ, సంగారెడ్డి ౦ 502001 (సంప్రదింపు నంబర్) 8142412347.

DIPR.RO.No.13676-PP/CL/Advt/1/2025-26 , Dt: 13-01-2026 సం/- డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్, సంగారెడ్డి జిల్లా

## యూరప్ దిగ్గజాలతో భారత్ జైత్రయాత్ర!

భారతదేశం తన దౌత్య , రక్షణ రంగాలలో సరికొత్త శిఖరాలను అధిరోహిస్తున్న తరుణంలో, తాజాగా జర్మనీ ఛాన్సలర్ ఫ్రీడ్రిచ్ మెర్జ్ అహ్మదాబాద్ పర్యటన మరియు ఫ్రాన్స్‌తో కుదుర్చుకున్న సబ్మెరైన్ సాంకేతిక ఒప్పందాలు దేశ భవిష్యత్తును సరికొత్త మలుపు తిప్పుతున్నాయి. జర్మనీ ఛాన్సలర్‌కు అహ్మదాబాద్‌లో లభించిన ఘన స్వాగతం మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఆయన జరిపిన చర్చలు కేవలం రెండు దేశాల మధ్య స్నేహాన్ని మాత్రమే కాకుండా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ పోషిస్తున్న కీలక పాత్రను చాటిచెప్పాయి. ముఖ్యంగా గ్రీన్ ఎనర్జీ, సెమీకండక్టర్లు మరియు తయారీ రంగాలలో జర్మనీ సాంకేతికతను భారతీయ నైపుణ్యంతో జోడించడం ద్వారా 'మేక్ ఇన్ ఇండియా' గ్లోబల్ సప్లై చైన్‌లో ఒక బలమైన శక్తిగా ఎదుగుతోంది. అహ్మదాబాద్ వంటి పారిశ్రామిక నగరాలలో పెట్టుబడుల పెంపుదల ద్వారా వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా, యూరోపియన్ యూనియన్‌తో భారత్ జరుపుతున్న వాణిజ్య చర్చలకు ఈ పర్యటన ఒక గట్టి పునాది వేసింది.

మరోవైపు, రక్షణ రంగంలో స్వయంసమృద్ధి సాధించే దిశగా ఫ్రాన్స్‌తో భారత్ కుదుర్చుకున్న జలాంతర్గామి (సబ్మెరైన్) సాంకేతిక ఒప్పందం ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుంది. హిందూ మహాసముద్రంలో పెరుగుతున్న భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కోవడానికి అత్యాధునిక 'స్కార్పీన్' తరగతి జలాంతర్గాములను దేశీయంగా నిర్మించడం ద్వారా భారత నౌకాదళం ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన దళాలలో ఒకటిగా అవతరిస్తోంది. ఫ్రాన్స్ నుండి బదిలీ అవుతున్న ఈ హై-టెక్నాలజీ వల్ల కేవలం యుద్ధ సామర్థ్యం పెరగడమే కాకుండా, రక్షణ పరికరాల తయారీలో భారత్ ఇతర దేశాలపై ఆధారపడటం గణనీయంగా తగ్గుతుంది. ఈ రకమైన వ్యూహాత్మక భాగస్వామ్యాలు భారతదేశాన్ని కేవలం రక్షణ పరికరాల కొనుగోలుదారుగా కాకుండా, భవిష్యత్తులో ప్రపంచానికి ఆయుధాలను ఎగుమతి చేసే దేశంగా తీర్చిదిద్దుతున్నాయి.

ఈ రెండు కీలక పరిణామాలు గమనిస్తే, అటు ఆర్థికంగా జర్మనీ వంటి పారిశ్రామిక దిగ్గజాలతో, ఇటు రక్షణ పరంగా ఫ్రాన్స్ వంటి శక్తివంతమైన దేశాలతో భారత్ కొనసాగిస్తున్న సంబంధాలు దేశాభివృద్ధిని వేగవంతం చేస్తున్నాయి. జర్మనీతో కుదిరిన పారిశ్రామిక ఒప్పందాలు మరియు ఫ్రాన్స్‌తో ఏర్పడిన రక్షణ సహకారం వల్ల రాబోయే దశాబ్ద కాలంలో భారత్ మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడమే కాకుండా, ప్రపంచ శాంతిని మరియు భద్రతను శాసించే స్థాయికి చేరుకుంటుంది. సాంకేతికత, ఆవిష్కరణలు మరియు వ్యూహాత్మక దౌత్యం కలగలిసిన ఈ కొత్త భారత్, అంతర్జాతీయ వేదికపై ఒక తిరుగులేని శక్తిగా వెలుగొందుతూ, తన ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ ప్రగతి పథంలో దూసుకుపోతోంది.

భారతదేశం యొక్క ఈ ఎదుగుదల కేవలం ద్వైపాక్షిక సంబంధాలకు పరిమితం కాకుండా, గ్లోబల్ సౌత్‌లో దేశం యొక్క నాయకత్వాన్ని బలపరుస్తోంది. జర్మనీ మరియు ఫ్రాన్స్‌ల వంటి దేశాలు భారత్‌ను తమ ప్రధాన వ్యూహాత్మక భాగస్వామిగా గుర్తించడం వల్ల దేశంలోకి విదేశీ పెట్టుబడులు ప్రవాహంలా వస్తున్నాయి. ఇది మౌలిక సదుపాయాల కల్పనలో విప్లవాత్మక మార్పులకు దారితీయడమే కాకుండా, డిజిటల్ మరియు క్లీన్ ఎనర్జీ రంగాలలో భారత్‌ను గ్లోబల్ హబ్‌గా మారుస్తోంది. రక్షణ మరియు ఆర్థిక రంగాలలో లభిస్తున్న ఈ విజయోత్సాహం భారత్‌ను ప్రపంచ అగ్రరాజ్యాల సరసన నిలబెట్టడమే కాకుండా, రాబోయే తరాలకు సురక్షితమైన మరియు సుసంపన్నమైన భవిష్యత్తును అందిస్తోంది.

జర్మనీ , ఫ్రాన్స్ వంటి ప్రపంచ శక్తివంతమైన దేశాలతో భారత్ కొనసాగిస్తున్న ఈ ఉన్నత స్థాయి దౌత్యం, కేవలం ప్రభుత్వాల మధ్య ఒప్పందాలకు పరిమితం కాకుండా సామాన్య ప్రజల జీవన ప్రమాణాలను మార్చే దిశగా సాగుతోంది. అహ్మదాబాద్‌లో జరిగిన చర్చల అనంతరం జర్మనీ భారత్‌లో సుమారు పది బిలియన్ యూరోల విలువైన పెట్టుబడులకు మార్గం సుగమం చేయడం వల్ల, దేశంలో సెమీకండక్టర్ ప్లాంట్లు మరియు ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కేంద్రాలు విస్తరిస్తున్నాయి. దీనివల్ల భారతీయ ఇంజనీర్లకు మరియు కార్మికులకు అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలు అలవడటమే కాకుండా, విదేశాలకు మేధోవలస తగ్గించి దేశీయంగానే అద్భుతమైన ఆవిష్కరణలు చేసే అవకాశం లభిస్తోంది. జర్మనీ యొక్క సాంకేతిక పరిజ్ఞానం మరియు భారతదేశపు అపారమైన మానవ వనరులు ఒకచోట చేరడం వల్ల 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యం మరింత వేగంగా సాకారం అవుతోంది.

అదేవిధంగా ఫ్రాన్స్‌తో కుదుర్చుకున్న సబ్మెరైన్ ఒప్పందం రక్షణ రంగంలో సరికొత్త 'స్టార్టప్' సంస్కృతికి ఊపిరి పోస్తోంది. జలాంతర్గాముల నిర్మాణానికి అవసరమైన వేలాది విడిభాగాలను దేశీయంగా ఉన్న చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు సరఫరా చేయడం వల్ల పారిశ్రామిక రంగంలో భారీ మార్పు కనిపిస్తోంది. హిందూ మహాసముద్ర ప్రాంతంలో భద్రతను పర్యవేక్షించే క్రమంలో భారత్ పొందుతున్న ఈ సాంకేతిక ఆధిక్యత, పొరుగు దేశాల నుండి ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా తిప్పికొట్టడానికి సహాయపడుతుంది. రక్షణ రంగంలో ఫ్రాన్స్ అందిస్తున్న ఈ అండ, అంతర్జాతీయ రాజకీయాల్లో భారత్ యొక్క వాణిని మరింత బలోపేతం చేస్తూ, మారుతున్న ప్రపంచ క్రమంలో మన దేశాన్ని ఒక బాధ్యతాయుతమైన మరియు శక్తివంతమైన భద్రతా భాగస్వామిగా నిలబెడుతోంది.

, ఈ రెండు దేశాలతో భారత్ సాగిస్తున్న ఈ ప్రయాణం ఆర్థికంగా మరియు వ్యూహాత్మకంగా దేశాన్ని సుస్థిరం చేస్తోంది. ఒకప్పుడు సాంకేతికత కోసం ఇతర దేశాల వైపు చూసిన భారత్, నేడు అదే దేశాలతో సమాన స్థాయిలో భాగస్వామ్యం వహిస్తూ కలిసి పరిశోధనలు చేసే స్థాయికి ఎదిగింది. విదేశీ గడ్డపై భారతీయ జెండా రెపరెపలాడటమే కాకుండా, ప్రపంచ ఆర్థిక యంత్రానికి భారత్ ఒక శక్తివంతమైన ఇంజిన్‌లా మారుతోంది. ఈ రకమైన వ్యూహాత్మక మిత్రత్వాలు భవిష్యత్తులో దేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో నిలబెట్టడమే కాకుండా, విశ్వగురువుగా భారత్ ప్రపంచానికి అందించే శాంతి మరియు అభివృద్ధి సందేశానికి గట్టి బలాన్ని చేకూరుస్తాయి.

జర్మనీ , ఫ్రాన్స్ వంటి ప్రపంచ అగ్రరాజ్యాలతో భారతదేశం సాగిస్తున్న ఈ ప్రయాణం, కేవలం ఒక దౌత్యపరమైన ముందడుగు మాత్రమే కాదు, అది నవ భారత నిర్మాణంలో ఒక కీలకమైన మలుపు. అహ్మదాబాద్ పర్యటనలో జర్మనీ ఛాన్సలర్ ఫ్రీడ్రిచ్ మెర్జ్ మరియు ప్రధాని మోదీ మధ్య జరిగిన చర్చలు 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమానికి సరికొత్త జవజీవాలను అందించాయి. ముఖ్యంగా సెమీకండక్టర్ తయారీ, గ్రీన్ హైడ్రోజన్ మరియు క్రిటికల్ మినరల్స్ వంటి వ్యూహాత్మక రంగాల్లో కుదిరిన 19కి పైగా ఒప్పందాలు భారతదేశాన్ని గ్లోబల్ సప్లై చైన్ హబ్‌గా మారుస్తున్నాయి. జర్మనీ యొక్క 'ఫోకస్ ఆన్ ఇండియా' వ్యూహం ద్వారా భారతీయ విద్యార్థులకు మరియు వృత్తి నిపుణులకు వీసా నిబంధనలు సరళతరం చేయడం, విదేశాల్లో భారతీయుల మేధస్సుకు దక్కుతున్న గౌరవానికి చిహ్నం. ఇది దేశీయంగా పారిశ్రామికాభివృద్ధిని వేగవంతం చేయడమే కాకుండా, అంతర్జాతీయ విపణిలో భారతీయ ఉత్పత్తుల నాణ్యతను పెంచుతోంది.

మరోవైపు, రక్షణ రంగంలో ఫ్రాన్స్‌తో కొనసాగుతున్న జలాంతర్గామి సాంకేతిక సహకారం భారతదేశపు సముద్ర రక్షణ వ్యవస్థను శత్రుదుర్భేద్యంగా మారుస్తోంది. ప్రాజెక్ట్ 75ఐ కింద అత్యాధునిక జలాంతర్గాముల నిర్మాణానికి సంబంధించి జరుగుతున్న ఒప్పందాలు, కేవలం యంత్రాల కొనుగోలుకు పరిమితం కాకుండా 'సంపూర్ణ సాంకేతిక బదిలీ' దిశగా సాగుతున్నాయి. దీనివల్ల భారతీయ ఇంజనీర్లు స్వయంగా హై-టెక్ జలాంతర్గాములను రూపొందించే నైపుణ్యాన్ని సాధిస్తారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలో భద్రతను పర్యవేక్షించడంలో భారత్ తన స్వయంప్రతిపత్తిని చాటుకోవడానికి ఇది ఎంతో దోహదపడుతుంది. ఫ్రాన్స్ మరియు జర్మనీలు ఏకకాలంలో భారత్‌తో రక్షణ మరియు ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసుకోవడం, మారుతున్న ప్రపంచ రాజకీయాల్లో భారత్ ఒక 'స్థిరమైన మరియు బాధ్యతాయుతమైన శక్తి' అని ప్రపంచం గుర్తిస్తోందనడానికి నిదర్శనం.

భవిష్యత్తులో ఈ ద్వైపాక్షిక సంబంధాలు కేవలం ఆర్థిక వృద్ధికి మాత్రమే పరిమితం కాకుండా, సాంకేతిక ఆవిష్కరణలలో భారత్‌ను అగ్రగామిగా నిలబెడతాయి. జర్మనీతో కుదిరిన 'గ్రీన్ అండ్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ పార్టనర్‌షిప్' కింద లభించే బిలియన్ల కొద్దీ నిధులు మన దేశంలో పర్యావరణ హితమైన రవాణా మరియు ఇంధన రంగాలను విప్లవాత్మకంగా మారుస్తాయి. అటు యూరోపియన్ యూనియన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి జర్మనీ మరియు ఫ్రాన్స్‌లు మద్దతు ఇవ్వడం వల్ల భారతీయ ఎగుమతులకు ఐరోపా మార్కెట్లలో భారీ అవకాశాలు దక్కుతాయి. ఈ విధంగా, రక్షణ మరియు ఆర్థిక రంగాలలో లభిస్తున్న అంతర్జాతీయ సహకారం భారత్‌ను త్వరలోనే ప్రపంచపు మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడమే కాకుండా, దశాబ్దాల పాటు దేశం సుసంపన్నంగా వెలుగొందడానికి బలమైన పునాది వేస్తోంది.

ఈ పరిణామాలు భారతదేశాన్ని కేవలం ఒక ప్రాంతీయ శక్తిగా కాకుండా, ప్రపంచ క్రమాన్ని శాసించే అగ్రరాజ్యంగా తీర్చిదిద్దుతున్నాయి. యూరప్‌లోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు భారత్‌ను తమ ప్రధాన వ్యూహాత్మక మిత్రునిగా ఎంచుకోవడం వల్ల దేశంలోకి అత్యాధునిక సాంకేతికత మరియు భారీ పెట్టుబడుల ప్రవాహం పెరగనుంది. ఇది దేశీయంగా భారీ ఎత్తున ఉపాధిని సృష్టించడంతో పాటు, డిజిటల్ విప్లవంలో భారత్ సాధించిన విజయాలను ఇతర రంగాలకు కూడా విస్తరింపజేస్తుంది. ఈ క్రమంలో, దౌత్యనీతి మరియు పారిశ్రామిక శక్తి కలగలిసి భారతదేశం ఒక 'విశ్వగురువు'గా ప్రపంచ ప్రగతికి సరికొత్త దిశానిర్దేశం చేస్తూ అభివృద్ధి పథంలో దూసుకుపోవడం ఖాయం.

# శాక్స్‌గామ్ సాక్షిగా చైనా అరాచకాలు

- హిమాలయ పర్వత శ్రేణులలో డ్రాగన్ దురాక్రమణలు
- అటు చైనా, ఇటు పాకిస్తాన్ సంయుక్తంగా భారత్‌పై నిఘాకు అవకాశాలు
- చైనా నిర్మాణాలతో ముప్పు ఉందని భద్రతా సంస్థల ఆందోళన
- ముక్కోణపు వివాదం వల్ల లడఖ్ సరిహద్దుల్లో ఎప్పుడూ ఉద్రిక్తతలు
- చైనా మరియు పాకిస్తాన్ దళాలు కలిసి భారత భూభాగంపై దాడి చేసే ప్రమాదం

తేజస్విని
హైదరాబాద్



శాక్స్‌గామ్ వ్యాలీ అనేది హిమాలయ పర్వత శ్రేణులలో అత్యంత ఎత్తైన వ్యూహాత్మకమైన ప్రాంతం. సుమారు 5,180 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం కలిగిన ఈ లోయ, చారిత్రక కాలం నుండి భారతదేశంలోని జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో భాగంగా ఉండేది. అయితే, 1947లో పాకిస్తాన్ అక్రమంగా ఆక్రమించిన ఈ ప్రాంతాన్ని, 1963లో జరిగిన ఒక వివాదాస్పద ఒప్పందం ద్వారా చైనాకు అప్పగించింది. అప్పటి నుండి, ఈ ప్రాంతం భారత్, చైనా మరియు పాకిస్తాన్ దేశాల మధ్య ఒక ప్రధాన వివాద కేంద్రంగా మారింది.

భౌగోళికంగా చూస్తే, శాక్స్‌గామ్ వ్యాలీ ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన యుద్ధ క్షేత్రమైన సియాచిన్ గ్లేసియర్‌కు ఉత్తరంగా ఉంటుంది. ఈ ప్రాంతంపై నియంత్రణ సాధించడం ద్వారా అటు చైనా, ఇటు పాకిస్తాన్ సంయుక్తంగా భారతదేశంపై నిఘా ఉంచే అవకాశం ఉంటుంది. ఈ వ్యూహాత్మక ప్రాముఖ్యత కారణంగానే, శాక్స్‌గామ్ లోయలో చైనా చేపడుతున్న చిన్న నిర్మాణం కూడా భారత భద్రతా సంస్థలను ఆందోళనకు గురిచేస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఇది కేవలం భూభాగ సమస్య మాత్రమే కాదు, ఇది భారత సార్వభౌమత్వానికి సంబంధించిన ప్రశ్న.

**చైనా-భారత్-పాక్ మధ్య వివాదం:** శాక్స్‌గామ్ లోయ వివాదం ప్రధానంగా 1963 నాటి "సరిహద్దు ఒప్పందం"తో మొదలైంది. పాకిస్తాన్ తన వద్ద అక్రమంగా ఉన్న భారత భూభాగాన్ని చైనాకు కట్టబెట్టడం ద్వారా ఈ సమస్యను సృష్టించింది. అంతర్జాతీయ చట్టాల ప్రకారం, వివాదాస్పదంగా ఉన్న భూమిని మరొక దేశానికి బదిలీ చేసే అధికారం ఏ దేశానికీ ఉండదు. దీనిని భారతదేశం తీవ్రంగా వ్యతిరేకిస్తూ, ఈ ఒప్పందం చెల్లదని దశాబ్దాలుగా వాదిస్తూనే ఉంది.మరోవైపు, చైనా ఈ ప్రాంతంలో తన పట్టును బిగించేందుకు నిరంతరం ప్రయత్నిస్తోంది. పాకిస్తాన్ మరియు చైనా దేశాల మధ్య పెరుగుతున్న ఈ "సరిహద్దు సహకారం" భారతదేశానికి రెండు వైపుల నుండి ముప్పును కలిగిస్తోంది. ఈ ముక్కోణపు వివాదం వల్ల లడఖ్ సరిహద్దుల్లో ఎప్పుడూ ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. చైనా ఈ లోయను తన సొంత భూభాగంగా ప్రకటించుకుని, అక్కడ సైనిక మౌలిక సదుపాయాలను పెంచుతోంది, ఇది ఈ ప్రాంతంలో శాంతికి విఘాతంగా మారింది.

**భారతదేశానికి ఎదురవుతున్న ముప్పు:** శాక్స్‌గామ్ వ్యాలీలో చైనా చేపడుతున్న రహదారుల నిర్మాణం భారతదేశానికి అతిపెద్ద భద్రతా సవాలుగా మారింది. చైనా ఈ లోయ ద్వారా కారాకోరం రహదారికి అనుసంధానం ఏర్పరచుకోవాలని చూస్తోంది. ఇలా చేయడం వల్ల సియాచిన్ గ్లేసియర్‌లో ఉన్న భారత సైనికులకు వెనుక నుండి ముప్పు ఏర్పడే అవకాశం ఉంది. ఒకవేళ యుద్ధం లాంటి పరిస్థితులు వస్తే, చైనా మరియు పాకిస్తాన్ దళాలు సులభంగా కలిసిపోయి భారత భూభాగంపై దాడి చేసే ప్రమాదం ఉంది.అంతేకాకుండా, చైనా ఈ ప్రాంతంలో భారీ సైనిక స్థావరాలను మరియు క్షిపణి వ్యవస్థలను ఏర్పాటు చేస్తోంది. ఇది భారత గగనతలంపై నిఘా ఉంచడానికి వారికి సహాయపడుతుంది. లడఖ్ ప్రాంతంలో భారత్ నిర్మిస్తున్న మౌలిక సదుపాయాలకు ప్రతిబంధకంగా నిలవడమే కాకుండా, మన రక్షణ వ్యవస్థల కదలికలను వారు నిరంతరం గమనించడానికి ఈ ప్రాంతం వీలు కల్పిస్తుంది. ఈ వ్యూహాత్మక ఆధిక్యత వల్ల సరిహద్దుల్లో బలగాల మోహరింపు భారత్‌కు మరింత భారంగా మారుతోంది.

**చైనా ద్వంద్వ స్వభావం:** చైనా భారతదేశం పట్ల అనుసరిస్తున్న తీరు అత్యంత సంకిష్టమైనది మరియు ద్వంద్వ స్వభావంతో కూడుకున్నది. అంతర్జాతీయ వేదికలపై మరియు వాణిజ్య సమావేశాలలో చైనా భారత్‌తో మంచి సంబంధాలు కావాలని, ఇరు దేశాలు అభివృద్ధి చెందాలని మాట్లాడుతుంది. "ఆసియా శతాబ్దం" రావాలంటే భారత్, చైనా కలిసి పనిచేయాలని గొప్పగా చెబుతుంది. కానీ, క్షేత్రస్థాయిలో చూస్తే వారి చర్యలు పూర్తిగా భిన్నంగా ఉంటాయి. ఒకవైపు మిత్రుడిలా నటిస్తూనే, మరో వైపు భారత సరిహద్దుల్లో చొరబాట్లకు ప్రయత్నిస్తుంది. గాల్వాన్ లోయలో జరిగిన ఘర్షణలు దీనికి ప్రధాన ఉదాహరణ. శాంతి మంత్రం జపిస్తూనే భారత సరిహద్దు గ్రామాలను ఆక్రమించడం, మ్యాపులను మార్చడం మరియు ఐక్యరాజ్యసమితిలో భారత్‌కు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవడం చైనా నైజం. ఈ "మిత్రమ వైఖరి" వల్ల చైనాను పూర్తిగా నమ్మడం భారతదేశానికి సాధ్యం కావడం లేదు.

**అంతర్జాతీయ వేదికలపై చైనా రాజకీయ క్రీడ :** చైనా అంతర్జాతీయ వేదికలపై చాలా తెలివిగా వ్యవహరిస్తుంది. ప్రపంచ దేశాల ముందు తాము కేవలం ఆర్థికాభివృద్ధి కోసం మరియు ప్రాంతీయ అనుసంధానం (కనెక్టివిటీ) కోసం మాత్రమే మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని చెబుతుంది. శాక్స్‌గామ్ వ్యాలీ మరియు పాక్ ఆక్రమిత కాశ్మీర్ గుండా వెళ్లే 'చైనా-పాకిస్తాన్ ఆర్థిక కారిడార్' కేవలం వ్యాపార అవసరాల కోసమేనని వారు వాదిస్తారు. దీని ద్వారా ప్రపంచానికి తాము శాంతిని కాంక్షించే దేశం అని చెప్పుకోవడానికి ప్రయత్నిస్తారు.అయితే, వాస్తవానికి ఈ ప్రాజెక్టుల వెనుక లోతైన సైనిక వ్యూహాలు దాగి ఉన్నాయి. ఒకవేళ అంతర్జాతీయంగా ఎవరైనా ఈ ఆక్రమణల గురించి ప్రశ్నిస్తే, అది తమ అంతర్గత విషయమని లేదా పాకిస్తాన్‌తో తమకున్న ద్వైపాక్షిక ఒప్పందమని చైనా దాటవేస్తుంది. ఐక్యరాజ్య సమితి వంటి వేదికలపై భారతదేశానికి వ్యతిరేకంగా పాకిస్తాన్‌కు మద్దతు ఇవ్వడం ద్వారా, భారత్‌ను తన సరిహద్దు సమస్యల్లోనే చిక్కుకుపోయేలా చేయడం చైనా యొక్క ప్రధాన ఉద్దేశం. ఇది చైనా యొక్క కుటిల రాజనీతికి ఒక నిదర్శనం.

**చైనా ఆర్థిక సామ్రాజ్యవాదం -వ్యూహాత్మక విస్తరణ :** చైనా తన 'బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్' ద్వారా ప్రపంచవ్యాప్తంగా తన ప్రభావాన్ని పెంచుకోవాలని చూస్తోంది. ఇందులో భాగంగానే శాక్స్‌గామ్ వ్యాలీ వంటి వివాదాస్పద ప్రాంతాలను తన ఆధీనంలోకి తెచ్చుకుని, అక్కడ భారీ మౌలిక సదుపాయాలను నిర్మిస్తోంది. చైనా ఉద్దేశం కేవలం భూభాగం ఆక్రమించడం మాత్రమే కాదు, ఆ భూభాగం ద్వారా ఆసియాలో తన ఆర్థిక మరియు సైనిక ఆధిపత్యాన్ని సుస్థిరం చేసుకోవడం. పాకి స్తాన్‌కు భారీగా అప్పులు ఇచ్చి, ఆ దేశాన్ని తన గుప్పిట్లోకి తెచ్చుకోవడం ద్వారా భారతదేశాన్ని చుట్టుముట్టే 'స్ట్రింగ్ ఆఫ్ పర్ల్స్' వ్యూహాన్ని అమలు చేస్తోంది. ఈ క్రమంలో శాక్స్‌గామ్ లోయ ఒక కీలకమైన లింక్ లా పనిచేస్తుంది. చైనా తన జిన్జియాంగ్ ప్రాంతాన్ని పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌తో నేరుగా అనుసంధానించడం ద్వారా, యుద్ధ సమయంలో రవాణా సౌకర్యాలను మెరుగుపరుచుకుంటోంది. ఇది భారతదేశానికి పెద్ద సవాలు, ఎందుకంటే చైనా ఆర్థిక బలం ఆ దేశానికి సైనిక ఆధునీకరణలో మరియు వివాదాస్పద ప్రాంతాల్లో వేగంగా నిర్మాణాలు చేపట్టడంలో సహాయపడుతోంది. ఈ రకమైన "ఆర్థిక దౌత్యం" వెనుక ఉన్న అసలైన సైనిక లక్ష్యాలను భారత్ నిరంతరం ఎండగడుతూనే ఉంది.

**సాంకేతిక యుద్ధం- సరిహద్దు నిఘా :** నేటి ఆధునిక యుగంలో యుద్ధం కేవలం తుపాకులతోనే జరగదు, అది సాంకేతికతతో కూడుకున్నది. శాక్స్‌గామ్ వ్యాలీ వంటి దుర్భేద్యమైన ప్రాంతాల్లో చైనా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు అత్యాధునిక సెన్సార్లను ఏర్పాటు చేస్తోంది. దీని ద్వారా భారత సైన్యం యొక్క కదలికలను సెకన్ల వ్యవధిలో గుర్తించే సామర్థ్యాన్ని వారు పొందుతున్నారు. ఇది భారత్‌కు ఒక డిజిటల్ ముప్పుగా పరిణమించింది, ఎందుకంటే భౌగోళికంగా ఎత్తైన ప్రాంతాల్లో ఉండటం వల్ల చైనాకు సహజంగానే వ్యూహాత్మక ప్రయోజనం చేకూరుతోంది.దీనికి ప్రతిగా, భారతదేశం కూడా తన సాంకేతిక పరిజ్ఞానాన్ని వేగంగా అభివృద్ధి చేసుకుంటోంది. సొంతంగా నిఘా ఉపగ్రహాలను ప్రయోగించడం, సరిహద్దుల్లో అత్యాధునిక డ్రోన్లను మోహరించడం ద్వారా చైనా కదలికలను భారత్ ఎప్పటికప్పుడు కనిపెడుతోంది. శాక్స్‌గామ్ లోయలో చైనా వేసే ప్రతి అడుగును గమనించడానికి భారత్ తన 'గగన్‌యాన్' మరియు ఇతర అంతరిక్ష ప్రాజెక్టుల ద్వారా వచ్చే సమాచారాన్ని సమర్థవంతంగా వాడుకుంటోంది. సైనిక పరంగానే కాకుండా, సైబర్ రంగంలో కూడా చైనా ఇచ్చే సవాలును ఎదుర్కోవడానికి భారత్ సిద్ధమవుతోంది.

చైనా దౌత్యం ఎప్పుడూ 'పిడివాదం' మీద ఆధారపడి ఉంటుంది. ఒకవైపు సరిహద్దుల్లో ఉద్రిక్తతలను పెంచుతూనే, మరోవైపు చర్చల పేరుతో కాలాన్ని వృథ చేయడం వారి పద్ధతి. శాక్స్‌గామ్ వ్యాలీలో వారు చేస్తున్న అక్రమ నిర్మాణాలు అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమని తెలిసినా, తమ సైనిక బలంతో ప్రపంచాన్ని భయపెట్టాలని చూస్తారు. చైనా తన పొరుగు దేశాలతో సరిహద్దు వివాదాలను పరిష్కరించుకోకుండా, వాటిని ఎప్పుడూ ఒక ఆయుధంగా వాడుకుంటూ ఉంటుంది.

భారతదేశం ఈ విషయంలో అంతర్జాతీయ స్థాయిలో చైనాను ఏకాకిని చేయడానికి ప్రయత్నించాలి. కేవలం సరిహద్దుల వద్దే కాకుండా, అంతర్జాతీయ న్యాయస్థానాల్లో మరియు ప్రపంచ వేదికలపై శాక్స్‌గామ్ లోయకు సంబంధించిన చారిత్రక ఆధారాలను బలంగా వినిపించాలి. 1963 ఒప్పందం చట్టబద్ధం కాదని ప్రపంచ దేశాలకు వివరించడం ద్వారా చైనాపై దౌత్యపరమైన ఒత్తిడిని పెంచవచ్చు. చైనా యొక్క ఈ 'ద్వంద్వ నీతి'ని ఎండగట్టడం ద్వారా మాత్రమే వారి విస్తరణవాదానికి అడ్డుకట్ట వేయడం సాధ్యమవుతుంది.

**స్థానిక రక్షణ వ్యవస్థలు :** సరిహద్దు ప్రాంతాలలో కేవలం సైన్యాన్ని మోహరించడమే కాకుండా, అక్కడ నివసించే ప్రజల జీవన ప్రమాణాలను పెంచడం కూడా రక్షణ వ్యూహంలో ఒక భాగమే. చైనా తరచుగా సరిహద్దుల్లో 'సివిల్-మిలిటరీ' గ్రామాలను నిర్మిస్తూ, తన ప్రాబల్యాన్ని పెంచుకుంటోంది. దీనిని ఎదుర్కోవడానికి భారత్ కూడా లడఖ్ మరియు శాక్స్‌గామ్ సరిహద్దు ప్రాంతాలలో 'వైబ్రెంట్ విలేజ్ ప్రోగ్రామ్' వంటి పథకాల ద్వారా మౌలిక సదుపాయాలను వేగంగా అభివృద్ధి చేయాలి.సరిహద్దుల్లో గ్రామాలు అభివృద్ధి చెందితే, స్థానిక ప్రజలు సైన్యానికి సమాచార సేకరణలో మరియు రక్షణలో మొదటి వరుస రక్షకులుగా పనిచేస్తారు. రోడ్లు, విద్యుత్, మరియు ఇంటర్నెట్ సౌకర్యాలు మెరుగుపడటం వల్ల భారత సైన్యం కదలికలు మరింత సులభమవుతాయి. చైనా తన 'మిత్ర-శత్రు' నాటకంలో భాగంగా మన దేశంలోని అంతర్గత విభేదాలను వాడుకోకుండా ఉండాలంటే, సరిహద్దు ప్రాంతాలలో ప్రజల విశ్వాసాన్ని గెలవడం అత్యంత కీలకం.

**భారతదేశం ప్రతిస్పందన -వ్యూహాలు:** శాక్స్‌గామ్ వ్యాలీలో చైనా కదలికలను భారతదేశం అత్యంత జాగరూకతతో గమనిస్తోంది. కేవలం దౌత్యపరమైన నిరసనలతోనే సరిపెట్టకుండా, క్షేత్రస్థాయిలో భారత్ తన శక్తిని పెంచుకుంటోంది. లడఖ్ మరియు అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దుల వెంబడి భారత్ అత్యంత వేగంగా రహదారులు, వంతెనలు మరియు సొరంగాలు నిర్మిస్తోంది. దీనివల్ల చైనా ఏదైనా దుశ్చర్యకు పాల్పడితే, భారత సైన్యం తక్కువ సమయంలోనే అక్కడికి చేరుకుని దీటుగా సమాధానం ఇచ్చే సామర్థ్యాన్ని సాధించింది.

అంతేకాకుండా, అంతర్జాతీయంగా అమెరికా, జపాన్ మరియు ఆస్ట్రేలియా వంటి దేశాలతో కలిసి 'క్వాడ్' వంటి కూటములను భారత్ బలోపేతం చేస్తోంది. హిందూ మహాసముద్రం మరియు హిమాలయ సరిహద్దుల్లో చైనా ఆధిపత్యాన్ని అడ్డుకోవడానికి భారత్ ప్రపంచ దేశాల మద్దతును కూడగడుతోంది. శాక్స్‌గామ్ వంటి వివాదాస్పద ప్రాంతాల్లో చైనా అక్రమ నిర్మాణాలను అంతర్జాతీయ సమాజం దృష్టికి తీసుకెళ్లడం ద్వారా, చైనాపై ప్రపంచవ్యాప్తంగా ఒత్తిడి పెంచేలా భారత్ తన విదేశీ విధానాన్ని రూపొందించుకుంది.

చైనా యొక్క "స్నేహపూర్వక శత్రుత్వం" లేదా ద్వంద్వ వైఖరిని ఎదుర్కోవడానికి భారత్ ఒక స్థిరమైన మరియు దీర్ఘకాలిక వ్యూహాన్ని కలిగి ఉండాలి. చైనా కేవలం బలానికి మాత్రమే లొంగుతుందని చరిత్ర చెబుతోంది, అందుకే భారత్ తన ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకోవడంతో పాటు సైనిక శక్తిని ప్రపంచ స్థాయికి చేర్చాలి. శాక్స్‌గామ్ వ్యాలీ వంటి ప్రాంతాల్లో చైనా దూకుడును అడ్డుకోవాలంటే, సరిహద్దుల్లో స్థానిక ప్రజల మద్దతును పొందడం మరియు అక్కడ పర్యాటక రంగం, మౌలిక సదుపాయాలను భారత్ మరింతగా అభివృద్ధి చేయాలి.అంతేకాకుండా, చైనాపై ఆర్థికంగా ఆధారపడటాన్ని భారత్ తగ్గించుకోవాలి. వాణిజ్య పరంగా చైనాకు గట్టి దెబ్బ తగిలితే తప్ప, అది తన విస్తరణవాద ధోరణిని మార్చుకోదు. పొరుగు దేశాలైన భూటాన్, నేపాల్, మరియు శ్రీలంకలతో సంబంధాలను మెరుగుపరుచుకుని, చైనా మనల్ని ఒంటరి చేసే ప్రయత్నాలను తిప్పికొట్టాలి. శాక్స్‌గామ్ లోయ అంశాన్ని కేవలం ద్వైపాక్షిక సమస్యగా కాకుండా, అంతర్జాతీయ నియమాలను ఉల్లంఘిస్తున్న ఉదాహరణగా ప్రపంచ దేశాల ముందు నిరంతరం ఉంచాలి.

**భవిష్యత్తు సవాళ్లు - అప్రమత్తత :** ముందున్న రోజుల్లో శాక్స్‌గామ్ వ్యాలీ అంశం మరింత క్లిష్టంగా మారే అవకాశం ఉంది. చైనా తన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఈ లోయలో అత్యాధునిక నిఘా కేంద్రాలను మరియు డ్రోన్ స్థావరాలను ఏర్పాటు చేసే ప్రమాదం ఉంది. ఇది భారత రక్షణ వ్యవస్థకు నిరంతర సవాలుగా మారుతుంది. చైనా తన ద్వంద్వ వైఖరితో ఒకవైపు చర్చలు జరుపుతూనే, మరోవైపు సరిహద్దుల్లో యథతథ స్థితిని మార్చడానికి ప్రయత్నిస్తూనే ఉంటుంది.

భారతదేశం తన సైనిక ఆధునీకరణను వేగవంతం చేయడంతో పాటు, అంతరిక్ష ఆధారిత నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేసుకోవాలి. శాక్స్‌గామ్ వ్యాలీ వంటి ప్రాంతాల్లో జరుగుతున్న ప్రతి మార్పును నిరంతరం పర్యవేక్షించడం ద్వారా మాత్రమే మనం చైనా ఎత్తుగడలను చిత్తు చేయగలం. చైనా "మిత్రుడు-శత్రువు" అనే ముసుగులో ఆడుతున్న నాటకాన్ని గమనిస్తూ, మన జాతీయ ప్రయోజనాల విషయంలో రాజీ పడకుండా ఉండటమే ఏకైక మార్గం.శాక్స్‌గామ్ వ్యాలీ వివాదం అనేది భారతదేశం ఎదుర్కొంటున్న సుదీర్ఘమైన మరియు కఠినమైన సవాలు. ఇది కేవలం 5,180 చదరపు కిలోమీటర్ల భూమికి సంబంధించిన గొడవ మాత్రమే కాదు, ఇది ఆసియాలో భారతదేశం యొక్క ఉనికి మరియు సార్వభౌమత్వానికి సంబంధించిన పోరాటం. చైనా మరియు పాకిస్తాన్‌లు కలిసి భారత్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నా, గత కొన్నేళ్లుగా భారత్ అనుసరిస్తున్న కఠినమైన సైనిక మరియు దౌత్య వైఖరి శత్రు దేశాలకు స్పష్టమైన హెచ్చరికను పంపింది.

చైనా తన మాటల్లో స్నేహం కురిపిస్తూ, చేతల్లో వెన్నుపోటు పొడిచే గుణాన్ని మార్చుకోనంత వరకు భారత్ ఎప్పుడూ అప్రమత్తంగానే ఉండాలి. "శాంతిని కోరుకో, కానీ యుద్ధానికి సిద్ధంగా ఉండు" అనే సూత్రమే మనకు రక్షణ. భారతదేశం తన సైనిక శక్తిని, ఆర్థిక వ్యవస్థను మరియు అంతర్జాతీయ బంధాలను బలోపేతం చేసుకోవడం ద్వారా మాత్రమే శాక్స్‌గామ్ వ్యాలీ వంటి ప్రాంతాల్లో చైనా సృష్టించే ముప్పును సమర్థవంతంగా తిప్పికొట్టగలదు. మన దేశ ప్రాదేశిక సమగ్రతను కాపాడుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత మరియు లక్ష్యం.

# విశ్వసనీయత లేని విషజీవి జగన్ !



వాసంశెట్టి సుభాష్
కార్మికశాఖ మంత్రి -
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

పనిలేనోడు పిల్లి తల గొరిగాడన్నట్లుంది రాజధానిపై జగన్ చేస్తున్న పసలేని వాదనలు వ్యాఖ్యలు.కోర్టులు చీత్కరించినా.. ప్రజలు తిరస్కరించినా.. ఇంకా అదే మొండితనం..మళ్లీ 'ముంపు' రాజకీయం చేస్తూఅమరావతిరాజధానిపై జగన్ విషప్రచారంతో అసురుడి మనస్తత్వాన్ని బహిర్గతం చేశారు.ఏపీ రాజధాని. కోటాది మంది ఆంధ్రుల ఆశల నగరం..అమరావతిపై జగన్ మరోసారి విషం వెళ్ళగక్కారు.రాజధానిపై మళ్లీ మాట వారుస్తూనాలికమడతేస్తున్నారు."సిద్ధాంతం లేనిరాజకీయరౌ పునాది లేని భవనంలాంటిది. పూటకో మాట మార్చే నాయకుడు ప్రజల నమ్మకాన్ని మాత్రమే కాదు, తన గౌరవాన్ని కూడా కోల్పోతాడు."విలువల్లేని రాజకీయాల గురించి, రాజకీయ నేతల గురించి మహాత్మాగాంధీ చెప్పిన అనేక విషయాల్లో ఈ సూక్తి ఎప్పుడూ ప్రత్యక్షంగా కనిపిస్తూ ఉంటుంది. సిద్ధాంతం లేని రాజకీయరౌ పునాది లేని భవనం తాత్కలికంగా నిలబడవచ్చు కానీ.. కూలిపోవడానికి ఎంతో కాలం పట్టదు. పూటకో మాట మార్చే నాయకుడు ప్రజల నమ్మకాన్ని మాత్రమే కాదు, తన గౌరవాన్ని కూడా కోల్పోతాడనేది ఇప్పుడు మన కళ్ల ముందే ఉంది. ఆ ఉదాహరణ జగన్మోహన్ రెడ్డే. ఎందుకంటే జగన్ రెడ్డి అమరావతి విషయంలో ప్రజల్ని ఎన్ని సార్లు మోసం చేశారో.. ఎన్ని సార్లు మాట మార్చారో లెక్కించడం కష్టమే. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్‌లో బిల్లు పెడుతున్న సమయంలో వైఎస్ జగన్ కుయుక్తులకు తెరతీశారు.

**నదీగర్భం పేరుతో అమరావతిపై కొత్తకుట్రలు:**

అమరావతిలో నివాసం ఉంటూ అమరావతిపై విషం కక్కే జగన్ రెడ్డి కొత్తగా అమరావతి గురించి ప్రవచించిన వ్యతిరేకత నదీగర్భం. అమరావతిని నదీ గర్భంలో కడుతున్నారట. ఆయన ఓ మాయా ప్రపంచాన్ని సృష్టించుకుని అందులో బతుకతూ ప్రజలందర్నీ అందులోకి తీసుకెళ్లి..తాను ఒక్కడ్నే అలాంటి ప్రపంచాన్ని ఏలాలనుకుంటారు?. నదీగర్భం అంటే ఏమిటో ఆయనకుతెలియదు.నదీ తీరం అంటే ఏమిటో ఆయనకు తెలియదు. కానీ ఏదో ఒకటి చెప్పాలి ,ఎవరో రాసిచ్చినవి చదివేసి ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్ పై నాలుగు రాళ్లేసి వెళ్లిపోవడంఅనేది ఆయనకు వెన్నతో పెట్టిన విద్య.

**నదీగర్భం అని ఆయనకు ఇప్పుడే తెలిసిందా?.**

ఇప్పుడే కాదు.. ఎప్పటికీ తెలియదు. ఎందుకంటే అది నదీగర్భం కాదు. కానీ ఆ పేరుతో సుప్రీంకోర్టులో మళ్లీ పిటిషన్లు వేయబోతున్నారని హింటిచ్చారన్నమాట. సుప్రీంకోర్టు ప్రస్తావన కూడా ఆయన తీసుకు వచ్చారు. అంటే అమరావతికి అడ్డం పడటానికి వ్యవస్థల వద్దకు వెళ్తున్నా నని ఆయన చెబుతున్నారన్నమాట. అమరావతికి ఇప్పటికే ఎన్జీటీ సహా అన్ని అను మతులు వచ్చాయి. ఆ విషయం తెలిసినా సరే జగన్ తన మూర?మైన మార్గంలోనే వెళ్తున్నారు.పదకొండొచ్చి అసెంబ్లీకి సైతం వెళ్లే పనిలేకుండా చేసుకున్న ఆయన బుర్రకు కూడా పని చెప్పటం లేదన్నట్లున్నాయి ఆయన కామెంట్లు..!రాజధానిపై ఆయన పార్టీవారు వేస్తున్న కేసులు వీగిపోయినా ఏదో ఒక అడ్డంకు పెట్టడానికి ప్రయత్నించడాన్ని ఆ పార్టీవారికే కంటగింపుగా మారికుతకుతలాడుతున్నారు.

కారణం రాజధానిని వ్యతిరేకించడం, మూడు రాజధానులని ప్రచారం చేయడం వల్లనే తమకు పదకొండొచ్చాయనే విషయం వారికి బాగా తెలుసు కాబట్టి..

రాజధాని వరద ముంపు ప్రాంతం కాదని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) ఏనాడో చెప్పింది.. అమరావతే రాజధాని అని హైకోర్టు చెప్పింది.. సుప్రీం కోర్టు కూడా స్పష్టం చేసింది..ఇపుడు చేసేందుకు పనేమి లేక రాజధానిని ముంపు ప్రాంతంలో కడుతున్నారని అడ్డుకోవాలని ఆయన మళ్లీ సుప్రీం కోర్టుకు చెప్పే పనిపెట్టుకున్నారు..

**మూడు రాజధానుల విషయంలో ఫెయిల్.**

.అమరావతిని వద్దనుకున్నారు సరే. కనీసం మూడు రాజధానులను ముందుకు తీసుకెళ్లగలిగారా అంటే అదీ లేదు. ఆ ప్రయత్నంలో విఫలమయ్యారే తప్ప సఫలం కాలేదు. రాష్ట్ర ప్రజలు కూడా హర్షిం చలేదు అప్రయత్నాన్ని. అటువంటిప్పుడు దానిని ఒక విఫల ప్రయత్నం గా చూడాలి తప్ప.. అదే పనిగా వ్యతిరేక ప్రచారం చేయడం అనేది ముమ్మాటికి తప్పిదమే. కూటమి అధికారంలోకి వచ్చింది. అమ రావతి రాజధాని నిర్మాణ పనులను మొద లుపెట్టింది. అయితే వరద ప్రాంతంలో కట్టారని ఒకరు.. మునిగిపోయే ప్రాంతంలో కడుతున్నారని ఇంకొకరు ఇలా లేనిపోని ప్రచారం చేస్తూనే ఉన్నారు. సాక్షి మీడియాతో పాటు వైసిపి అనుకూల సోషల్ మీడియాలో ఈ ప్రచారం ఎక్కువగా జరిగింది. ఫలితంగా ఇప్పటికీ అమరావతిపై వైసీపీ కుట్రలు చేస్తూనే ఉందన్న అనుమానాలు ప్రజల్లో మరింత బలపడుతున్నాయి. వేగవంతంగా పనులు జరుగుతున్నాయి. కేంద్రంలోను కూటమి ప్రభుత్వం ఉంది. ఈ దశలో రాజధాని నిర్మాణం ఆగుతుందని ఎవ్వరూ అనుకోవడం లేదు..

**అమరావతిపై ఎప్పుడూ విషం కక్కడమే పని !**

ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత రాజ ధాని లేని ఏపీకి ఓ రాజధానిని సృష్టించేందుకు. మదగజాల్లాంటి రాష్ట్రాలు తెలం గాణ, కర్ణాటక,తమిళనాడులకు మధ్య నలిగిపోకుండా.. ఓ బలమైన , ఆర్థిక వ్యవస్థ కు అండగా నిలబడే రాజధాని కావాలని చంద్రబాబు అమరావతిని సంకల్పించారు. కానీ జగన్ ఏపీ భవిష్యత్ తో ఆడుకుంటూనే ఉన్నారు. ఏపీలో కాంగ్రెస్ పార్టీ పీక నొక్కి ఆయనే ప్రధాన నేతగా ఎదగడంతోనే శని ప్రారంభమయింది. అప్పటి నుండి ఆంధ్రప్రదేశ్ రాజకీయ ముఖచిత్రంలో అమరావతి రాజధాని ఒక చిక్కుముడి అయితే, ఆ ముడిని మరింత బిగించడంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనుసరించిన విధానాలు ప్రధాన పాత్ర పోషించాయి. గత పదేళ్లుగా ఈ అంశంపై ఆయన తీసుకున్న నిర్ణయాలు, చేసిన వ్యాఖ్యలు ఒకదానికొకటి పొంతన లేకుండా ఉండటం ఆయన రాజకీయ విశ్వసనీయత ను తీవ్రంగా దెబ్బతీయడం మాత్రమే కాదు.. ఏపీ ప్రజలకు తీరని నష్టం చేశాయి.

**పాతాళంలోకి పడిపోయినా అవే కుట్రలు:**

2024 ఎన్నికల్లో కేవలం 11 సీట్లకే పరిమితమై దారుణమైన ఓటమిని చవిచూసిన తర్వాత జగన్ మళ్ళీ తన పంథను మార్చుకున్నారు. ప్రజాగ్రహం అమరావతిపై తన వైఖరి వల్లేనని గుర్తించి, మేము అమరావతికి వ్యతిరేకం కాదు, దాన్నే రాజధానిగా కొనసాగిస్తాం అంటూ కొత్త రా గం అందుకున్నారు. కానీ అది కూడా ఎంతో కాలం లేదు. ఇప్పుడు మళ్లీ మాట మార్చారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అమరావతి నిర్మాణాన్ని వేగవంతం చేయడంతో, జగన్ మళ్ళీ పాత విమర్శలనే కొత్త రూపంలో తెరపైకి తెచ్చారు. రాజ ధానిని నదీగర్భంలో కడుతున్నారని, ఇది వరద ముప్పు ఉన్న ప్రాంతమని ఆయన చేస్తున్న వ్యాఖ్యలు కేవలం పనులను అడ్డుకోవడానికేనని స్పష్టమవుతోంది. ఆయన అదే ప్రాంతంలో ఇల్లు కట్టుకుని నివసించినప్పుడు లేని ముప్పు, ఇప్పుడు ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటేనే గుర్తుకు రావడం ప్రజలను అయోమయానికి గురి చేస్తోంది. ఒక విధానం లేకుండా కేవలం చంద్రబాబును వ్యతిరేకించడమే లక్ష్యంగా ఆయన మాట మారుస్తున్నారు. రాజధానికి చట్టబద్ధత వచ్చే క్రమంలో..రెండో విడత భూసే కరణకు ముందుకు రాకుండా రైతుల్ని ఆపేందుకు ఈ కుట్రలకు పాల్పడుతున్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి, రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన అత్యంత కీలకమైన అంశంపై ఇన్నిసార్లు మాట మార్చడం ప్రజాస్వామ్యంలో అరు దైన విషయం. ఒకసారి ఒప్పు మరోసారి



తప్పు , ఇంకోసారి మూడు ముక్కలు , ఇప్పుడు నదీగర్భం .. ఇలా జగన్ అవలంబిస్తున్న గందరగోళ వైఖరి వల్ల వైసీపీకి భవిష్యత్తులో కూడా రాజధాని ప్రాంతంలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవడం అసాధ్యం. స్థిరత్వం లేని నాయకత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారని గడచిన ఎన్నికలే నిరూపించాయి.

**కాలం ఇచ్చే హెచ్చరికలను గుర్తించాలి!**

రాజకీయాల్లో ఏ నాయకుడైనా కాలం ఇచ్చే హెచ్చరికలను గమనించాలి. ప్రజలు ఒకసారి తిరస్కరించినప్పుడు, ఆ విధానాలను మార్చుకుని ప్రజల పక్షాన నిలబడాలి. కానీ, జగన్ మాత్రం తన పంతమే నెగ్గాలన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. తన తప్పును ఒప్పుకోని, ప్రజల ఆకాంక్షలను గుర్తించని ఏ నాయకుడైనా కాలక్రమేణా రాజకీయంగా కనుమరుగైపోవడం ఖాయం. ఒకప్పుడు అప్రతిహత మెజారిటీతో గెలిచిన పార్టీ, కేవలం ఐదేళ్లలోనే ఒక అప్రధాన శక్తిగా మారిపోవడానికి ఈ మొండి వైఖరే ప్రధాన కారణం. 2019లో 151 సీట్లతో ప్రభంజనం సృష్టించిన పార్టీ, 2024లో కేవలం 11 సీట్లకు పరిమితమై ప్రతిపక్ష హోదాను కూడా కోల్పోవడం ఒక చారిత్రక అవమానం. ఈ పతనం ఇక్కడితో ఆగలేదు. దశాబ్దాలుగా వైఎస్ కుటుంబానికి కంచుకోట గా ఉన్న పులివెందు జడ్పీటీసీ స్థానాన్ని కూడా టీడీపీకి కోల్పోవడం వైసీపీ పతనానికి పరాకాష్ట. సొంత గడ్డపైనే ప్రజలు తిరస్కరిస్తున్నారంటే, అది నాయకత్వంపై ఉన్న తీవ్ర వ్యతిరేకతకు నిదర్శనం. ఇంతటి ఘోర పరాజయాల తర్వాత కూడా, జగన్ మోహన్ రెడ్డి తన రాజకీయ విధానాలను మార్చుకోకపోవడం విచారకరం. ప్రజల ఆకాంక్షలు ఏంటి? వారు ఎందుకు తమను దూరం చేసుకున్నారు? అనే ఆత్మవిమర్శ చేసుకోవడం లేదు. రాజకీయాల్లో ఓటమి సహజం, కానీ ఆ ఓటమి నుంచి పాఠాలు నేర్చుకోకుండా మొండిగా పాత పంథలోనే సాగడం ఆత్మహత్యాసదృశ్యం. ప్రజల నాడిని పట్టడంలో విఫలమైన నాయకుడు, క్షేత్రస్థాయి వాస్తవాలను గ్రహించకుండా ఇంకా తన మాయా లోకం లోనే విహరిస్తే ఫలితాలు ఎలా ఉంటాయో చెప్పాల్సిన పని లేదు.

**కనుమరుగు కావడమే మిగిలింది !**

తప్పు తెలుసుకోని నాయకుడు కాలగర్భంలో కలిసిపోతాడన్నది చరిత్ర చెప్పే సత్యం. అమరావతిపై విష ప్రచారం, నీటి ప్రాజెక్టులపై గందరగోళ వ్యాఖ్యలు, సొంత నియోజకవర్గంలో పట్టు కోల్పోవడం.. ఇవన్నీ జగన్ రాజకీయ మనుగడకు ప్రమాద ఘంటికలు. విజ్ఞత గల నాయకుడైతే ప్రజల వద్దకు వెళ్లి క్షమాపణ కోరి, వారి ప్రయోజనాల కోసం తన విధానాలను 'పీపుల్ సెంట్రిక్'గా మార్చుకోవాలి. అలా కాకుండా, ఇంకా తన పంతమే నెగ్గాలని చూస్తే.. కేడర్ సైతం తోడుండని పరిస్థితి ఏర్పడుతుంది. అమరావతిపై జగన్ చేస్తున్న తాజా కుట్రలు ఆయనకు రాజకీయంగా మరిన్ని నష్టాలను చేకూర్చడమే కాకుండా, ప్రజల్లో ఆయన పట్ల ఉన్న మిగిలిన విశ్వసనీయతను కూడా తుడిచివేస్తాయి. తప్పు తెలుసుకుని సరిదిద్దుకోని నాయకుడు, చరిత్రలో ఒక చెరిగిపోని అధ్యాయంగా కాకుండా.. కాలగర్భంలో కలిసిపోయే ఒక హెచ్చరికగా మాత్రమే మిగిలిపోతాడు. ఇప్పటికైనా అమరావతిని రాష్ట్ర రాజధానిగా మనస్ఫూర్తిగా అంగీకరించి, విమర్శనాత్మక నిర్మాణాత్మక ప్రతిపక్షంగావ్యవహరిం చకపోతేవైసీపీమనుగడప్రశ్నార్థకమే.

# బిజినెస్

## స్టాక్ మార్కెట్ నష్టాల్లో ముగియడం లాభాలు పరిమితం

ప్రధాన స్టాక్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల మిశ్రమ సంకేతాలు, విదేశీ మదుపర్ల అమ్మకాలు, మరియు టారిఫ్ భయాల కారణంగా సూచీలు ఒత్తిడికి గురయ్యాయి. కన్జూమర్ డ్యూరబుల్స్, రియల్టీ స్టాక్స్ ముఖ్యంగా అమ్మకాలకు లోనయ్యాయి. సెన్సెక్స్ ఓ దశలో 600 పాయింట్ల నష్టాన్ని నమోదు చేసినప్పటికీ చివరికి 250.48 పాయింట్ల నష్టంతో 83,627.69 వద్ద ముగిసింది. నిఫ్టీ 25,603 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని తాకి, 57.95 పాయింట్ల నష్టంతో 25,732.30 వద్ద నిలిచింది. సెన్సెక్స్‌లో ట్రెంట్, ఎల్అండ్‌టీ, రిలయన్స్, ఇండిగో, మారుతీ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఇతర వైపున ఎటెర్నల్, ఐసీఐసీఐ బ్యాంక్, టెక్ మహీంద్రా, ఎస్‌బీఐ, టీసీఎస్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్ల పరిస్థితి కూడా సూచనాత్మకం. బ్రెంట్ క్రూడ్ 64.91 డాలర్ల వద్ద, బంగారం 4,582.93 డాలర్ల వద్ద



ట్రేడవుతోంది. రూపాయి మారకం విలువ 90.21 వద్ద నిలిచింది, ఇది దిగువ వ్యాపార ప్రభావాలను సూచిస్తోంది. వివిధ రంగాల స్టాక్స్‌లో ప్రదర్శన భిన్నంగా కనిపించింది. ప్రముఖంగా కన్జూమర్ డ్యూరబుల్స్, రియల్టీ రంగాల షేర్లపై మదుపర్ల అమ్మకాలను కొనసాగించడంతో సూచీలు ఒత్తిడికి లోనయ్యాయి. దీని ప్రభావంగా మార్కెట్‌లో సౌకర్యవంతమైన లాభాలు కూడా తగ్గాయి. విదేశీ మదుపర్లు మరిన్ని అమ్మకాలు చేయడం వల్ల సూచీలు మరింత పతనానికి గురయ్యాయి. అంతర్జాతీయ పరిస్థితులు మరియు టారిఫ్‌ల భయాలు మదుపర్లలో నిశ్చయతలను తగ్గించాయి. ఫలితంగా, కొంతమంది మదుపర్లు ఇప్పటికే లాభాలను తీయడం మొదలుపెట్టారు. క్రూడ్ ఆయిల్ ధరలు, బంగారం ధరలు మరియు విదేశీ మారక విలువలలో మార్పులు కూడా సూచీలపై ప్రభావం చూపాయి. బ్రెంట్ క్రూడ్ ధర 64.91 డాలర్ల వద్ద, బంగారం 4,582.93 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. రూపాయి విలువ 90.21 వద్ద స్థిరపడడం విదేశీ పెట్టుబడులపై దృష్టిని మరల్చింది. మొత్తానికి, మార్కెట్‌లో వృద్ధి పద్ధతులు కొద్దిగా నిశ్చిత స్థాయిలో ఉన్నాయి. కొన్ని బ్యాంకింగ్ మరియు ఐటీ రంగాల షేర్లు లాభాలను ఇచ్చినప్పటికీ, ప్రధాన సూచీలు నష్టంతో ముగిసాయి. ఈ పరిస్థితులు మదుపర్లలో ఆలోచనాత్మక స్థితిని కొనసాగిస్తున్నాయి.

## అద్భుతమైన కళాత్మక వస్త్రశ్రేణితో సంక్రాంతి



ఫ్యాబ్ ఇండియా వారి 'మకర సంక్రాంతి ఫెస్టివ్ కలెక్షన్ అద్భుతం అనుభవించే క్షణాల కోసం రూపొందించబడింది. ఇది సరళత, కళాత్మకత మరియు కాలాతీత డిజైన్ల అద్భుత సమ్మేళనం. ఈ కలెక్షన్‌లో మృదువైన, శ్వాసక్రియకు అనువైన కాటన్-సిల్క్ మిశ్రమ వస్త్రాలు ఉన్నాయి, ఇవి రోజంతా తేలిక పాటి, సౌకర్యవంతమైన అనుభూతులను అందిస్తాయి. చేనేతతో తయారైన రంగురంగుల దుపట్టాలు, ఇంటి ముంగిట ముగ్గులు వేసే సమయం నుండి కుటుంబ విందుల వరకు మిమ్మల్ని ఎంతో హుందాగా చూపిస్తాయి. సాంప్రదాయకమైన చుడీదార్లు మీకు క్లాసిక్ లుక్‌ని ఇస్తూనే, కదలడానికి ఎంతో సౌకర్యవంతంగా ఉంటాయి.

## శంషాబాద్‌లో ఎయిర్‌సైడ్ రీఫర్ ట్రక్కును ప్రారంభం



భారతదేశంలోనే మొట్టమొదటి ఎయిర్‌సైడ్ రీఫర్ ట్రక్కును హైదరాబాద్ విమానాశ్రయంలో ప్రారంభించినట్లుగా జీఎంఆర్ ఏరో కార్గో & లాజిస్టిక్స్ ప్రకటించింది. 10-టన్నుల పేలోడ్ సామర్థ్యంతో టాటా ఛాసిస్‌పై నిర్మించబడిన ఈ ట్రక్ అధునాతన పీయూఎఫ్ ఇన్సులేషన్‌తో 22 అడుగుల ఐ 9 అడుగుల ఐ 6.6 అడుగుల అంతర్గత పెట్టెను కలిగి ఉంటుంది. ఈ సందర్భంగా జీహెచ్ఐఏఎల్ సీఈఓ, ప్రదీప్ పనికర్ మాట్లాడుతూ "ఈ మార్గదర్శక ఎయిర్‌సైడ్ రీఫర్ ట్రక్ అనేది కార్యాచరణ నైపుణ్యాలు పెంచుకోవడం పట్ల మా నిబద్ధతను సూచిస్తుంది. హైదరాబాద్‌ను ప్రముఖ ప్రపంచ కార్గో హబ్‌లతో సమం చేస్తుంది. టెర్మినల్ నుండి విమానం వరకు నిరంతర కోల్డ్-చైన్ సమగ్రతను నిర్ధారించడం ద్వారా పెరిషబుల్, ఫార్మాస్యూటికల్ లాజిస్టిక్స్‌లో కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తాం. అని అన్నారు.

## పొగ స్ఫూర్తితో కొత్త ఎడ్జ్ ఆవిష్కరణ




టైటాన్ యొక్క ఎడ్జ్ శ్రేణి మూడు సంవత్సరాల తరువాత ఫ్యూమేజ్ పేరుతో కొత్త సిరామిక్ కేసుతో ముందుకు వచ్చింది. పొగ ప్రవాహం నుంచి స్ఫూర్తి పొందిన ఈ గడియారం నియంత్రిత గందరగోళ భావనను ప్రతిబింబిస్తూ, కొత్త ఆకృతి, పునర్నిర్మిత సిరామిక్ బ్రేస్‌లెట్ మరియు చేతితో తయారైన ఫ్యూమే డయల్‌తో ప్రత్యేక గుర్తింపును సంపాదించింది. అతి పలుచని రూపకల్పన, బలమైన నిర్మాణం, కాంతి--నీడల మధ్య సున్నితమైన ఆట ఇవన్నీ కలిసి ఎడ్జ్‌కు ఆధునికమైన కానీ వ్యక్తిత్వంతో నిండిన రూపాన్ని ఇస్తాయి. డిజైన్ కేంద్రంగా నిలిచిన ఈ విడుదల, ధైర్యమైన పదార్థ ఎంపికతో మరియు కళాత్మక నైపుణ్యంతో ఎడ్జ్ యొక్క తదుపరి అధ్యాయాన్ని ప్రారంభిస్తుంది.

## ఎల్జీ వాక్యూమ్ సాంకేతికతలో కొత్త అడుగు ముందుకు




ఎల్జీ ఎక్విప్‌మెంట్స్ కోయంబత్తూరులో అత్యాధునిక వాక్యూమ్ పంప్ అసెంబ్లీ లైన్‌ను ప్రారంభించి వాక్యూమ్ సాంకేతిక రంగంలోకి వ్యూహాత్మకంగా విస్తరించింది. గాలిచాపు యంత్రాలకు సహజ విస్తరణగా వాక్యూమ్ పరిష్కారాలను అభివృద్ధి చేస్తూ, ఇటలీకి చెందిన డీవీపీ వాక్యూమ్ టెక్నాలజీతో భాగస్వామ్యంతో ఈ కేంద్రం రూపుదిద్దుకుంది. సంపూర్ణ నాణ్యత నిర్వహణ తత్వంతో రూపకల్పన చేసిన ఈ యూనిట్ అత్యుత్తమ తయారీ విధానాలు, కఠిన పరీక్షలు మరియు నాణ్యత నియంత్రణతో విశ్వసనీయ ఉత్పత్తులను అందిస్తుంది. భారతదేశంలోనే అసెంబ్లీ చేయడం వల్ల వేగవంతమైన సేవలు, మెరుగైన విడిభాగాల లభ్యత, బలమైన సేవా మద్దతు లభించి, దేశీయంగా మరియు భవిష్యత్తులో ప్రపంచ మార్కెట్లలోనూ వినియోగదారులకు దీర్ఘకాలిక నమ్మకాన్ని కలిగిస్తుంది.

## కొత్త తరం ముద్రణతో కానన్ ముందడుగు




కానన్ ఇండియా కాపీ షాపులు, జాబర్లు మరియు ముద్రణ సేవా సంస్థల అవసరాలను దృష్టిలో పెట్టుకుని కొత్త తరం నలుపు--తెలుపు ముద్రణ యంత్ర శ్రేణిని పరిచయం చేసింది. ఈ శ్రేణి అధిక స్పష్టత గల ముద్రణ, విస్తృత మాధ్యమ మద్దతు, భారీ కాగితాల నిర్వహణ, దీర్ఘ పరిమాణ ముద్రణ సామర్థ్యంతో వృత్తిపరమైన ఫలితాలను అందిస్తుంది. ఆధునిక సాంకేతికతతో రూపుదిద్దుకున్న ఈ యంత్రాలు వేగం, విశ్వసనీయత మరియు ఉత్పాదకతను పెంచి పుస్తకాలు, ప్రభుత్వ పత్రాలు, న్యాయ మరియు సాంకేతిక ప్రచురణలకు అనుకూలంగా ఉంటాయి. భవిష్యత్ అవసరాలను ముందుగానే అంచనా వేస్తూ, నాణ్యతతో కూడిన స్థిరమైన వృద్ధికి ముద్రణ రంగాన్ని శక్తివంతం చేయడం ఈ శ్రేణి ప్రధాన లక్ష్యం.

## డేటా ఆధారిత సౌర లైటింగ్ భద్రత విప్లవం




ప్రమాదాలకు గురయ్యే జాతీయ రహదారులపై భద్రతను మెరుగుపరచేందుకు లార్డ్స్ మార్క్ పరిశ్రమలు డేటా ఆధారిత సౌర దీపాల రూపకల్పనతో ముందుకొచ్చింది. ప్రమాద విశ్లేషణ, దృశ్యమానత పరిశీలన మరియు మేధావి సౌర వెలుగుల సమ్మేళనంతో ఈ ప్రాజెక్టు కేవలం వెలుగు ఏర్పాటు కాకుండా డ్రైవర్ స్పందన, కాంతి వ్యత్యాసం మరియు దృశ్య కోణాలను సరిచేసేలా రూపొందించబడింది. ప్రభుత్వ సంస్థలతో భాగస్వామ్యంలో అమలవుతున్న ఈ కార్యక్రమం రహదారి ప్రమాదాలను తగ్గించడంలో కొలిచే స్థాయిలో ఫలితాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది దేశవ్యాప్తంగా విస్తరించబోయే సాంకేతిక ఆధారిత రహదారి భద్రతా కార్యక్రమానికి తొలి అడుగుగా నిలుస్తుంది.

## అంతర్జాతీయ సెయిలింగ్ రెగట్టాలో రవి కుమార్ కు కాంస్య పతకం

రవి అత్యంత తేలికైన మరియు శారీరకంగా చిన్నవాడిగా ఉన్నాడు మరియు కేవలం 34 కిలోల బరువుతో 15-20 నాట్ల గాలిలో నౌకాదళంలో దూసుకెళ్లాడు మరియు సరస్సు నావికుడిగా ఉ న్నప్పటికీ చెన్నైలో 2 మీటర్ల రుతుపవనాల అలలతో పోరాడి బాలుర కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు. అంతర్జాతీయ నౌకాదళంలో స్వీడన్, ఐర్లాండ్, మలేషియా, శ్రీలంక, భారతదేశం, సీషెల్స్ మరియు మారిషస్ నుండి అగ్రశ్రేణి నావికులు ఉన్నారు. రవి కుమార్ నౌకాదళం యొక్క ముఖ్య లక్షణం స్థిరత్వం మరియు బహుళ 2వ మరియు 3వ స్థానాలను సాధించినప్పటికీ, అతను రెగట్టాలో 5వ స్థానానికి పైన ఉన్నాడు మరియు కఠినమైన పరిస్థితులు మరియు అతని తేలికైన బరువు ఉన్నప్పటికీ తన మొదటి అంతర్జాతీయ పతకాన్ని సాధించడానికి పడవను నడిపించాడు. రవి కుమార్ 15 ఏళ్లలోపు వయసులో మరో సంవత్సరం ఉన్నాడు మరియు బహుళ అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యే అవకాశం ఉంది. ఏషియన్ సెయిలింగ్ ఫెడరేషన్ ఆసియా బీచ్ క్రీడలు. రవి ఇప్పటికే ఆసియా క్రీడల కోసం ఒమన్, అంతర్జాతీయ పోటీల కోసం మలేషియా మరియు సింగపూర్‌కు ప్రయాణించాడు, కానీ అతని అంతర్జాతీయ భాగస్వామ్యంలో ఇది అన్నింటికన్నా అత్యంత గొప్ప విజయం. "చివరి రేసు వరకు నేను 4వ స్థానంలో ఉన్నాను మరియు పతకం సాధించడానికి కేవలం ఒక సెయిలర్‌ను రెండు స్థానాల తేడాతో ఓడిస్తే సరిపోయేది. చివరి రేసులో నేను అతన్ని 6 స్థానాల తేడాతో ఓడించి



కాంస్య పతకం సాధించాను. ఈ బలమైన గాలులలో నా బరువు ప్రతికూలంగా ఉన్నప్పటికీ, నేను బాగా రాణిస్తానని నమ్మకం ఉంచినందుకు నా కోచ్ సుహైమ్ షేక్‌కు ధన్యవాదాలు చెప్పాలనుకుంటున్నాను," అని గర్వంగా చెప్పాడు రవి కుమార్.

## ఏఎస్సీఐ నైతిక యుఐ/యుఎక్స్ ఆన్‌లైన్ శిక్షణ ప్రారంభం




ముంబై: భారత ప్రకటన ప్రమాణాల కౌన్సిల్ (ఏఎస్సీఐ) శిక్షణ శాఖ అయిన ఏఎస్సీఐ అకాడమీ, 'నైతిక యుఐ/యుఎక్స్ డిజైన్స్: వినియోగదారుల విశ్వాస నిర్మాణం' అనే ఈ-లెర్నింగ్ కోర్సును ప్రారంభించింది. ఈ కోర్సు డిజిటల్ మార్కెటర్లు, ఈ-కామర్స్ కంపెనీలు, ఉత్పత్తి నిపుణులు మరియు డిజైనర్ల కోసం రూపొందించబడింది. హిందుస్తాన్ యూనిలీవర్‌తో (హెచ్‌యుఎల్) కలిసి ఈ కోర్సును అందించారు. ఈ కోర్సు ముఖ్యత గమనార్హం, ఎందుకంటే ప్రభుత్వం 'డార్క్ ప్యాటర్న్స్' వంటి నైతికంగా తగనివైన ఆచరణలపై మరింత నియంత్రణ పెంచుతోంది. వినియోగదారుల ప్రవర్తనపై ఇంటర్‌ఫేస్ డిజైన్ ప్రభావాన్ని వివరించే విధంగా, ఈ కోర్సు నైతిక ప్రమాణాలు, పారదర్శకత మరియు విశ్వాసాన్ని బలపరుస్తుంది. ఏఎస్సీఐ కోడ్ మరియు నియంత్రణా ఫ్రేమ్‌వర్క్‌కి అనుగుణంగా ఇది రూపొందించబడింది. స్థానిక సర్వేల సూచిస్తున్నాయి, 26 పెద్ద డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌లో 21 ప్రైవేట్ సేవలలో నిషేధిత డొంకర్ డిజైన్ పద్ధతులు కొనసాగుతున్నాయి. కొట్టిన, డార్క్ ప్యాటర్న్స్ గుర్తించడంలో మరియు నైతిక ప్రత్యామ్నాయాలను అవగాహన చేసుకోవడంలో కోర్స్ ముఖ్య భూమిక పోషిస్తుంది. 40 నిమిషాల కోర్సు మూడు మాడ్యూల్స్‌తో రూపొందించబడింది: మొదటి యుఐ/యుఎక్స్ పరిచయం, రెండవ మాడ్యూల్ లో డొంకర్ డిజైన్ పద్ధతులు, మూడవ మాడ్యూల్‌లో వినియోగదారుల విశ్వాసంపై ప్రభావం మరియు నైతిక ప్రత్యామ్నాయాలు. మనీషా కపూర్, ఏఎస్సీఐ సీఈఓ, "ఇండియన్ ప్రకటన రంగంలో నైతికతను పరిగణిస్తూ, మేము ఈ కోర్స్ ద్వారా పరిశ్రమకు విశ్వసనీయమైన యుఐ/యుఎక్స్ డిజైన్ సాధనాలను అందిస్తున్నాం" అన్నారు. హెచ్‌యుఎల్ వైపు, డా. వివేక్ మిత్తల్, "నిర్మాణాత్మక వ్యాపార ఆచరణలు మరియు వినియోగదారుల రక్షణకు మేము కట్టుబడతాము. ఈ కోర్స్ పరిశ్రమలో నైతిక డిజైన్‌కు నమూనా అందిస్తుంది" అన్నారు. కోర్స్ పూర్తి చేసిన వారికి నైపుణ్య గుర్తింపు ధృవపత్రం లభిస్తుంది.

## హైదరాబాద్‌లో గో కలర్స్ ఫ్లాగ్‌షిప్ స్టోర్ ప్రారంభం

హైదరాబాద్‌లో ఎ.ఎస్. రావు నగర్‌లో గో కలర్స్ కొత్త ఫ్లాగ్‌షిప్ స్టోర్ ప్రారంభమైంది. 4,430 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ స్టోర్, దక్షిణ భారతదేశంలో బ్రాండ్ స్థిరత్వాన్ని బలపరుస్తుంది. ప్రసిద్ధ నటీనటులు నివేదిక కోరిడాలా స్టోర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ స్టోర్ హైదరాబాద్‌లోని అభివృద్ధి చెందిన నివాస మరియు వాణిజ్య కేంద్రంలో ఉంది. మంచి కనెక్టివిటీ, స్పష్టమైన వీధి దర్శనీయత, మరియు చుట్టూరా పరిసరాల వాతావరణం కలిగిన ఈ ప్రాంతం, గో కలర్స్ రిటైల్ విస్తరణకు ముఖ్యమైన పరీక్షా భూమిగా ఉంది. స్టోర్‌లో మహిళల ఇండియన్ మరియు వెస్ట్రన్ వేర్,



పురుషుల వేర్ మరియు ప్రత్యేక బాటమ్‌వేర్ రేంజ్ అందుబాటులో ఉన్నాయి. కస్టమర్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని స్థానం ఎంపిక చేయబడింది. ప్రాంతంలోని వినియోగదారులు రోజువారీ మరియు ప్రత్యేక సందర్భాల కోసం ఇన్ఫిక్ మరియు వెస్టర్న్ దుస్తులపై ప్రాధాన్యత చూపుతున్నారు. అన్ని వయసుల, శరీర రకాల కోసం సౌకర్యవంతమైన షాపింగ్ అనుభవాన్ని ఈ స్టోర్ అందిస్తుంది. స్టోర్ సమగ్ర మరియు ఫంక్షనల్ డిజైన్ ద్వారా వినియోగదారులకు సౌకర్యవంతమైన, ఆహ్లాదకరమైన షాపింగ్ అనుభవాన్ని అందిస్తుంది. విస్తృత, గాలితో నిండిన లేఅవుట్, స్పష్టమైన విభాగాల ఏర్పాట్లు, మెరుగైన మానిక్విన్ ఫ్లైయింగ్, సౌకర్యవంతమైన ట్రయల్ రూమ్‌లు, కుర్చునే ప్రాంతాలు షాపింగ్‌ను సులభతరం చేస్తాయి.

## డిఎన్వైచ్‌డీడీ బీచ్ సాకర్ అభివృద్ధి వేగవంతం

డిఎన్వైచ్‌డీడీ ప్రాంతంలో బీచ్ సాకర్ పట్ల యువతలో ఎక్కువ ఆసక్తి పెరుగుతోంది. సముద్ర తీర ప్రాంతంలోని భౌగోళిక పరిస్థితులు ఈ ఆటకు సహజంగా అనుకూలంగా ఉన్నాయి. క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి, క్రీడా ప్రమోషన్ కార్యక్రమాల ద్వారా స్థానిక యువతకు ప్రతిష్ఠాత్మక అవకాశాలు లభిస్తున్నాయి. కేలో ఇండియా బీచ్ గేమ్స్ వంటి జాతీయ వేదికలు యువ క్రీడాకారులను తమ ప్రతిభను పరీక్షించుకునే అవకాశం ఇస్తున్నాయి. ప్రాతీయ స్థాయిలో ఆటగాళ్లను ఎంపిక చేయడం, ప్రత్యేక శిక్షణ శిబిరాలలో తాము మెరుగైన క్రీడాకారులుగా మారేలా సౌకర్యాలు కల్పించడం జరుగుతోంది. 20--22 మంది ఆటగాళ్లను శిక్షణ కోసం ఎంపిక చేసి, ఆపై 12--15 మంది ఫైనల్ జట్టులోకి ఎంపికౌతారు. తీరపు శిక్షణ, ప్రాక్టీస్ మ్యాచ్‌లు మరియు పెద్ద పోటీలకు తయారీ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా క్రీడా నైపుణ్యాలు అభివృద్ధి చెందుతున్నాయి. పరిశీలనల్లో, ట్రైబల్ జనాభా యువతను ఆటలలో చేర్చడానికి క్రీడా కార్యక్రమాలు ముఖ్యపాత్ర వహిస్తున్నాయి. స్థానిక కోచింగ్ సెటప్‌ల వల్ల క్రీడాకారుల సామాజిక, భౌగోళిక నేపథ్యలను బట్టి శిక్షణ సులభం అవుతోంది. బాలుర్స్, అండర్-10, అండర్-12, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మరియు సుబ్రతో కప్ లాంటి పోటీల్లో యువ ప్రతిభను గుర్తించడం జరుగుతోంది. డిఎన్వైచ్‌డీడీ జట్టు జాతీయ స్థాయిలో పోటీలలో



మంచి ప్రదర్శనలు చూపాయి. పురుషుల జట్టు హిమాచల్ ప్రదేశ్‌ను 15--1తో ఓడించగా, కేరళతో 7--0తో, కర్ణాటకతో 4--4తో మరియు టై-బ్రేకర్‌లో 3--1తో పోటీలో ఎదుర్కొన్నారు. మహిళల జట్టు కొన్ని మ్యాచ్‌ల్లో నష్టపోయినా, నాణ్యమైన పోటీ అనుభవం మరియు ఆటకళలను మెరుగుపరచే అవకాశాలు అందాయి.

## భారతదేశ ఆహార భద్రతలో ఆయిల్ పామ్ ప్రాధాన్యం

భారతదేశం వంట నూనెలపై స్వావలంబన సాధించడానికి 2025 నాటికి కీలక దశ చేరింది. నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్--ఆయిల్ పామ్ ద్వారా 2019--20లో 3.5 లక్షల హెక్టార్లుగా సాగిన పంట 2025--26 నాటికి 10 లక్షల హెక్టార్లకు పెంచే లక్ష్యంతో ప్రయాణం కొనసాగుతోంది. అయితే, నవంబర్ 2025 నాటికి 6.20 లక్షల హెక్టార్లే సాధించబడింది, ఇది లక్ష్యానికి తక్కువ. దిగుమతులపై ఆధారపడటం, అంతర్జాతీయ ధరల మార్పులు, ఆర్థిక ఒత్తిడి వంటి పరిస్థితులు భారత దేశ ఆహార భద్రతపై ప్రభావం చూపుతున్నాయి.



విస్తరణను నెమ్మదించి, మిల్లుల పెట్టుబడులను ఆలస్యపరుస్తున్నాయి. ప్రభుత్వ అనుమతులు వేగవంతం చేయడం, స్థల వినియోగ నిబంధనలను సరళతరం చేయడం, ప్రైవేట్ పెట్టుబడులకు భరోసా ఇవ్వడం వంటి చర్యలు అవసరం. అంతర్‌పంటల ద్వారా అదనపు ఆదాయం లభిస్తుంటే కూడా కొనుగోలు హామీలు లేకపోవడం సమస్యగా ఉంది, దీన్ని సమగ్ర సోర్సింగ్ విధానాల ద్వారా పరిష్కరించవచ్చు. భవిష్యత్తులో, ఆయిల్ పామ్ మిషన్ సక్రమంగా అమలు చేయాలి. రైతులకు లాభదాయకమైన వ్యవస్థలు, పర్యావరణ హిత సాగు విధానాలు, విలువ చెయిన్ అంతటా మార్కెట్ ఇన్నోవేషన్, మౌలిక సదుపాయాలు సమన్వయంతో ఉంటే, ఆయిల్ పామ్ దేశ వంట నూనె భద్రతలో ముఖ్య స్తంభంగా నిలవగలదు. దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని కలిగించే పంటగా రైతులకు, దేశానికి ప్రాధాన్యం ఇవ్వగలదు. భారతదేశపు ఆయిల్ పామ్ మిషన్‌ని మరింత కట్టుతిత్వంతో అమలు చేయాల్సిన అవసరం ఉంది. రైతుల ప్రయోజనాలకు పెద్దపీట వేసే స్కీములు, విస్తరణకు తగ్గట్లుగా మౌలిక సదుపాయాలు, పర్యావరణహితమైన సాగు విధానాలు, వేల్యూ చెయిన్‌వ్యాప్తంగా మార్కెట్ ఇన్నోవేషన్ మొదలైనవన్నీ కలిసి సమిష్టిగా ముందుకు సాగాలి. ఫండమెంటల్స్ పటిష్టంగా ఉన్నాయి. సమస్యలుంటే వ్యవహరిస్తే, ఆయిల్ పామ్ అనేది రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన, లాభదాయకమైన పంటగా నిలుస్తు దేశ వంటనూనెల భద్రత సాధనకు మూలస్తంభంగా నిలవగలదు. అయితే, ఆయిల్ పామ్‌లాగా కాకుండా ఈ అంతరపంటలకు కొనుగోళ్లకు కచ్చితమైన హామీ ఉండటం లేదు. ప్రాసెసర్లు, అగ్రి-కంపెనీలు, ప్రభుత్వ ఏజెన్సీలన్నింటినీ మరింతగా సమగ్రపరిస్తే ఒక పద్ధతిగా సోర్సింగ్ చేసేందుకు, బహుళ-పంటల విధానాలను నిర్మించేందుకు తోడ్పడగలదు. ఉద్యోగాలు కల్పిస్తూ, ప్రభుత్వానికి అదనంగా ఆదాయాన్నిస్తూ ఇలాంటి విధానాలు రైతులను మార్కెట్‌పరమైన ఒడిదుడుకుల నుంచి రక్షణ కల్పిస్తాయి.

## పెద్ద పండుగ ప్రయాణాల్లో బస్సుల జోరు

పెద్ద పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో అంతర్రాష్ట్ర బస్సు ప్రయాణాలు గణనీయంగా పెరుగుతున్నాయి. ఈ పండుగ కాలంలో బస్సు టికెట్ బుకింగ్‌లు భారీగా పెరుగుతాయని అంచనాలు చెబుతున్నాయి, ముఖ్యంగా స్వగ్రామాలకు వెళ్లే వారు మరియు కుటుంబాలను కలుసుకునే ప్రయాణికుల సంఖ్య ఎక్కువగా కనిపిస్తోంది. సౌకర్యవంతమైన బస్సులు, నిద్ర ప్రయాణ సదుపాయాలపై ప్రయాణికులు అధిక ఆసక్తి చూపుతున్నారు. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వంటి ప్రధాన మార్గాల్లో రద్దీ పెరుగుతుండగా, పెద్ద నగరాలతో పాటు చిన్న పట్టణాలు, గ్రామాల నుంచి కూడా పెద్ద ఎత్తున ప్రయాణాలు నమోదవుతున్నాయి. సంప్రదాయాలు, మెరుగైన రహదారి అనుసంధానం మరియు ప్రయాణంపై పెరుగుతున్న విశ్వాసం ఈ పండుగ కాల ప్రయాణాల ఉత్సాహానికి ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి.

## కొత్త టాటా పంచ్ శక్తి భద్రత ఆధునికత




టాటా మోటార్స్ కొత్త టాటా పంచ్‌ను మరింత వేగం, తెలివితేటలు, భద్రత మరియు ధైర్యమైన రూపకల్పనతో పరిచయం చేసింది. శక్తివంతమైన టర్బో ఇంజన్, డ్యూయల్ సిలిండర్ సిఎన్‌జీ సాంకేతికతతో ఆటోమేటిక్ గేర్ వ్యవస్థ వంటి వినూత్న ఇంజన్ ఎంపికలతో ఈ వాహనం అత్యుత్తమ పనితీరు మరియు ఇంధన సామర్థ్యాన్ని అందిస్తుంది. ఆధునిక డిజైన్, విశాలమైన అంతర్గత సౌకర్యాలు, అధునాతన వినోద వ్యవస్థలు మరియు డ్రైవర్‌కు అనుకూలమైన సాంకేతికతతో ప్రతి ప్రయాణాన్ని సులభంగా, సురక్షితంగా మారుస్తుంది. బలమైన నిర్మాణం, విస్తృత భద్రతా లక్షణాలు మరియు అత్యున్నత భద్రతా రేటింగ్‌తో కుటుంబాలకు పూర్తి నమ్మకాన్ని కలిగిస్తూ, నగరాలు మరియు రహదారుల్లో ధైర్యంగా ప్రయాణించేందుకు ఈ కొత్త పంచ్ రూపుదిద్దుకుంది.

## ఖేలో ఇండియా బీచ్ గేమ్స్ విజేత కర్ణాటక



ఖేలో ఇండియా బీచ్ గేమ్స్ రెండో సంచికలో కర్ణాటక రాష్ట్రం మొత్తం పతకాల పట్టికలో అగ్రస్థానాన్ని దక్కించుకుంది. ఓపెన్ వాటర్ ఈత పోటీల్లో అశ్మితా చంద్ర రెండు స్వర్ణాలు సాధించగా, ప్రథమ్ రామకృష్ణ పురుషుల విభాగంలో స్వర్ణం గెలిచి రాష్ట్ర విజయానికి కీలకంగా నిలిచారు. తమిళనాడు రెండో స్థానంలో, గత విజేత మణిపూర్ మూడో స్థానంలో నిలిచాయి. వివిధ బీచ్ క్రీడల్లో దేశవ్యాప్తంగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు పోటీపడి ఉత్కంఠభరితమైన ప్రదర్శన ఇచ్చాయి. ఈ పోటీలు తీరప్రాంత క్రీడలకు ప్రోత్సాహం ఇవ్వడమే కాకుండా, యువ క్రీడాకారుల ప్రతిభను దేశవ్యాప్తంగా వెలుగులోకి తీసుకొచ్చాయి.

## బీఎమ్‌డబ్ల్యూ భారత్ వార్షిక అమ్మకాలు రికార్డు



బీఎమ్‌డబ్ల్యూ గ్రూప్ ఇండియా 2025లో 18,001 కార్ల అమ్మకాలను నమోదు చేస్తూ ೦14% వృద్ధిని సాధించింది. ఎలక్ట్రిక్ వాహనాలు 3,753 యూనిట్లతో 200% పెరుగుదల చూపించాయి, లాంగ్ వీల్‌బేస్ మోడళ్లు 8,608 యూనిట్లతో ೦162% వృద్ధిని సాధించాయి, స్పోర్ట్స్ యాక్టివిటీ వాహనాలు 10,748 యూనిట్లతో ೦22% పెరిగాయి. మినీ, మోటార్‌సైకిళ్లు కూడా గణనీయంగా పెరిగాయి. కొత్త ఉత్పత్తులు, ఆకర్షణీయమైన ఆర్థిక ఆఫర్లు, రిటైల్ అనుభవాల అభివృద్ధి, ఛార్జింగ్ సౌకర్యాలు మరియు వినియోగదారుల విశ్వాసం ద్వారా బీఎమ్‌డబ్ల్యూ ఇండియా మార్కెట్‌లో దృఢమైన ఆధిపత్యాన్ని స్థిరపరింది.

## విద్యుత్ డిమాండ్ పెరుగుదలతో గ్రిడ్ సవాలు



ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే పదేళ్లలో విద్యుత్ అవసరం రెట్టింపు కంటే ఎక్కువగా పెరగనుందని అంచనాలు సూచిస్తున్నాయి. పరిశ్రమల విస్తరణ, పోర్టు ఆధారిత ఆర్థిక కార్యకలాపాలు, సాగునీటి అవసరాలు మరియు వేగవంతమైన పట్టణీకరణ ఈ పెరుగుదలకు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ముఖ్యంగా పునరుత్పాదక రంగంలో వేగంగా పెరుగుతున్నప్పటికీ, ప్రసార వ్యవస్థ విస్తరణ తగినంతగా జరగకపోతే ఉత్పత్తి అయిన విద్యుత్ వినియోగదారులకు చేరని పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పగటి వేళల్లో గరిష్ఠ డిమాండ్ పెరగడం, రాత్రి వేళల్లో సమతుల్యత సవాలుగా మారడం వల్ల గ్రిడ్ నిర్వహణ మరింత క్లిష్టమవుతోంది. రాష్ట్రం నిరంతర, విశ్వసనీయ విద్యుత్ సరఫరా సాధించాలంటే ప్రసార లైన్లు మరియు ఉపకేంద్రాలపై తక్షణమే ప్రణాళికాబద్ధమైన పెట్టుబడులు అత్యవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

## కఠిన మార్కెట్‌లో బిట్స్ విద్యార్థుల స్థిరత్వం

ప్రపంచవ్యాప్తంగా నియామకాలు నెమ్మదించిన పరిస్థితుల్లోనూ బిట్స్ పిలానీ కళాశాల విద్యార్థులు తమ అకడమిక్ బలం, పరిశ్రమ అనుసంధానం వల్ల మంచి ఉద్యోగ అవకాశాలు పొందుతున్నారు. మూడు క్యాంపస్‌లలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉద్యోగాలు సాధించగా, వేతన స్థాయిలు కూడా బలంగా కొనసాగుతున్నాయి. సాంకేతిక, ఆర్థిక, ఆరోగ్యసంరక్షణ, యాంత్రిక, రసాయన, జీవ విజ్ఞాన రంగాల నుంచి విస్తృత సంస్థల పాల్గొనడం కనిపించింది. ఇంటర్న్‌షిప్‌లు భవిష్యత్ ఉద్యోగాలకు దారి చూపుతూ అనేక ముందస్తు ఆఫర్లకు కారణమయ్యాయి. ఈ ఫలితాలు, మార్కెట్ అనిశ్చితి ఉన్నా సరే, క్రమశిక్షణతో కూడిన చదువు మరియు సమస్య పరిష్కార నైపుణ్యాలు విద్యార్థులను ధైర్యంగా ముందుకు నడిపిస్తాయని స్పష్టంగా తెలియజేస్తున్నాయి.

## గోవన్ క్లాసిక్ 350 నవీకరణలు

రాయల్ ఎన్ఫీల్డ్ మిడ్ సైజ్ మోటార్‌సైకిల్ మార్కెట్‌లో ప్రముఖుడు, 2026 ఎడిషన్ గోవన్ క్లాసిక్ 350ను పరిచయం చేసింది. బాబర్-ప్రేరిత డిజైన్‌తో ఈ మోటార్‌సైకిల్ స్వతంత్ర, ఉల్లాసకరమైన జీవనశైలిని ప్రతిబింబిస్తుంది. నూతన అసిస్ట్-అండ్-స్లిప్పర్ క్లచ్‌తో మార్పులతో గేర్‌షిఫ్టింగ్‌లో నియంత్రణ మెరుగుపడింది, గేర్ మార్పులు



సులభం అయ్యాయి, మరియు క్లచ్ ఉపయోగం తేలికయ్యింది. యుఎస్బీ టైప్-సి ఛార్జింగ్ పోర్ట్ వేగవంతమైన ఛార్జింగ్‌కు అప్‌గ్రేడ్ చేయబడింది. 349సిసి ఎయిర్-ఆయిల్ కూల్డ్ సింగిల్ సిలిండర్ ఇంజన్ 20.2 భీహెచ్‌పీ శక్తి మరియు 27 ఎన్ఎమ్ టార్క్ ఉత్పత్తి చేస్తూ సాఫీగా, నిశ్శబ్దంగా పని చేస్తుంది. ఐదు-స్పీడ్ గియర్‌బాక్స్ సౌకర్యవంతమైన షిఫ్టింగ్‌ను అందిస్తుంది. విశాల సీటు బాబర్ ఆకారం, ఫ్లోటింగ్ రైడర్ సీటు, వైట్‌వాల్ ట్యూబ్‌లెస్ స్పోక్ వీల్స్, ప్రత్యేక వాడర్ ఫెండర్స్, స్ప్లిట్-సీట్ ఎగ్జాస్ట్ మరియు మిడ్-సెట్ ఫుట్ పెగ్స్ వంటి ప్రత్యేక లక్షణాలతో కస్టమ్ సంస్కృతిని ప్రతిబింబిస్తుంది. ఈ నూతన సౌకర్యాలతో గోవన్ క్లాసిక్ 350 భారతలో అన్ని అధీకారిక షోరూమ్‌లలో షాక్ బ్లాక్ ఐ పర్పుల్ హేజ్ ధర రూ. 2,19,787 మరియు ట్రిప్ టీల్ గ్రీన్ ఐ రేవ్ రెడ్ ధర రూ. 2,22,593 వద్ద అందుబాటులో ఉంటుంది.

# ప్రతి కుక్క కాటుకు పరిహారం చెల్లించాల్సిందే

● రాష్ట్రాలకు సుప్రీంకోర్టు హెచ్చరిక ● వీధి కుక్కలకు ఆహారం పెడుతున్న వారిపై అసహనం
● కుక్కల బెడదను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశం



న్యూఢిల్లీ : జాతీయ స్థాయిలో వివాదాస్పదంగా మారిన వీధి కుక్కల అంశంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇకపై కుక్కల దాడిలో గాయపడిన లేదా మరణించిన వారి కుటుంబాలకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే భారీ పరిహారం చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. వీధి కుక్కల నియంత్రణలో నిర్లక్ష్యం వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరికలు జారీ చేసింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్వీ అంజారియాతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్ను విచారించింది. గత ఐదేళ్లుగా వీధి కుక్కల నియంత్రణకు సంబంధించి ఉన్న నిబంధనలను రాష్ట్రాలు సరిగా అమలు చేయకపోవడం వల్లే ఈ దుస్థితి తలెత్తినట్లు అభిప్రాయపడింది. కుక్క కరిచిన ప్రభావం బాధిత వ్యక్తిపై జీవితకాలం ఉంటుందని న్యాయస్థానం తెలిపింది. అదే విధంగా వీధి కుక్కలకు ఆహారం పెడుతున్న వారిపైనా కోర్టు అసహనం వ్యక్తం చేసింది. వీధి శునకాలపై ప్రేమ ఉంటే వాటిని ఇంటికి తీసుకెళ్లి పెంచుకోమని సూచించింది. రోజురోజుకు పెరుగుతున్న వీధి కుక్కల సమస్య భావోద్వేగభరిత అంశమని తెలిపింది. కుక్కలు వీధుల్లో తిరుగుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే సహించబోమని స్పష్టం చేసింది.

**అభిప్రాయాలు వినలేకపోతున్నాం!**

మరోవైపు, వ్యవస్థీకృత ప్రాంతాలు, రోడ్లపై సంచరించే జంతువులను తొలగించాలన్న కోర్టు ఉత్తర్వును సవరించాలని కోరుతూ దాఖలైన అనేక పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ జరుపుతోంది. గుజరాత్కు చెందిన ఒక న్యాయవాదిని పార్కులో కుక్క కరిచిందని, దాన్ని పట్టుకోవడానికి అధికారులు వెళ్లినప్పుడు జంతు ప్రేమికులు వారిపై దాడి చేశారని న్యాయస్థానం పేర్కొంది. నాలుగు రోజులుగా ఈ విషయంపై వాదనలు వింటున్నామని పేర్కొంది. అయితే, కార్యకర్తలు, ఎన్జీఓలు తమను ముందుకు సాగనివ్వడం లేదని, దీంతో కేంద్ర, రాష్ట్రాల అభిప్రాయాలను వినలేకపోతున్నామని న్యాయస్థానం విచారం వ్యక్తం చేసింది.

"న్యాయవాదులందరికీ మా అభ్యర్థన ఏమిటంటే, కేంద్ర, రాష్ట్ర అధికారులపై ఉత్తర్వులు జారీ చేయనివ్వండి. ఈ సమస్య గురించి చర్చించడానికి రాష్ట్రాలు, కేంద్రంతో మేము చర్చించాలి. ఎందుకంటే సమస్య వెయ్యి రెట్లు పెరిగింది. కాబట్టి తదుపరి కార్యచరణ కోసం ముందుకు సాగనివ్వండి" అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

**ప్రతి కుక్కను తరలించాలని మేం చెప్పలేదు!**

అంతకుముందు, వీధిలో ఉన్న ప్రతి కుక్కను తరలించాలని తాము చెప్పలేదని గతంలో ఇచ్చిన ఆదేశాలపై అత్యున్నత న్యాయస్థానం స్పందించింది. కేవలం సంస్థలు, కార్యాలయాల నుంచి మాత్రమే వాటిని తరలించమన్నామని పేర్కొంది. అదేవిధంగా జంతువుల జనన నియంత్రణకు సంబంధించిన నిబంధనలపై ప్రధానంగా దృష్టి పెట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. వీధి కుక్కల దాడుల వల్ల రేబిస్ మరణాల సంఖ్య క్రమంగా పెరగుతోందని, వాటికి స్టెరిలైజేషన్ చేయాలని కోర్టు గతేడాది నవంబర్లో ఆదేశాలు జారీ చేసింది. స్కూళ్లు, పార్కులు, హాస్పిటల్స్, రైల్వేస్టేషన్లు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో సంచరిస్తున్న శునకాలను వ్యాక్సిన్లు వేసి, ప్రత్యేక షెల్టర్లకు తరలించాలని సూచించింది. అదే విధంగా అవి లోపలికి వెళ్లకుండా కంచెలు వేయాలని పేర్కొంది. ఈ ప్రాంగణంలో కుక్కలు లేవని నిర్ధరించేందుకు క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలని ఆదేశించింది. ఏ కారణమైనా వాటిని పట్టుకున్న చోటే వదిలివేయవద్దని పేర్కొంది.

జాతీయ రహదారులపై తిరుగుతున్న పశువులను సైతం షెల్టర్లుకు తరలించాలని ఇదివరకే పేర్కొంది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, జాతీయ రహదారుల శాఖ, స్థానిక సంస్థలు హైవే గస్తీ బృందాలకు ఆదేశించింది. రోజురోజుకు పెరుగుతున్న కుక్కకాటు కేసులను నియంత్రించడం, ప్రజల భద్రత, ఆరోగ్యం తమకు అత్యంత ప్రాధాన్యమని స్పష్టం చేసింది.

# జననాయగన్‌ను అడ్డుకోవటం దుర్మార్గం

● సినిమాను అడ్డుకోవడం అంటే తమిళ సంస్కృతిపై దాడి చేసినట్టే
● కేంద్రం కావాలనే అడ్డుకుంటోందన్న రాహుల్ గాంధీ ● తమిళుల గొంతు నొక్కలేరని హెచ్చరిక
● హైకోర్టు తీర్పుపై సుప్రీంకు వెళ్లిన నిర్మాతలు



న్యూఢిల్లీ : తమిళ అగ్రనటుడు, టీవీకే అధినేత విజయ్ చివరి సినిమాగా తెరకెక్కిన 'జననాయగన్ణ విడుదల ఆగిపోవడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ స్పందించారు. 'జననాయగన్ణ సినిమాకు సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటోందన్నారు. ఈ మేరకు విజయ్ సినిమాకు ఆయన మద్దతు ప్రకటించారు. 'జననాయగన్ణను అడ్డుకోవడం అంటే తమిళ సంస్కృతి మీదే దాడి చేయడమే అని స్పష్టం చేశారు. మంగళవారం విషయంపై కేంద్ర ప్రభుత్వంపై, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. తమిళుల గొంతును ఎవరూ నొక్కలేరని హెచ్చరించారు.

"కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ తీరు సరిగా లేదు. 'జననాయగన్ణ సినిమాను అడ్డుకోవడానికి వారు ప్రయత్నిస్తున్నారు. ఇది కచ్చితంగా తమిళ సంస్కృతిపై దాడి. మిస్టర్ మోదీ, మీరు తమిళ ప్రజల గొంతును అణచివేయలేరు. మీ ప్రయత్నాలు ఎప్పటికీ ఫలించవు" అని లోక్సభలో ప్రతిపక్ష నేత – రాహుల్ గాంధీ,అన్నారు.

**అసలు వివాదం ఏంటి?**

విజయ్ హీరోగా నటించిన 'జననాయగన్ణ చిత్రం విడుదలకు సిద్ధమైంది. అయితే సెన్సార్ బోర్డు దగ్గర దీనికి బ్రేకులు పడ్డాయి. ఈ సినిమాలో కొన్ని దృశ్యాలు మతపరమైన మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని సీబీఎఫ్సీ అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో సినిమాకు సర్టిఫికెట్ జారీ ప్రక్రియను నిలిపివేసింది. ఇది విజయ్ అభిమానుల్లో, చిత్ర యూనిట్లో ఆందోళన రేకెత్తించింది.

**కోర్టుల చుట్టూ సినిమా రీల్ :** సెన్సార్ బోర్డు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ చిత్ర నిర్మాతలు న్యాయపోరాటానికి దిగారు. ఈ వ్యవహారం మలుపుల మీద మలుపులు తిరుగుతోంది. మొదట నిర్మాతలు మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ సింగిల్ జడ్జి బెంచ్ విచారణ జరిపింది. సినిమాకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. వెంటనే 'యూ/ఏ 16ం' సర్టిఫికెట్ జారీ చేయాలని సెన్సార్ బోర్డును ఆదేశించింది. అయితే, ఈ తీర్పుపై మద్రాస్ హైకోర్టు డివిజన్ బెంచ్ (ద్విసభ్య ధర్మాసనం) స్టే విధించింది. జనవరి 9, 2026న వెలువడిన ఈ ఉత్తర్వులతో సినిమా సర్టిఫికెట్ ప్రక్రియ మళ్లీ ఆగిపోయింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఆదేశాలను పక్కనపెట్టింది.

**సుప్రీం మెట్లెక్కిన నిర్మాతలు :** హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పుతో షాక్ తిన్న 'జననాయగన్ణ నిర్మాతలు ఇప్పుడు దేశ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. వారు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మద్రాస్ హైకోర్టు డివిజన్ బెంచ్ జనవరి 9న ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై స్టే విధించాలని కోరారు. అవతలి పక్షం వాదనలు వినకుండానే తక్షణమే స్టే ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును అమలు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. "మా సినిమా విడుదలకు అడ్డంకులు తొలగించండి. హైకోర్టు ఉత్తర్వుల అమలును నిలిపివేయండి" అని పిటిషన్లో పేర్కొన్నారు.

**రాజకీయ రంగు :** ఇప్పుడు ఈ వివాదంలోకి రాహుల్ గాంధీ ఎంట్రీ ఇవ్వడంతో ఇది పూర్తిగా రాజకీయ మలుపు తీసుకుంది. విజయ్ రాజకీయాల్లోకి వచ్చాక చేస్తున్న సినిమా కావడంతో కేంద్రం ఉద్దేశపూర్వకంగానే ఇబ్బంది పెడుతోందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. తమిళనాడులో విజయ్ ఫాలోయింగ్ను దృష్టిలో ఉంచుకుని రాహుల్ గాంధీ మద్దతు పలికినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. తమిళ సెంటిమెంట్ను రెచ్చగొట్టి కేంద్రంపై దాడి చేయడానికి కాంగ్రెస్ దీనిని ఒక అస్త్రంగా వాడుకుంటోందని విశ్లేషకులు అంటున్నారు.మొత్తానికి 'జననాయగన్ణ సినిమా థియేటర్ల కంటే ముందే కోర్టుల్లో, రాజకీయాల్లో పెద్ద యుద్ధమే చేస్తోంది.

సుప్రీంకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో, సినిమా ఎప్పుడు విడుదల అవుతుందోనన్న ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.



# ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోంది

**త్రివిధ దళాల సమన్వయానికి ఇది నిదర్శనం : ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది**

న్యూఢిల్లీ : పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ త్రివిధ దళాల సమన్వయానికి నిదర్శనమని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది తెలిపారు. స్పష్టమైన రాజకీయ ఆదేశాలు, పూర్తి స్వేచ్ఛతోనే ఈ ఆపరేషన్ అమలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. మంగళవారం దిల్లీలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతూనే ఉందని స్పష్టం చేశారు.

**జాతీయ స్థాయిలో సహకారం :** 'ఆపరేషన్ సిందూర్ సమయంలో చర్యలు తీసుకోవడానికి లేదా ప్రతిస్పందించడానికి సాయుధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఉంది. భవిష్యత్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు ఎదురైనా వాటిని సమర్థవంతంగా ప్రతిస్పందిస్తాయి. ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోంది. ఈ ఆపరేషన్లో కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు , ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు, పౌర సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వాలు, అలాగే హోం మంత్రిత్వ శాఖ, రైల్వేలు తదితర శాఖలు కీలక పాత్ర పోషించాయి' అని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది ప్రశంసించారు.

**వ్యూహాత్మక అంచనాల్లో మార్పు :** పహల్గాం ఉగ్రదాడి అనంతరం, అత్యున్నత స్థాయిలో తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలనే నిర్ణయం తీసుకున్నట్లు ఆర్మీ చీఫ్ తెలిపారు. మే 7న కేవలం 22 నిమిషాల్లో ప్రారంభమైన ఆపరేషన్, మే 10 వరకు 88 గంటల పాటు సాగిందని వివరించారు. 'ఈ ఆపరేషన్ ద్వారా ఉగ్రవాద మౌలిక సదుపాయాలను ధ్వంసం చేయడం, లోతైన లక్ష్యాలపై దాడులు, శత్రు దేశాల అణు బెదిరింపుల ప్రచారాన్ని ఖండించడం వంటి కీలక విజయాలు సాధించాం. మొత్తం 9 లక్ష్యాల్లో ఏడింటిని భారత సైన్యం పూర్తిగా ధ్వంసం చేసింది. అనంతరం పాకిస్థాన్ నుంచి వచ్చిన చర్యలకు సమతుల్యమైన ప్రతిస్పందన ఇవ్వడంలో సైన్యం కీలక పాత్ర పోషించింది ' అని జనరల్ ద్వివేది తెలిపారు. 2025లో 31 మంది ఉగ్రవాదులను నిర్మూలించినట్లు ఉపేంద్ర ద్వివేది తెలిపారు. వారిలో 65శాతం మంది పాకిస్థాన్కు చెందినవారని అన్నారు. వీరిలో పహల్గాం దాడికి పాల్పడిన ముగ్గురు నిందితులు ఆపరేషన్ మహాదేవ్లో చంపేసినట్లు చెప్పారు.ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న సాయుధ ఘర్షణల్లో గణనీయమైన పెరుగుదల కనిపించిందని ద్వివేది పేర్కొన్నారు. సిద్ధంగా ఉన్న దేశాలే విజయం సాధిస్తాయి అనే వాస్తవాన్ని ఈ పరిస్థితులు గుర్తు చేస్తున్నాయని అన్నారు. భద్రతా సవాళ్లను ఎదుర్కోవడంలో భారత్ సైనిక సంసిద్ధతను ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రపంచానికి చాటిందని పేర్కొన్నారు. ఇక 'జాయింట్నెస్, ఆత్మనిర్భరత, ఇన్నోవేషన్ణ ఆధారంగా చేపట్టిన సంస్కరణ వల్ల 2025లో భారత్ సైన్యం గణనీయమైన పురోగతి సాధించిందని తెలిపారు.

**'జమ్మూలో పరిస్థితులు మెరుగుపడుతున్నాయ్ణ :** ఇక జమ్మూకశ్మీర్లో పరిస్థితులు మెరుగుపడుతున్నాయని చెప్పేందుకు పలు ఉదాహరణలు ఉన్నాయని జనరల్ ద్వివేది తెలిపారు. బలమైన అభివృద్ధి పనులు, పర్యాటక పునరుద్ధరణ, శాంతియుతమైన శ్రీ అమర్నాథ్ యాత్ర నిదర్శనాలని అన్నారు. ఈ ఏడాది యాత్రలో 4 లక్షల మందికిపైగా భక్తులు పాల్గొన్నారుని, ఇది గత ఐదేళ్ల సగటు కంటే ఎక్కువ అని చెప్పారు. జమ్మూకశ్మీర్లో ఉగ్రవాదం నుంచి పర్యాటకానికి మార్పు క్రమంగా రూపుదిద్దుకుంటోందని అన్నారు. అలాగే ఈశాన్య సరిహద్దులో పరిస్థితులు స్థిరంగానే ఉన్నాయని తెలిపారు. అయితే అప్రమత్తంగా ఉండటం కీలకమని అన్నారు. చైనా సరిహద్దులోని భారత మోహరింపులు బలంగా ఉన్నాయని చెప్పారు. అలాగే జమ్మూకశ్మీర్లో పరిస్థితులు సున్నితంగా ఉన్నా, ప్రస్తుతం అవి నియంత్రణలోనే ఉన్నాయన్నారు. మయన్మార్లో నెలకొన్న అస్థిర పరిస్థితుల నేపథ్యంలో,అసోం రైఫిల్స్, భారత సైన్యం, కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కలిసి బలమైన భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశాయని ఆర్మీ చీఫ్ తెలిపారు. ఈ చర్యలతో ఈశాన్య రాష్ట్రాలపై పరిణామాల ప్రభావం పడకుండా అడ్డుకుంటున్నామని చెప్పారు. మయన్మార్లో ఎన్నికల రెండో దశ విజయవంతంగా ముగిసిన తర్వాత పరస్పర సహకారం మరింత బలోపేతమవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# అందరికీ వికాసం బ్రిక్స్ లక్ష్యం

● బ్రిక్స్ సారథిగా ప్రపంచ సంక్షేమం దిశగా అడుగులు ● బ్రిక్స్ - 2026' లోగో, అధికారిక వెబ్ సైట్లను ప్రారంభించిన విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్




న్యూఢిల్లీ : ఈ ఏడాది బ్రిక్స్ కూటమి సారథిగా ప్రపంచ సంక్షేమానికి తొలి ప్రాధాన్యం ఇస్తామని భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ వెల్లడించారు. కూటమిలోని అన్ని దేశాలను కలుపుకొని ప్రపంచ సంక్షేమానికి ప్రభావవంతంగా కృషి చేస్తామన్నారు. 2026 సంవత్సరం నాటికి బ్రిక్స్ కూటమి ఏర్పాటై 20 ఏళ్లు గడిచాయని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యవధిలో ప్రపంచ ప్రధాన మార్కెట్లు, వికసిత ఆర్థిక వ్యవస్థల మధ్య సహకార భావనను పెంపొందించే వేదికగా బ్రిక్స్ నిలిచిందన్నారు. మంగళవారం 'బ్రిక్స్ – 2026' లోగో, అధికారిక వెబ్సైట్లను జై శంకర్ ప్రారంభించారు. 'అందరికీ వికాసం' అనే లక్ష్యంతో ఈసారి బ్రిక్స్ సదస్సు జరుగుతుందన్నారు. గత రెండు దశాబ్దాల వ్యవధిలో బ్రిక్స్ కూటమి అజెండా, సభ్యత్వాలు గణనీయంగా పెరిగాయని ఆయన గుర్తు చేశారు. మారుతున్న అంతర్జాతీయ పరిస్థితులకు అనుగుణంగా స్పందిస్తూ, ప్రజా కేంద్రక వికాసంపై ఫోకస్ చేస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. బ్రిక్స్ కూటమిలోని దేశాలు ఆచరణాత్మక సహకార భావనతో సంప్రదింపులు జరుపుతూ పురోగమిస్తున్నాయన్నారు.

**లక్ష్యాన్ని ప్రతిబింబించేలా లోగో, వెబ్సైట్ :** "బలమైన, వైవిధ్య, సహకారాత్మక, సుస్థిరమైన బ్రిక్స్ కూటమిని సాకారం చేసేందుకు మేం ప్రయత్నిస్తాం. సమతూకంగా, ఐక్యతా భావనతో ఉమ్మడి సవాళ్లను ఎదుర్కొనేలా కూటమి దేశాలను సమాయత్తం చేస్తాం. ఇప్పుడు మేం విడుదల చేసిన బ్రిక్స్ లోగో ఈ లక్ష్యాలను అద్దం పట్టేలా ఉంది. సంప్రదాయకత, ఆధునికతలను మేళవిస్తూ బ్రిక్స్ లోగోను రూపొందించాం. అందులోని కమలం రేకులు బ్రిక్స్ కూటమిలోని అన్ని దేశాలను ప్రతిబింబిస్తాయి. ఐకమత్యం, వైవిధ్యం, ఉమ్మడి లక్ష్యం అనే భావనలను ఈ లోగో అద్దంపడుతోంది. లోగో మధ్యనున్న 'నమస్తే' చిహ్నం అనేది గౌరవభావన, సహకార భావనకు ప్రతీక. బ్రిక్స్ ఇండియా వెబ్సైట్లో ఈ ఏడాది జరగబోయే సదస్సు, సమావేశాలు, కార్యక్రమాల వివరాలన్నీ ఉంటాయి. ఈ ఈవెంట్స్ ద్వారా సాధించే లక్ష్యాలపైనా అప్డేట్స్ ఇస్తాం. పూర్తి పారదర్శకంగా ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందుబాటులో ఉంచుతాం. దీని ద్వారా సకాలంలో సకల సమాచారాన్ని చేరవేస్తాం" అని ఎస్ జైశంకర్ పేర్కొన్నారు.

**అంతర్జాతీయ అనిశ్చితిలో ప్రపంచ దేశాలు :** "ప్రస్తుతం అంతర్జాతీయ వాతావరణంలో అనిశ్చితి ఉంది. ఎన్నో చిక్కుముడులు, సవాళ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. చాలా దేశాల నడుమ అస్థిర పరిస్థితులు నెలకొన్నాయి. ఆర్థిక సంక్షోభాలూ కనిపిస్తున్నాయి. ఇక ఇదే సమయంలో విప్లవాత్మక సాంకేతిక మార్పులు జరుగుతున్నాయి. ఈ అన్ని పరిణామాల ప్రభావం ప్రపంచ దేశాలపై పడుతోంది. ఈ నేపథ్యంలో ప్రపంచంలో కీలకమైన కూటమిగా బ్రిక్స్ ప్రాధాన్యం, బాధ్యత పెరుగుతున్నాయి. మేం సంప్రదింపులను, సహకారాన్ని, ఆచరణాత్మక స్పందనను ప్రోత్సహిస్తాం. ఇక ఇదే సమయంలో దేశాల వికాసం, జాతీయ ప్రయోజనాలపైనా ఫోకస్ పెడతాం" అని ఎస్ జైశంకర్ తెలిపారు.

**జీడీపీలో 40 శాతం :** 2026లో 20వ బ్రిక్స్ సదస్సు ఛైర్మన్గా భారత్.. ప్రపంచ సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్లడంపై దృష్టి సారించిందని విదేశాంగ మంత్రి జైశంకర్ తెలిపారు. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలతో ఏర్పడిందే బ్రిక్స్. ఈ గ్రూప్ ప్రపంచ జనాభాలో దాదాపు 49.5 శాతం, ప్రపంచ జీడీపీలో దాదాపు 40 శాతం, ప్రపంచ వాణిజ్యంలో దాదాపు 26 శాతం కలిగి పదకొండు సభ్య దేశాలను ఒకచోట చేర్చింది. బ్రెజిల్, రష్యా, భారత్, చైనా వ్యక్తిగతంగా, సమిష్టిగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అధిక వాటాను ఆక్రమించాయి.

**2010లో బ్రిక్స్ ఏర్పాటు :** గోల్డ్మన్ సాచ్స్ 2001లో తన గ్లోబల్ ఎకనామిక్స్ పేపర్ "ది వరల్డ్ నీడ్స్ బెటర్ ఎకనామిక్ బ్రిక్సులో బ్రిక్ అనే పదాన్ని తొలిసారిగా వాడింది. 2006లో సెయింట్ పీటర్స్బర్గ్లో జరిగిన +8 ఔట్రీచ్ సమ్మిట్ సందర్భంగా రష్యా, భారత్, చైనా అధినేతల సమావేశం తర్వాత ఈ గ్రూప్ అధికారికంగా ఏర్పడింది. ఆ ఏడాది చివర్లో న్యూయార్క్లో జరిగిన యుఎన్ జనరల్ అసెంబ్లీ సందర్భంగా బ్రిక్ దేశాల విదేశాంగ మంత్రుల మొదటి సమావేశంలో జరిగింది. తొలి బ్రిక్ సమ్మిట్ 2009లో రష్యాలోని ఎకాటెరిన్బర్గ్లో జరిగింది. 2011లో సాన్యాలో జరిగిన 3వ బ్రిక్స్ సమ్మిట్లో దక్షిణాఫ్రికా చేరడంతో బ్రిక్ ని బ్రిక్స్ గా మార్చారు.

**భారత్లో సదస్సు :** 2024లో ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, యూఏఈ పూర్తి సభ్య



దేశాలుగా చేరాయి. జనవరి 2025లో ఇండోనేషియా సభ్య దేశంగా చేరగా, బెలారస్, బొలీవియా, కజకిస్తాన్, క్యూబా, మలేషియా, నైజీరియా, థయిలాండ్, ఉగాండా, ఉజ్బెకిస్తాన్లను బ్రిక్స్ లో భాగస్వామి దేశాలుగా చేరాయి. బ్రిక్స్ వాణిజ్యం, పెట్టుబడి, సాంకేతికత, స్థిరమైన అభివృద్ధిలో డైనమిక్ ఫోరమ్గా ఎదిగింది. 2026లో భారత్ బ్రిక్స్కు నాయకత్వం వహిస్తుంది.

**ప్రపంచ ప్రభావశీల శక్తిగా బ్రిక్స్ :** ఈ ఏడాది జనవరి 1 నుంచి బ్రిక్స్ కూటమి సారథిగా భారత్ వ్యవహరిస్తోంది. 2026 ఆగస్టు లేదా సెప్టెంబరులో భారత్ వేదికగా ఈ కూటమి సదస్సు జరిగే అవకాశాలు ఉన్నాయి. 2006లో భారత్, బ్రెజిల్, రష్యా, చైనా, దక్షిణాఫ్రికా కలిసి బ్రిక్స్ను ఏర్పాటు చేశాయి. తర్వాత సౌదీ అరేబియా, ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, యూఏఈ, ఇండోనేషియా ఇందులో శాశ్వత సభ్యులుగా చేరాయి. 'అందరికీ వికాసం' అనే లక్ష్యంతో ఈసారి బ్రిక్స్ సదస్సు జరుగుతుందన్నారు.ఆ ఏడాది చివర్లో న్యూయార్క్లో జరిగిన యుఎన్ జనరల్ అసెంబ్లీ సందర్భంగా బ్రిక్ దేశాల విదేశాంగ మంత్రుల మొదటి సమావేశంలో జరిగింది. తొలి బ్రిక్ సమ్మిట్ 2009లో రష్యాలోని ఎకాటెరిన్బర్గ్లో జరిగింది. 2011లో సాన్యాలో జరిగిన 3వ బ్రిక్స్ సమ్మిట్లో దక్షిణాఫ్రికా చేరడంతో బ్రిక్ ని బ్రిక్స్ గా మార్చారు. గత రెండు దశాబ్దాల వ్యవధిలో బ్రిక్స్ కూటమి అజెండా, సభ్యత్వాలు గణనీయంగా పెరిగాయని ఆయన గుర్తు చేశారు. మారుతున్న అంతర్జాతీయ పరిస్థితులకు అనుగుణంగా స్పందిస్తూ, ప్రజా కేంద్రక వికాసంపై ఫోకస్ చేస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. మేం సంప్రదింపులను, సహకారాన్ని, ఆచరణాత్మక స్పందనను ప్రోత్సహిస్తాం. ఇక ఇదే సమయంలో దేశాల వికాసం, జాతీయ ప్రయోజనాలపైనా ఫోకస్ పెడతాం" అని ఎస్ జైశంకర్ తెలిపారు.

బ్రిక్స్ కూటమిలోని దేశాలు ఆచరణాత్మక సహకారప్రపంచ జనాభాలో 49.5 శాతం ఈ 11 దేశాల్లోనే ఉంది.ఈ అన్ని పరిణామాల ప్రభావం ప్రపంచ దేశాలపై పడుతోంది. ఈ నేపథ్యంలో ప్రపంచంలో కీలకమైన కూటమిగా బ్రిక్స్ ప్రాధాన్యం, బాధ్యత పెరుగుతున్నాయి. ప్రపంచ వార్షిక జీడీపీలో 40 శాతం ఈ దేశాల నుంచే వస్తుంటుంది. ప్రపంచంలో ఏటా జరిగే వాణిజ్యంలో 26 శాతం ఈ దేశాల ద్వారానే జరుగుతుంటుంది. అమెరికాకు చెందిన ప్రఖ్యాత ఇన్వెస్ట్మెంట్ బ్యాంక్ 'గోల్డ్మన్ సచ్ణ 2001లో ఒక అంతర్జాతీయ ఆర్థిక నివేదికను విడుదల చేసింది. అందులో తొలిసారిగా 'బ్రిక్ణ అనే పదాన్ని ప్రస్తావించింది. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకమని విశ్లేషించింది.




## భారత భూభాగంలో చైనా కవ్వింపులు

● పాకిస్థాన్‌తో అడ్డగోలు ఒప్పందం
● తీవ్రంగా ఖండించిన భారత్



న్యూఢిల్లీ: డ్రాగన్ దేశం మరోసారి భారతదేశంతో కయ్యానికి దిగుతున్నట్లుగా కనిపిస్తోంది. ఇప్పుడిప్పుడే రెండు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడుతున్నాయన్న తరుణంలో మళ్లీ కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. షక్సామ్ వ్యాలీ సరిహద్దు వివాదంతో భారత దేశాన్ని రెచ్చగొడుతోంది. చైనా చర్యలను భారత్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.జమ్మూ కాశ్మీర్లోని షాక్సామ్ లోయ ఉంది. ఇది భారతదేశ భూభాగం. ఇది ఎన్నో ఏళ్ల నుంచి వివాదాస్పదంగా ఉంది. చైనాలోని జిన్జియాంగ్ ప్రావిన్స్ సరిహద్దులో ఉన్న ఒక సున్నితమైన ప్రదేశం. ఎత్తైన ఎత్తులో షాక్సామ్ లోయగా ఉంది. వివాదాస్పద సియాచిన్/అక్సాయ్ చిన్ ప్రాంతానికి దగ్గరగా ఉంది. అయితే ఈ లోయ పూర్తిగా ప్రస్తుతం భారత భూభాగంలోనే ఉంది. తాజాగా పాకిస్థాన్ అక్రమంగా ఆక్రమించిన ప్రాంతాల నుంచి షాక్సామ్ లోయలో 5,180 చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని చైనాకు చట్టవిరుద్ధంగా దాయాది దేశం అప్పగించింది. రెండు దేశాలు కూడా సరిహద్దు ఒప్పందంపై సంతకం చేశాయని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో తాజాగా పేర్కొన్నారు. ఈ పరిణామంపై భారతదేశం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ భూభాగంపై భారతదేశానికి మాత్రమే హక్కు ఉందని స్పష్టం చేసింది. ఈ చర్య చట్టవిరుద్ధమని ఖండించింది.బీజింగ్లో జరిగిన మీడియా సమావేశంలో భారతదేశం లేవనెత్తిన అభ్యంతరాలపై చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో మాట్లాడుతూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసింది. ఆ భూభాగం.. చైనా భూభాగంలో భాగంగా ఉందని.. చైనా తన సొంత భూభాగంలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టు నిర్మిస్తోందని తెలిపింది. ఇస్లామాబాద్తో చేసుకున్న ఒప్పందం సరైందిగానే అభిప్రాయపడింది. 1960 నుంచి కూడా రెండు దేశాలు సరిహద్దును నిర్ణయించిందని తెలిపింది. సార్వభౌమ దేశాలుగా పాకిస్థాన్–చైనా హక్కులుగా వ్యాఖ్యానించారు.

**భారత్ ఖండన:** షక్సామ్ లోయలో చైనా చేస్తున్న మౌలిక సదుపాయాల పనులను భారతదేశం శుక్రవారం ఖండించింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ.. "షక్సామ్ లోయ భారత భూభాగం. 1963లో సంతకం చేయబడిన చైనా–పాకిస్థాన్ 'సరిహద్దు ఒప్పందం' అని పిలవబడే దానిని మేము ఎప్పుడూ గుర్తించలేదు. ఆ ఒప్పందం చట్టవిరుద్ధం. ఆ ఒప్పందం చెల్లదని మేము నిరంతరం వాదిస్తున్నాము." అని పేర్కొన్నారు. భారత భూభాగం గుండా వెళ్లే చైనా–పాకిస్థాన్ ఆర్థిక కారిడార్ను గుర్తించడం లేదని తెలిపారు. జమ్మూ కాశ్మీర్, లడఖ్ కేంద్రపాలిత ప్రాంతాలు భారతదేశంలో అంతర్భాగమని స్పష్టం చేశారు. మా ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకునే హక్కు మాకు ఉందని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు.

## శక్స్‌గావ్ లోయ మాదే

● అక్కడ మౌలిక సదుపాయాల హక్కు మాకుంది
● మరోసారి శక్స్‌గావ్ లోయపై చైనా కీలక వ్యాఖ్యలు
● చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్



న్యూఢిల్లీ : జమ్ముకశ్మీర్లోని వ్యూహాత్మక ప్రాంతమైన శక్సావ్ లోయపై చైనా మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. శక్సావ్ లోయ భూభాగం చైనాకు చెందినదని పేర్కొంది. తమ సొంత భూభాగంలో మౌలిక సదుపాయాల నిర్మాణాలు చేపట్టే హక్కు చైనాకు ఉందని వెల్లడించింది. కాగా, పాక్ ఆక్రమిత కశ్మీర్లోని శక్సావ్ లోయలో చైనా–పాకిస్థాన్ ఆర్థిక కారిడార్ ద్వారా జరుగుతున్న మౌలిక సదుపాయాల నిర్మాణాలు చట్టవిరుద్ధం, చెల్లనిదిగా భారత్ ఇప్పటికే స్పష్టం చేసింది. వాటిని తాము గుర్తించలేదని పేర్కొంది. శక్సావ్ లోయ ప్రాంతం భారత్తో విడదీయలేని భాగమని పేర్కొంది. ఈ నేపథ్యంలో డ్రాగన్ తాజాగా చేసిన వ్యాఖ్యలపై ప్రాధాన్యం సంతరించుకుంది."శక్సావ్ లోయ ఉన్న భూభాగం చైనాకు చెందినది. తమ సొంత భూభాగంలో మౌలిక సదుపాయల నిర్మాణం చేసుకునే హక్కు చైనాకు ఉంటుంది. చైనా, పాకిస్థాన్ 1960వ దశకంలో ఒక సరిహద్దు ఒప్పందంపై సంతకాలు చేశాయి. రెండు దేశాల మధ్య సరిహద్దులను గుర్తించాయి. ఈ పరిష్కారం రెండు సార్వభౌమ దేశాల హక్కులకు సంబంధించినది. చైనా–పాకిస్థాన్ ఆర్థిక కారిడార్ అనేది స్థానిక ఆర్థిక, సామాజిక అభివృద్ధిని ప్రోత్సహించడానికి, ప్రజల జీవనోపాధిని మెరుగుపరచడానికి ఉద్దేశించిన ఒక ఆర్థిక సహకార ప్రాజెక్ట్. చైనా, పాక్ మధ్య సరిహద్దు ఒప్పందం, సీపీఈసీ కశ్మీర్ సమస్యపై చైనా వైఖరిని ప్రభావితం చేయవు. ఈ విషయంలో చైనా వైఖరి మారలేదు" అని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ స్పష్టం చేశారు.

**చైనా చర్యలను ఖండించిన భారత్ :** శక్సావ్ లోయకు ఉత్తరాన పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా (గ్రా=జ)లోని జిన్ జియాంగ్ ప్రావిన్స్, దక్షిణాన, పశ్చిమాన పాక్ ఆక్రమిత కశ్మీర్ (గ్రాజీఖ)లోని ఉత్తర ప్రాంతాలు, తూర్పున సియాచిన్ హిమానీనద ప్రాంతం సరిహద్దులుగా ఉన్నాయి. అయితే ఈ ప్రాంతంలో చైనా చేపడుతున్న మౌలిక సదుపాయాల ప్రాజెక్టులుపై భారత్ ఇటీవల అసహనం వ్యక్తం చేసింది. శక్సావ్ లోయలో చైనా–పాకిస్థాన్ ఆర్థిక కారిడార్ ద్వారా జరుగుతున్న మౌలిక సదుపాయాల నిర్మాణాలను చట్టవిరుద్ధం, చెల్లనివిగా అభివర్ణించింది. శక్సావ్ లోయ ప్రాంతం భారత్లో అంతర్భాగమని పేర్కొంది. ఈ మేరకు జనవరి 9న భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వారాంతపు పత్రికా సమావేశంలో వ్యాఖ్యానించారు.

**'ఆ ఒప్పందాన్ని భారత్ గుర్తించలేదు' :** శక్సావ్ లోయ అంశంపై 1963లో పాక్, చైనా చేసుకున్న ఒప్పందాన్ని భారత్ ఇప్పటి వరకు అధికారికంగా గుర్తించలేదని రణధీర్ జైస్వాల్ తెలిపారు. "శక్సావ్ లోయ భారత్ భూభాగంలో ఉంది. ఈ లోయ గురించి 1963లో జరిగిన చైనా–పాకిస్థాన్ సరిహద్దు ఒప్పందాన్ని భారత్ ఎప్పుడూ గుర్తించలేదు. ఆ ఒప్పందం చట్టవిరుద్ధం. చెల్లుబాటు కానిదని చెబుతూనే ఉన్నాం. పాకిస్థాన్ బలవంతంగా, చట్టవిరుద్ధంగా ఆక్రమించుకున్న భారత భూభాగంలోని శక్సావ్ లోయ గుండా ఉన్న చైనా–పాకిస్థాన్ ఆర్థిక కారిడార్ను మేం గుర్తించం" అని రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు.మా దేశ ప్రయోజనాలను కాపాడుకునే హక్కు మాకుంది : ఎంఈఏ ప్రతినిధి జైస్వాల్ జమ్ముకశ్మీర్, లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతాలు పూర్తిగా భారతదేశంలో అంతర్భాగాలని రణధీర్ జైస్వాల్ తెలిపారు. అలాగే అవి దేశంతో విడదీయలేని భాగాలని పేర్కొన్నారు.ఇప్పుడిప్పుడే భారత్, చైనా మధ్య సరిహద్దుల్లో ఉద్రిక్తతలు తగ్గుతున్నాయి. ఈ క్రమంలో శక్సావ్ వ్యాలీ అంశం మరోసారి ఇరుదేశాల మధ్య తీవ్ర దుమారం రేపుతోంది. ఆ ప్రాంతం తమదేనని డ్రాగన్ వాదిస్తోంది. తమ దేశంలో భూభాగమని భారత్ చెబుతోంది. ఈ క్రమంలో ఈ అంశం వివాస్పదమవుతోంది. ఈ విషయాన్ని చైనా, పాకిస్థాన్ అధికారులకు ఇప్పటికే చాలాసార్లు స్పష్టంగా తెలియజేశామని వెల్లడించారు. శక్సావ్ లోయలో వాస్తవ పరిస్థితిని మార్చడానికి చైనా చేస్తున్న ప్రయత్నాలపై తాము నిరంతరం నిరసన తెలియజేస్తున్నామని స్పష్టం చేశారు. తమ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకునే హక్కు భారత్కు ఉందని వెల్లడించారు. ఇప్పుడిప్పుడే భారత్, చైనా మధ్య సరిహద్దుల్లో ఉద్రిక్తతలు తగ్గుతున్నాయి. ఈ క్రమంలో శక్సావ్ వ్యాలీ అంశం మరోసారి ఇరుదేశాల మధ్య తీవ్ర దుమారం రేపుతోంది. ఆ ప్రాంతం తమదేనని డ్రాగన్ వాదిస్తోంది.




# ఇది మోసం కాదా..?

● హామీ ఇచ్చి..చట్టం చేసి అమలు చేయకుండా..దాట వేయడమెందుకు ● స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు పెంచినట్టు నటించారా..పెంచారా ● డ్రామాలు వద్దు..పెంచిన రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలి ● రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ ● సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచకుండా మున్సిపల్, ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలు నిర్వహిస్తే సహించేది లేదని యుద్ధమే జరుగుతుందని రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, బీసీ జేఏసీ చైర్మన్ ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. ఈ మేరకు ముఖ్యమంత్రికి లేఖ రాశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల అంశాన్ని ప్రస్తావనకు తీసుకురాకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ సమావేశాల్లోనే బీసీ రిజర్వేషన్ల అమలుపై చర్చించి, భవిష్యత్ కార్యాచరణపై స్పష్టమైన నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. కనీసం చర్చ కూడా చేయలేదు. ప్రతిపక్షం చర్చకు తీసుకు రాకపోవడం దారుణం. గ్రామపంచాయతీ ఎన్నికలు పార్టీ ప్రతిపదికగా కాకుండా స్వతంత్రంగా జరుగుతాయని ఉదారంగా యున్నారు. కానీ ఇప్పుడు ఎట్టి పరిస్థితులలో 42 శాతం కు పెంచే వరకు వదిలిపెట్టి ఉండదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా 42 శాతం కు పెంచిన తర్వాతనే ఎన్నికలకు వెళతామని కొన్ని వందలసార్లు ప్రకటించి మోసం చేసి ఎన్నికలకు వెళ్లారు. బీసీలకు అన్యాయం చేశారు. 42 శాతం ప్రకటించి మరలా దానిని 22 శాతం తగ్గించి ఆచరణలో 17శాతం తగ్గించి అక్రమాలకు పాల్పడ్డారు. ఇది చాల దుర్మార్గం. ప్రభుత్వ ఎంత తగ్గించి -- అన్యాయం చేయాలనీ చూస్తుంటే బి.సి.లు తిరగబడి మొత్తం సీట్లులో 51శాతం సర్పంచ్ పదవులు బి.సి.లు స్వాదీనం చేస్తున్నారు.స్థానిక సంస్థల రిజర్వేషన్లు విషయంలో మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా బీసీలకు వ్యతిరేకంగా తీర్పులు వచ్చాయి. కానీ ఆ రాష్ట్రాలలో బీసీలు తిరగబడలేదు. కానీ మన రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల రక్షణ కోసం రాష్ట్ర బంద్ జరపడం గర్వించదగిందని అన్నారు. ఇది మన రాష్ట్రంలోని బీసీల చైతన్యానికి ప్రతీక అన్నారు. ముఖ్యమంత్రి ఇప్పటికి ఢిల్లీకి 64 సార్లు వెళ్లారు. ఒక్కసారి కూడా బీసీల గురించి ప్రధానమంత్రికి కలవలేదు. కనీసం అఖిలపక్షాన్ని కూడా ఢిల్లీకి తీసుకు వెళ్లలేదు. కేసు బలంగా యుంది రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా – న్యాయబద్ధంగా జీవో 9 యుంది. కాబట్టి పెంచిన రిజర్వేషన్ల కేసు గెలుస్తుంది. చివరిదాకా పోరాడాలి. గెలవని పక్షంలో రాజ్యాంగ సవరణ కోసం పోరాడాలి. సర్పంచ్ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆర్. కృష్ణయ్య గుర్తు చేశారు. కేంద్ర నిధులు, హైకోర్టు తీర్పుల మేరకు గ్రామ పంచాయతీ ఎన్నికలు మాత్రమే నిర్వహిస్తామని, 42 శాతం బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలు జరిపిస్తామని సీఎం అప్పట్లో చెప్పారని తెలిపారు. ఇప్పుడు మాట మార్చి మున్సిపల్ ఎన్నికలకు సన్నాహాలు చేయడం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు.సర్పంచ్ ఎన్నికలు ఏ ఒక్క పార్టీకి పూర్తిగా అనుకూలంగా రాలేదని, బీసీల రాజకీయ చైతన్యంతో జనరల్ స్థానాల్లోనూ 52 శాతం బీసీ సర్పంచులు విజయం సాధించి తెలంగాణలో బీసీల రాజకీయ శకానికి నాంది పలికారని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు అఖిలపక్ష సమావేశం నిర్వహించి, ఢిల్లీకి అఖిల పక్షాన్ని తీసుకొని పోవడానికి రాజకీయ కార్యాచరణను ప్రకటించాలని సూచించారు. ఈసారి కోర్టుల్లో కేసులు వాదించేందుకు సీనియర్, జాతీయ స్థాయి గుర్తింపు ఉన్న ప్రముఖ న్యాయవాదులను నియమించాలని, హైకోర్టులో దాఖలైన 62 కేసులపై సమగ్రంగా చర్చించాలని కోరారు. తమ కేసు రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా జీఓ నెం.9 ఆధారంగా ఉందని ధీమా వ్యక్తం చేశారు. కేసు గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయని చెప్పారు. దురదృష్టవశాత్తు బి.సి వ్యతిరేకతతో గెలవకపోతే రాజ్యాంగ సవరణ కోసం పోరాటం చేయాల్సి ఉంటుందని ప్రభుత్వానికి సూచించారు. బీసీల హక్కుల కోసం అన్ని సంఘాలు ఏకమై ఉద్యమిస్తాయని హెచ్చరించారు. అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉంటామని ప్రకటించిన రాజకీయ పార్టీలు ఇప్పుడు మాట మార్చుతున్నాయని విమర్శించారు. గల్లి నుంచి ఢిల్లీ వరకు పోరాటాలు చేశామని, ఇకముందు బీసీ జేఏసీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గెలిచిన 5,380 మంది బీసీ సర్పంచులతో జనవరి రెండో వారంలో బీసీ సర్పంచుల రాష్ట్ర ఆత్మీయ అభినందన సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

## సీపీఎస్ రద్దు, ఉద్యోగుల హెల్త్ కార్డులు అమలు చేయాలి

● ఇతర పెండింగ్ సమస్యలన్నింటిని కూడా పరిష్కరించాలి
● ప్రభుత్వానికి టీఎన్జీవో కేంద్ర సంఘం డిమాండ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ డి ఏ ప్రకటన పట్ల ముఖ్యమంత్రి కి ఉపముఖ్యమంత్రి కి సహకరించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెబుతున్నామని అయితే ఉద్యోగుల హెల్త్ కార్డులు, సీపీఎస్ రద్దు అమలు సహా ఇతర పెండింగ్ సమస్యలన్నింటిని కూడా పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి టీఎన్జీవో కేంద్ర సంఘం డిమాండ్ చేసింది. డీఏ విడుదల ప్రకటన కోసం సంహరించిన ప్రభుత్వ పెద్దలు అందరికీ 15 లక్షల ఉద్యోగ కుటుంబాల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామని, ఇది ఏ ఒక్క ఉద్యోగ సంఘం కృషి వల్ల సాధ్యం కాలేదని, మొత్తం జేఏసీ భాగస్వామ్య సంఘాల ఉమ్మడి ప్రయత్నం వల్ల మాత్రమే సాధ్యమైందని టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్ మంగళవారం టీఎన్జీవో కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో తెలిపారు. వీటితో పాటు అలాగే మిగతా సమస్యలు ప్రభుత్వం పరిస్కరిస్తుందన్న నమ్మకంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ముఖ్యంగా ఎంతోకాలంగా ఉద్యోగులు పెన్షనర్లు ఎదురుచూస్తున్న కరువువ భత్యం డి ఏ (3.64%) ను విడుదల చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టు విక్రమార్క కి మంత్రిమండలి సభ్యులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణకు తెలంగాణ ఎన్జీవోల కేంద్ర సంఘం పక్షాన ధన్యవాదములు తెలియజేస్తున్నామన్నారు. ఉద్యోగుల హక్కుల సాధనలో అలుపెరగకుండా పనిచేస్తూ అంచలంచెలుగా సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకెళ్తున్నామని త్వరలోనే మరో సారి సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ఉద్యోగుల పెండింగ్ సమస్యలన్నింటిని పరిష్కరించాలని కోరుతామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, కోశాధికారి ముత్యాల సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 'కాల్ ఫర్ బ్లడ్ వెబ్ యాప్ ప్రారంభించిన డీజీపీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రక్తం అవసరమైన వారికి తక్షణమే దాతలను అందుబాటులోకి తెచ్చే ఉద్దేశంతో రూపొందించిన 'కాల్ ఫర్ బ్లడ్ ఫౌండేషన్ల వెబ్ అప్లికేషన్‌ను డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి మంగళవారం నాడు ప్రారంభించారు. రక్తదాతలు – పేషెంట్ల మధ్య వేగంగా సమాచారం అందేలా ఈ వెబ్ యాప్‌ను రూపొందించారు.రక్తదాతల వివరాలు గోప్యంగా ఉండే విధంగా,ఆధునిక సాంకే తికతతో ఈ యాప్‌ను అభివృద్ధి చేశారు.ఈ వెబ్ అప్లికేషన్‌లో రక్తదాతల వ్యక్తిగత వివ రాలకు పూర్తి భద్రత కల్పించే విధానం, రక్తదానం చేసిన తరువాత నిర్దిష్ట కాలం వం^కు వారి వివరాలు కనిపించకుండా ఉంచే సదుపాయం, అలాగే అత్యవసర పరిస్థితు ల్లో త్వరగా దాతను గుర్తించే వ్యవస్థ వంటి ప్రత్యేక ఫీచర్లను పొందుపరిచారు.'కాల్ ఫర్ బ్లడ్ ఫౌండేషన్ల ఆధ్వర్యంలో రూపొందించిన ఈ వెబ్ యాప్ ద్వారా రక్తదానం ప్రక్రియను మరింత సులభతరం చేసి, అవసరమైన వారికి సమయానికి రక్తం అం దేలా చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకు డు చింతల సంపత్ ను డిజిపి అభినందించారు. వివరాల కోసం కాల్ ఫర్ బ్లడ్ ఫౌండేషన్ డాట్ కామ్ వెబ్ సైట్ నుండి వివరాలు తెలుసుకోవచ్చని సిహెచ్ సంపత్ అన్నారు.

# బీసీలకు 42శాతం ఇవ్వాల్సిందే

● హైకోర్టులో బలమైన వాదన వినిపించాలి ● తీర్పు వచ్చే వరకు ఎన్నికలు నిలిపివేయాలి ● బీసీల దళపతి ఆర్.కృష్ణన్న నేతృత్వంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం ● ఎన్నికల బహిష్కరణకు సిద్ధం - జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం హెచ్చరిక



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34% కాదు..42శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కులాల లెక్కలు ఉంటే.. 50%.సీలింగ్ ఎత్తివేయొచ్చు అన్న సంగతి పాలకులకు తెలియదా అని ప్రశ్నించారు. బీసీలకు 34%, ఎస్సీ, ఎస్టీలకు కలిపి 15 శాతానికి పైగా మున్సిపాలిటీల్లో రిజర్వేషన్లపై బీసీ డెడికేటెడ్ కమిషన్ ప్రభుత్వానికి నివేదిక అందించడం పై ఆయన స్పందించారు. బీసీలకు రాజ్యాంగబద్ధంగా కల్పించాల్సిన రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రదర్శించకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై హైకోర్టులో విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో, తుది తీర్పు వెలువడే వరకు మున్సిపల్, కార్పొరేషన్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను తక్షణమే నిలిపివేయాలని గుజ్జ సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ "బీసీల రిజర్వేషన్లపై పాలకులు కావాలనే మౌనం పాటిస్తున్నారు. కోర్టులో అంశం ఉండగానే ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సన్నద్ధం కావడం బీసీల హక్కులను కాలరాయడమే. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**రిజర్వేషన్లు లేకుండా ఎన్నికలు అన్యాయం**

బీసీలకు న్యాయబద్ధమైన రిజర్వేషన్లు అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని గుజ్జ సత్యం హెచ్చరించారు. "రిజర్వేషన్లు లేకుండా జరిగే ఎన్నికలు బీసీలకు తీరని అన్యాయం. ప్రభుత్వం తన తప్పు విధానాన్ని వెంటనే సవరించాలి" అని స్పష్టం చేశారు.

**ఉద్యమాలకు సిద్ధం – ఎన్నికల బహిష్కరణ**

ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని, అవసరమైతే ఎన్నికలను బహిష్కరిస్తామని ఆయన ప్రకటించారు. "బీసీలు ఏకం కావాలి. రాజకీయ పార్టీల కుట్రలను తిప్పికొట్టాలి. హక్కుల కోసం పోరాటమే మార్గం" అని పిలుపునిచ్చారు.హైకోర్టు తీర్పు వచ్చే వరకు అన్ని స్థానిక సంస్థల ఎన్నికలను నిలిపివేయాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై స్పష్టమైన హామీ ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రభుత్వానికి తుది హెచ్చరిక జారీ చేసింది. బీసీల హక్కుల పరిరక్షణ కోసం ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమని గుజ్జ సత్యం తెలిపారు. కాగా.. రాష్ట్రంలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి బీసీ రిజర్వేషన్లను ఖరారు చేస్తూ డెడికేటెడ్ కమిషన్ ప్రభుత్వానికి సోమవారం నివేదిక సమర్పించింది. మున్సిపాలిటీల వారీగా వార్డులు, ఛైర్‌పర్సన్ల స్థానాలకు బీసీ రిజర్వేషన్లను పేర్కొంది. మొత్తం 50 శాతం రిజర్వేషన్లలో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు తీసివేయగా మిగిలినవి బీసీలకు కేటాయించింది. గ్రామాలతో పోల్చితే పట్టణాల్లో ఎస్సీ, ఎస్టీ జనాభా తక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీలకు కలిపి దాదాపు 15 శాతానికిపైగా రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు సమాచారం. బీసీలకు 34 శాతానికిపైగా రిజర్వేషన్లు కల్పించాలని కమిషన్ పేర్కొన్నట్లు తెలిసింది. కమిషన్ నివేదిక ఆధారంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల వారీగా రిజర్వేషన్లను ఒకటి, రెండు రోజుల్లో ఖరారు చేసే అవకాశం ఉంది. అనంతరం తుది నివేదికను రాష్ట్ర ఎన్నికల సంఘానికి పురపాలక శాఖ అందజేస్తుంది.

# డివిజన్ విభజన సమయంలో ఆస్తులు... పోస్టులు కోల్పోనీయం

**దక్షిణ కోస్తా రైల్వే జీఎం సందీప్ మాథూర్**

గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: రాయలసీమలోని గుంతకల్లు రైల్వే డివిజన్ లో గల ఆస్తులు,పోస్టులు, వనరులు కోల్పోకుండా పరిరక్షించుకోవాల్సిన బాధ్యత గుంతకల్లు రైల్వే డివిజన్ అధికార యంత్రాంగంపై ఉందని దక్షిణ కోస్తా రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథూర్ పేర్కొన్నారు.త్వరలో కార్యరూపందాల్చనున్న దక్షిణ కోస్తా రైల్వే (సౌత్ కోస్ట్ రైల్వే)లో గుంతకల్లు డివిజన్ ఉన్న నేపథ్యంలో డివిజనల్ అధికార యంత్రాంగంతో మంగళవారం ఆయన మొట్టమొదటి సారిగా వర్చువల్ గా సమావేశం నిర్వహించారు. సమావేశంలో డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా రాయలసీమకే తలమానికమైన గుంతకల్లు డివిజన్ సమగ్ర సమాచార నివేదికను దక్షిణ కోస్తా రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథూర్, అన్ని విభాగాలకు చెందిన ప్రధానాధిపతుల బృందానికి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ (పి పి టి)ద్వారా వివరించారు.ఈసందర్భంగా జీఎం మాథూర్ మాట్లాడుతూ దక్షిణ కోస్తా రైల్వే జోన్ లో గుంతకల్లు కీలక పాత్ర పోషించనున్న నేపథ్యంలో డివిజన్ పరిధిలోని రాయచూరు-వాడి సెక్షన్ దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ డివిజన్ కు బదలాయించడంతో గుంతకల్లు రైల్వే డివిజన్ మరో మారు విభజనకు గురైంది.రాష్ట్రంలో త్వరలోనే కొత్తగా ఏర్పడనున్న కొత్త రైల్వే జోన్ ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రతిఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా మార్పు ప్రక్రియలో జోనల్, డివిజనల్ పరిధుల్లో గణనీయమైన పునర్వ్యవస్థీకరణ జరగనునందున గుంతకల్లు డివిజన్ పరిధిలోని రాయచూరు-- నల్వార్ మధ్యగల సుమారు 118 కిలోమీటర్ల సెక్షన్ దక్షిణ మధ్య రైల్వేలోని సికింద్రాబాద్ డివిజన్‌కు బదిలీ చేయడం జరుగనుంది.విభజన ప్రక్రియ సున్నితమైనదని, కీలకమైన అంశాలను దృష్టిలో ఉంచుకుని, అన్ని విభాగాల అధికారులు పునర్వ్యవస్థీకరణ సమయంలో, అనంతరం ఎదురయ్యే ప్రధానమైన ఆపరేషనల్, సాంకేతిక, పరిపాలనా అంశాలను ముందుగానే గుర్తించి, పరిశీలించి ముందుగానే తగు జాగ్రత్తలు తీసుకోవాలని, తద్వారా ఈమార్పు సజావుగా నిర్వహణ సామర్థ్యానికి భవిష్యత్తులో ఎలాంటి అవరోధాలు ఏర్పడకుండా ముందుస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.ముఖ్యంగా సమయంలో డివిజన్ పరిధి కీలకమైన బదిలీ,సరిహద్దులపై స్పష్టమైన నిర్ధారణ చేసుకోవాలన్నారు.రైల్వే ఆస్తులు,బాధ్యతల బదిలీ సమయంలో సరైన డాక్యుమెంటేషన్ సంయుక్త తనిఖీ చేసుకోవాల్సిందిగా సూచించారు.ఆస్తుల పంపకం, యాజమాన్యం రైలుమార్గం, వంతెనలు, భవనాలు,యార్డులు,సిగ్నలింగ్, ట్రాక్షన్ వ్యవస్థలు, డిపోలు,రోలింగ్ స్టాక్‌కు సంబంధించిన సౌకర్యాలు వంటి మౌలిక వసతులు. జోన్ కార్యరూపం దాల్చిన తరువాత ఆస్తుల బాధ్యతలపై స్పష్టంగా ఉండేలా అప్రమత్తంగా ఉండాలన్నారు. నిర్వహణ సంబంధిత సవాళ్లను ట్రాక్,ఆస్తులు, రైలుమార్గాల నిర్వహణ (పి.వే) డిపోలు, యంత్రాలు పరికరాలు, విద్యుత్ టి ఆర్ డి/ ఓ హెచ్ ఇ వ్యవస్థలు, పవర్ సబ్ స్టేషన్లు, డిపోలు,సబ్‌స్టేషన్లు, అనుబంధ ట్రాక్షన్ ఆస్తులులను,డివిజన్‌లో భౌగోళికంగా ఉన్నప్పటికీ మరో డివిజన్ ఆధీనంలో ఆపరేషన్ జరుగుతున్న ఆస్తుల విషయంలో సమన్వయ సమస్యలు ఉత్పన్నం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఇక కీలకమైన రైళ్ళ నిర్వహణ ఆపరేషనల్ అంశాలు కొత్తగా




పునర్వ్యవస్థీకరించిన జోనల్/డివిజనల్ సరిహద్దుల మధ్య రైళ్ల ఆపరేషన్,క్రూ మేనేజ్‌మెంట్, లాబీల పరిధి, ట్రాక్షన్ పవర్ కంట్రోల్, సిగ్నలింగ్ కంట్రోల్, అత్యవసర ప్రతిస్పందన ఏర్పాట్ల గురించి పలుసూచనలు చేశారు.రైళ్ళనిర్వహణ, మెయింటెనెన్స్ బ్లాకుల సమయంలో డివిజన్లు/జోన్ల మధ్య ఏర్పడే ఇంటర్‌ఫేస్ సమస్యలు,మానవ వనరులు, లాజిస్టిక్స్ సిబ్బంది నియామకాలు, పర్యవేక్షణ నియంత్రణ,నిత్యం అత్యవసర సేవల అప్రమత్తత,పరిధి మార్పుల వల్ల ప్రభావితమయ్యే స్టోర్లు, స్పేర్‌లు, కాంట్రాక్టులు, కొనసాగుతున్న పనులపై అన్ని బ్రాంచిలకు చెందిన అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైల్వే స్టేషన్లలోని భవనాలపైన, ఫైల్స్,నిర్మాణాలపైన, పత్రాలపై,రిజర్వేషన్,సాధరణ టిక్కెట్లపైన దక్షిణ కోస్తా రైల్వే ( సౌత్ కోస్ట్ రైల్వే ) అని స్పష్టంగా ముద్రించాలన్నారు.



# నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు!

● సస్పెండ్ చేసేందుకు కూడా వెనుకాడేదిలేదు ● రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈ-ఆఫీస్ (కాగిత రహిత) విధానంలో అధికారిక కార్యకలాపాలు నిర్వహించని వైద్యులు, అధికారులపై శాఖాపరంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ హెచ్చరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి కార్యాలయం, ఆర్జేడీ కార్యాలయాల వరకు అధికారిక ఉత్తర ప్రత్యుత్తరాలు, వైద్య, ఇతర సిబ్బంది సర్వీస్ వ్యవహారాలు, డిస్పాచింగ్, అనుమతులు, ఇతర పరిపాలనా పరమైన అంశాలపై ఈ-ఆఫీస్ విధానంలోనే కార్యకలాపాలు కొనసాగాలని స్పష్టం చేశారు. ఇందుకు భిన్నంగా జరిగే కార్యకలాపాలను అనధికారికమైనవిగా గుర్తిస్తామని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో మంగళవారం వర్చువల్ విధానంలో జరిగిన సమావేశంలో వీరపాండియన్ తేల్చిచెప్పారు. ఈ-ఆఫీసు విధానం అమలుపై జారీచేసిన ప్రభుత్వ ఆదేశాలను అనుసరించని వారిని అవసరమైతే సస్పెండ్ చేయడానికి కూడా వెనుకాడేదిలేదని వెల్లడించారు. తప్పని పరిస్థితుల్లోనే కోర్టు కేసుల వ్యవహారాలు, బ్యాంకు చెక్కుల వరకు మాత్రమే ఫిజికల్ ఫైల్స్ ఉండాలని చెప్పారు మిగిలిన అన్ని రకాల దస్త్రాలు ఈ-ఆఫీస్ ద్వారా మాత్రమే కొనసాగాలని జిల్లా అధికారులకు వీరపాండియన్ స్పష్టంచేశారు. ఈ ఆఫీస్ విధానం ఈ నెల ఏడో తేదీ నుంచి అమల్లోకి వచ్చిందని గుర్తు చేశారు.

**డిస్ట్రిక్ట్ వారీగా నోడల్ ఆఫీసర్లు** : కొత్త విధానాన్ని పర్యవేక్షించేందుకు జిల్లాల వారీగా నియమించిన రాష్ట్ర నోడల్ అధికారులు ఈ-ఆఫీస్ అమలులో అలసత్వాన్ని ప్రదర్శించే వారి గురించి తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. సాంకేతి సమస్యలు తలెత్తితే సదరు అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ కు ఈ-ఆఫీస్ విధానం అమలుపై యథస్థితిని ఎప్పటికప్పుడు తెలియచేస్తున్నామని వెల్లడించారు. ఆసుపత్రుల్లో రోగులు వివరాలు ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డుల్లోనే నమోదు కావాలని స్పష్టం చేశారు.

**నిధులను వ్యయంచేయాలి!** : జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా విడుదలైన నిధులను అవసరాలు, ప్రభుత్వ ఆదేశాలు అనుసరించి వెంటనే ఖర్చు పెట్టాలని కమిషనర్ వీరపాండియన్ తెలిపారు. లేకుంటే తదుపరి నిధులను జారీచేయడం జరగదని స్పష్టంచేశారు. అర్హులైన ఉద్యోగులు, అధికారులకు వెంటనే పదోన్నతులు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సహేతుక కారణాలు లేకుండా పదోన్నతుల నిర్వహణలో జాప్యంచేస్తే మాత్రం క్రమశిక్షణ చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నిషియన్లు, స్టాఫ్ నర్సుల ఖాళీల భర్తీకి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కమిషనర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు స్పష్టంచేశారు. ఈ నియామకాలు పూర్తికానందువల్ల సదరు పీహెచ్సీల పనితీరు వెనుబడినట్లు ఐవీఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ లో కనిపిస్తుందని కమిషనర్ తెలిపారు.

# కూటమిలు మాటలకే పరిమితం

● మహాశక్తి--ఆడబిడ్డ నిధి అమలు ఎందాక వచ్చింది? ● ప్రభుత్వాన్ని నిలదీసిన ఏపీ పీసీసీ చీఫ్ షర్మిలా రెడ్డి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో మహిళల సాధికారిత పేరుతో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు మాటలకే పరిమితమయ్యాయని కాంగ్రెస్ పార్టీ చీఫ్ షర్మిలా రెడ్డి ఆరోపించారు. రెండేళ్ల గడుస్తున్నా మహాశక్తి పథకానికి ఎలాంటి ముందడుగు పడకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి స్పష్టమైన నిదర్శనమని ఆమె ఆరోపించారు. పండుగల పేరుతో కాలయాపన చేస్తూ హామీల అమలును వాయిదా వేయడం తప్ప మహిళల అభివృద్ధిపై నిజమైన కమిట్మెంట్ ప్రభుత్వానికి కనిపించడం లేదన్నారు..పథకం అమలు కావాలంటే రాష్ట్రాన్ని అమ్మాలని ఒకరు వ్యాఖ్యానించడం, మహిళలు రెడీగా ఉండాలని మరొకరు చెప్పడం వంటి మాటలు మహిళల మనోభావాలతో ఆడుకునే ధోరణిని బయటపెడుతున్నాయని విమర్శించారు. దీపావళి, సంక్రాంతికి ఇస్తామని చెప్పి హామీలను ముందుకు నెట్టడం ద్వారా ఆడబిడ్డలతో ఆటలాడుతున్నారని అన్నారు. 'ఆడబిడ్డ నిధి' పేరుతో కోటిన్నర మంది రాష్ట్ర మహిళలకు సీఎం చంద్రబాబు నాయుడు ఘరానా మోసం చేశారని ఆరోపించారు..ఎన్నికల సమయంలో నెలకు రూ.1,500 చొప్పున ఇచ్చి ఏడాదికి రూ.18 వేల లబ్ధి అందిస్తామని హామీ ఇచ్చారని, ఆ మొత్తాన్ని రూ.15 వేల నుంచి రూ.లక్షా 50 వేల వరకు ఆదాయం పెంచేలా మార్గనిర్దేశం చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తామని చెప్పిన మాటలన్నీ ఇప్పుడు పచ్చి బూటకపు మాటలుగా మారాయని వ్యాఖ్యానించారు..సూపర్ సిక్స్ హామీల్లో ఆడబిడ్డ నిధి ప్రధాన హామీ అని, 18 నుంచి 59 ఏళ్ల మహిళలకు ఆర్థికంగా బరోసా ఇచ్చే పథకమని ప్రభుత్వం చెప్పిందని తెలిపారు.

ప్రతి ఏడాది రూ.18 వేల లబ్ధి చేకూర్చాల్సిన ఈ పథకాన్ని రెండేళ్లుగా అమలు చేయకుండా వాయిదాలు వేస్తూ పంగనామాలు పెడుతున్నారని మండిపడ్డారు. ఇలాంటి పరిస్థితుల్లో సూపర్ సిక్స్ సూపర్ హిట్ అని చెప్పుకోవడానికి కూటమి ప్రభుత్వానికి సిగ్గుండాలని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ఆడబిడ్డ నిధి పథకాన్ని ఎప్పటినుంచి అమలు చేస్తారో స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలు నచ్చినప్పుడు, ఇష్టం ఉన్నప్పుడు అమలు చేసే కార్యక్రమాలు కాదని స్పష్టం చేస్తూ, మహాశక్తి పథకాన్ని తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర మహిళల పక్షాన, కాంగ్రెస్ పార్టీ పక్షాన కూటమి ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు.

# సూర్యలంక బీచ్‌కు కొత్త కళ

● పర్యాటక కేంద్రంగా రూపాంతరం ● రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బాపట్ల జిల్లా సూర్యలంక బీచ్‌కు కొత్త కళ వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ఫలించడంతో ఈ ప్రాంతం క్రమంగా ప్రముఖ పర్యాటక కేంద్రంగా మారుతోంది. ఒకప్పుడు స్థానికులకే పరిమితమైన సూర్యలంక బీచ్ ఇప్పుడు రాష్ట్రం నలుమూలల నుంచి పర్యాటకులను ఆకర్షించే స్థాయికి ఎదుగుతోంది. మౌలిక సదుపాయాల కల్పన, శుభ్రత, భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టడంతో బీచ్ రూపురేఖలు పూర్తిగా మారుతున్నాయి.

సూర్యలంక బీచ్ అభివృద్ధిలో భాగంగా సముద్ర తీరాన్ని సుందరీకరించడం, రహదారి సౌకర్యాలు మెరుగుపరచడం, పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయడం, పర్యాటకుల కోసం విశ్రాంతి ప్రాంతాలు, శౌచాలయాలు, తాగునీటి సదుపాయాలు కల్పించడం వంటి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. బీచ్ వద్ద సురక్షిత వాతావరణం కల్పించేందుకు లైఫ్ గార్డులు, హెచ్చరిక బోర్డులు, భద్రతా చర్యలు చేపట్టారు.

దీంతో కుటుంబ సమేతంగా వచ్చే పర్యాటకులకు భద్రతాభావం పెరిగింది. ఇక పర్యాటకులను మరింత ఆకర్షించేందుకు వాటర్ స్పోర్ట్స్, బోటింగ్ వంటి వినోద కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తోంది. భవిష్యత్తులో రిసార్టులు, టెంట్ సిటీలు, ఎకో టూరిజం ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలనే యోచనలో అధికారులు ఉన్నారు. ఈ అభివృద్ధి వల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, చిన్న వ్యాపారాలు ఊపందుకుంటాయని అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం సుస్థిర పర్యాటకానికి ప్రాధాన్యం ఇస్తూ పర్యావరణ పరిరక్షణను కూడా దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు చేపడుతోంది. సముద్ర తీరాన్ని కాలుష్యరహితంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటూ, ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించే దిశగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ చర్యలన్నీ కలిసివచ్చి సూర్యలంక బీచ్‌ను రాష్ట్రంలోని ముఖ్యమైన పర్యాటక గమ్యస్థానంగా నిలబెట్టే దిశగా ముందుకు తీసుకెళ్తున్నాయి.

మొత్తంగా చూస్తే, ప్రభుత్వ ప్రయత్నాల ఫలితంగా సూర్యలంక బీచ్ ఇప్పుడు కేవలం సముద్ర తీరమే కాకుండా పర్యాటక రంగానికి కొత్త ఆశాకిరణంగా మారుతోంది. రానున్న రోజుల్లో ఈ బీచ్ అభివృద్ధి పూర్తయితే ఆంధ్రప్రదేశ్ పర్యాటక పటంలో సూర్యలంక ప్రత్యేక స్థానం సంపాదించనుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.


**తెలంగాణ ప్రభుత్వము**
రెవిన్యూ (భూసేకరణ) విభాగము
ఫారం - VII
(డిక్లరేషన్ / రూఢీప్రకటన)
(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం - 2013.
కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 19 (1) మరియు రూల్ 25 సబ్‌రూల్ (1) అనుసరించి)

**కలెక్టర్ ఫైల్ నెం. జి2/786/2025** **తేది: 02-01-2025**

ప్రజా ప్రయోజనార్థం అనగా శ్రీ సిలారపు రాజనరసింహ సింగూర్ కాలువ కొరకు సంగారెడ్డి జిల్లా, చౌటకూర్ మండలము, శివంపేట్ గ్రామములోని సర్వే నెం. 20 లో ఎ. . 1.18 గుంటలు విస్తీర్ణము గల భూమి అవసరమైనదని తెలంగాణ ప్రభుత్వం/కలెక్టర్ గారు భావించడం జరిగింది.

తదనుగునముగా పైన తెలిపిన శ్రీ సిలారపు రాజనరసింహ సింగూర్ కాలువ కొరకు సంగారెడ్డి జిల్లా, చౌటకూర్ మండలము, శివంపేట్ గ్రామములోని దాదాపు ఎ. . 1.18 గుంటలు విస్తీర్ణము గల భూమి ఈ దిగువ చూపిన ప్రకారం సేకరించుటకు గాను డిక్లరేషన్ (రూఢి ప్రకటన)ను జారిచేయనైనది.

గ్రామము : శివంపేట్ మండలము : చౌటకూర్ జిల్లా : సంగారెడ్డి

| వరుస సంఖ్య | సర్వే నెం. | భూమి స్వభావం | భూమి రకం | భూసేకరణ చేయు విస్తీర్ణం | భూమి పట్టాదారు (ప)తండ్రి/భర్త అనుభవదారు (అ) తండ్రి/భర్త ఆసక్తిదారు పేరు మరియు చిరునామా | సరిహద్దులు తూర్పు | పడమర | ఉత్తరం | దక్షిణం |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 1 | 20అ | పట్టా | మెట్ట | 0.14 | యన్. నవనీత తండ్రి/భర్త నర్సింగ రావ్ | యన్. నవనీత తండ్రి నర్సింగ రావ్ | సుజాత భర్త కొండల్ రావ్ | వీరేందర్ & రాములు | ప్రభుత్వ భూమి సర్వే నెం. 22 |
| 2 | 20 | పట్టా | మెట్ట | 0.15 | సిహెచ్ మంగ తండ్రి/భర్త కొండలరావ్ | సిహెచ్ మంగ | సుజాత భర్త కొండల్ రావ్ | వీరేందర్ & రాములు | ప్రభుత్వ భూమి సర్వే నెం. 22 |
| 3 | 20 అ | పట్టా | మెట్ట | 0.15 | యస్. సుజాత తండ్రి/భర్త పద్మ రావ్ | యస్. సుజాత తండ్రి/భర్త పద్మ రావ్ | యన్. నవనీత తండ్రి నర్సింగరావ్ | వీరేందర్ & రాములు | ప్రభుత్వ భూమి సర్వే నెం. 22 |
| 4 | 20 ఇ | పట్టా | మెట్ట | 0.14 | యం. శైలజ తండ్రి/భర్త కేశవరావు | యం. శైలజ తండ్రి/భర్త కేశవరావు | సిహెచ్ మంగ | సుజాత భర్త కొండల్ రావు | వీరేందర్ & రాములు |

మొత్తం విస్తీర్ణం ఎ.1.18 గు.

| క్రమ సంఖ్య | గ్రామం | చెట్లు | చెట్ల సంఖ్య |
|---|---|---|---|
| 1 | చౌటకూర్ | - | - |
| మొత్తము చెట్ల సంఖ్య | | | - |

| క్రమ సంఖ్య | నిర్మాణాలు | నిర్మాణాల సంఖ్య |
|---|---|---|
| - | - | - |

సదరు భూ సేకరణ చట్టంలోని సెక్షన్ 15 (కేంద్ర చట్టం. 30/2013) ప్రకారం సంబంధిత వ్యక్తుల నుండి వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి డిక్లరేషన్ (రూడి ప్రకటన) జారీ చేయనైనది. ఈ భూసేకరణ వల్ల ఎవరూ నిర్వాసితులు కావడం లేదు.

భూ సేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము రాయి, నాపరాయి లేదా ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకుఉపయోగమున్న పక్షంలో వాటిని స్వీకరించడం జరుగుతుంది లేనిచో స్వీకరించబడవు.

భూ సేకరణ చేయుచున్న పై భూముల యొక్క ప్లాను భూ సేకరణ అధికారి మరియు రాజస్వ మండల అధికారి సంగారెడ్డి గారి కార్యాలయములో ఏదైనా పని దినమునాడు పని వేళలలో చూసుకోవచ్చును.

సం/ **తహశీల్దార్, చౌటుప్పల్ మండలం** సం/ **రెవెన్యూ డివిజనల్ అధికారి, ఆందోల్ - జోగిపేట** సం/ **అదనపు జిల్లా కలెక్టర్ సంగారెడ్డి** సం/ **జిల్లా కలెక్టర్ సంగారెడ్డి జిల్లా**

DIPR.Ro.No.1048/LA-PP/ADVT/PUB/2025-26




**సూర్యుడు ధనస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశించినప్పుడు మకర సంక్రాంతిగా జరుపుకుంటాము. మకర సంక్రాంతి ముందు రోజు భోగి పండుగను, మకర సంక్రాంతి తర్వాత రోజును కనుమ పండుగగా జరుపుకుంటాము. భోగి రోజున పిల్లలకు భోగి పళ్లను పోయడం, సాయంత్రం బొమ్మల కొలువు, ఉదయాన్నే మంటలు వేయడం ఇలా పద్ధతులను పాటిస్తూ ఉంటారు. సంక్రాంతి పండుగను అందరూ బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకుంటారు. తెలుగు రాష్ట్రాలతో పాటుగా దక్షిణ రాష్ట్రాల్లో కూడా మకర సంక్రాంతి పండుగను అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. హిందూ మత విశ్వాసాల ప్రకారం, సూర్యుడు ధనస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశించినప్పుడు మకర సంక్రాంతిగా జరుపుకుంటాము. మకర సంక్రాంతి ముందు రోజు భోగి పండుగను, మకర సంక్రాంతి తర్వాత రోజును కనుమ పండుగగా జరుపుకుంటాము. మరిన్ని వివరాలలోకి వెళితే....**

***భోగి అంటే వెలుగుల పండుగకు తొలి అడుగు. భోగి మంటల్లో పాత దుఃఖాలు కాలిపోతాయి... ఉత్తరాయణంతో కొత్త ఆశలు ఉదయిస్తాయి... గోదాదేవి సంకల్పంతో భక్తి పరిమళిస్తుంది... అందుకే 2026 భోగి... కేవలం పండుగ కాదు... వెలుగు, వేడి, విశ్వాసం మిళితమైన మహాపర్వం. ఈ ఏడాది భోగి పండుగకు పంచాంగపరంగా అరుదైన ఏకాదశి యోగం కలగడం వల్ల ఈసారి భోగికి మరింత ప్రత్యేకత ఏర్పడింది. దాని గురించి తెలుసుకునే ముందు భోగి అనే పదం వెనుక అర్థాన్ని తెలుసుకుందాం..***

సంక్రాంతి పండుగలో భాగంగా మొదటి రోజైన భోగి పండుగ రోజు జరిపే ముఖ్యమైన వేడుక భోగి మంటలు. గతం తాలూకు కష్టనష్టాలను ఆ మంటల్లో తగలబెట్టి భౌతిక, ఆధ్యాత్మిక శుద్ధిని సాధించి కొత్త ప్రయాణాన్ని, సుఖ సంతోషాలను కోరుకుంటారు. వివరంగా చెప్పాలంటే.. దక్షిణాయణంలో ఎదురైన కష్టాలు, బాధలు, చెడు అలవాట్లను భోగి మంటల ద్వారా అగ్నిదేవుడికి సమర్పించి.. రాబోయే ఉత్తరాయణంలో సుఖసంతోషాలతో, సానుకూల శక్తితో ముందుకు సాగాలని కోరుకుంటూ ఈ భోగి మంటల వేడుక జరుపుకుంటారు. అయితే భోగి పండుగ రోజు భోగి మంటలు వేసే సమయంలో ఆవు పిడకలు వేసి అవి మండటానికి ఆవు నెయ్యి వేయాలి. ఇలా ఆవు నెయ్యి, ఆవు పిడకలతో కలిసి అగ్ని మథనం జరగడం వల్ల భారీస్థాయిలో ఆక్సిజన్ వెలువడుతుందట. కానీ ప్రస్తుతం చాలా మంది మూలనపడ్డ వస్తువులు, పనికిరాని వస్తువులు, ప్లాస్టిక్ వస్తువులు తీసుకువచ్చి వేయడం చేస్తున్నారు. ఇది మంచిది కాదు. ఇలా కాకుండా పంచ పల్లవాలు అంటే మర్రి, మేడి, జువ్వి, మోదుగ, మామిడి ఈ ఐదు వృక్షాల కట్టెలను భోగి మంటలో వేసినట్లయితే వాతావరణంలో ఉన్న సూక్ష్మక్రిములన్నీ సంహరించబడతాయి.

అంతే కాకుండా భోగి మంటలు ఆరిపోయాక అందులోంచి వచ్చే భస్మాన్ని బొట్టుగా పెట్టుకుం టారు. ఇలా చేయడం వల్ల దిష్టి దోషాలు తొలగిపోతాయి. అలాగే భోగి రోజు ఏకాదశి తిథి ఉండటం వల్ల ఉపవాస నియమం పాటించాలి. నువ్వుల నూనె, నువ్వుల పిండి శరీరానికి రాసుకోవ డం, నువ్వులను భోగి నీళ్లలో వేసుకుని స్నానం ఆచరించడం.. నువ్వులను తినడం, నువ్వులను దానం చేయడం వల్ల సకల పాపాలు తొలగిపోతాయని చెబుతారు. విష్ణు స్తోత్రాలు, విష్ణు సహస్ర నామం పారాయణం చేయడం వంటివి కూడా మంచిది. ఇక నైవేద్యం విషయానికొస్తే.. నువ్వుల చేసిన పదార్థాలు లడ్డూలు, చిమ్మిరి వంటివి దేవుళ్లకు నైవేద్యంగా పెట్టాలి. అంతే కాకుండా భోగి, సంక్రాంతి పండుగల రోజు కొత్త బట్టలు ధరించాలి. ముఖ్యంగా భోగి రోజు కొత్తవి ధరించాలి అని ఎందుకంటారంటే పాతవి వదిలిపెట్టి కొత్తవి స్వీకరించాలి అదే భోగి పరమార్థం.



**భోగి నాడు మంటలు ఎందుకు వేయాలి?:** శాస్త్రీయ కారణాల ప్రకారం చూసినట్లయితే, సూర్యుడు దక్షిణాయన కాలంలో భూమికి దూరంగా ఉంటాడు. దీంతో ఉష్ణోగ్రతలు తగ్గుతాయి, చలి తీవ్రత ఎక్కువవుతుంది. ఆ చలి బాధలను తప్పించుకోవడానికి, ఆ వాతావరణాన్ని తట్టుకోవడానికి, దక్షిణాయనంలో పడిన కష్టాలు, బాధలు తట్టుకున్నందుకు ఉత్తరాయణ కాలంలో ఆనందంగా ఉండాలని, సుఖ సంతోషాలు కలగాలని భోగి మంటలను వేయడం జరుగుతుంది.

**భోగి పండుగను ఎందుకు జరుపుకోవాలి? :** భోగి అనే పదం భుగ్ అనే సంస్కృత పదం నుంచి వచ్చింది. భోగం అంటే సుఖం. శ్రీరంగనాథ స్వామిలో గోదాదేవి లీనమై భోగాన్ని పొందిందని, అలా భోగి పండుగను జరుపుకునే పద్ధతి వచ్చిందని పెద్దలు అంటారు. ఇంకో కథనం ప్రకారం చూసినట్లయితే, విష్ణువు వామన అవతారంలో వచ్చి బలి చక్రవర్తిని పాతాళంలోకి తొక్కింది కూడా ఈ భోగి పండుగ నాడేనని చెబుతారు. అలాగే ఇంద్రుడి పొగరును అణచివేస్తూ గోవర్ధన పర్వతాన్ని ఎత్తిన రోజు కూడా భోగియేనని పెద్దలు అంటారు. అలాగే భోగి నాడే రైతుల కోసం ఈశ్వరుడు నందిని భూమిపైకి పంపించాడని చెబుతారు.

**భోగి మంటల వెనుక శాస్త్రీయ కోణం :** భోగి మంటలు వేయడం వెనుక మన పురాణాల్లో ఒక కథ ప్రాచుర్యంలో ఉంది. శ్రీమహావిష్ణువు వామన అవతారంలో వచ్చి బలి చక్రవర్తిని పాతాళానికి తొక్కేసిన అనంతరం అతనికి ఒక వరమిచ్చాడని చెబుతారు. ఆ వరం ప్రకారం బలి చక్రవర్తిని పాతాళానికి రాజుగా ఉండమని.. సంక్రాంతి పండుగ ముందు భూలోకానికి వచ్చి ప్రజలందరినీ ఆశీర్వదించాలని చెప్పాడట. అందుకే సంక్రాంతి పండుగ వేళ ముందు రోజు బలి చక్రవర్తికి ఆహ్వానం పలికేందుకు భోగి మంటలు వేస్తారని పురాణోక్తి. ఈ భోగి పండుగ రోజున నారాయణ కళ్యాణం, గోదా కళ్యాణం చేయడం, చూడటం చాలా విశిష్టమైనది. పెళ్లికాని అమ్మాయిలు, అబ్బాయిలు విష్ణుమూర్తి కళ్యాణం జరపించి.. ఆ కళ్యాణంలో వినియోగించిన అక్షతలు వేసుకోవడం వల్ల వివాహ దోషాలు తొలగిపోయి మంచి భర్త, భార్య వస్తారని విశ్వాసం. అలాగే ఇప్పటికే వివాహం అయిన వారికి కుటుంబ సౌఖ్యం కలుగుతుందని కూడా నమ్మకం.

**భోగి నాడు బొమ్మల కొలువు :** భోగి నాడు సాయంత్రం బొమ్మల కొలువు పెడతారు. ఆ రోజున చిన్న పిల్లల తలపై భోగి పళ్లను పోస్తారు. బదరీవనంలో శ్రీహరిని పిల్లవాడిగా మార్చి రేగుపళ్లతో అభిషేకం చేశారు. అలా భోగి పళ్ళు పోసే సంప్రదాయం వచ్చింది. భోగి పండ్లను పిల్లలకు పోసేటప్పుడు చెరుకు ముక్కలు, బంతి పువ్వు రేకులు, రేగు పండ్లు, చిల్లరకాసులు కలిపి పిల్లలకు దిష్టి తీసి తలపై పోస్తారు. అలా చేయడం వలన పిల్లలు ఆయురారోగ్యాలతో ఉంటారని నమ్మకం. భోగి.. 'భగ' అనే మూలపదం నుంచి పుట్టింది ... వేడి పుట్టించే శక్తికి ప్రతీక భోగి. ధనుర్మాసంలో చలి తీవ్రత అధికంగా ఉండే వేళ, శరీరాన్ని రక్షించుకునే ప్రకృతి సిద్ధమైన మార్గమే భోగి మంటలు. ఈ మంటలు వెచ్చదనానికే కాదు... గాలిని శుద్ధి చేసి, శరీరాన్ని ఉత్సాహంతో నింపే ప్రక్రియగా పూర్వీకులు భావించారు. ఆవుపేడ పిడకలు, రావి, మామిడి, మేడి వంటి ఔషధ గుణాలు కలిగిన చెట్ల బెరళ్లను కాల్చడం వెనుక ఆరోగ్య శాస్త్రం దాగి ఉంది. నెయ్యి సమర్పణతో వెలువడే పొగను పీల్చడం వల్ల నాడీవ్యవస్థ చైతన్యవంతమవుతుందని ఆయుర్వేదం చెబుతుంది. అందుకే భోగి మంటలు కేవలం చలికాచుకోవడానికి మాత్రమే అని చూడకుండా... జీవశక్తికి ఆహ్వానంగా భావించాలి.

**బలి చక్రవర్తి – భోగి మంటల వెనుక పురాణ కథ** భోగి మంటలతో ముడిపడి ఉన్న మరో విశ్వాసం బలి చక్రవర్తికి సంబంధించినది. వామన అవతారంలో శ్రీమహావిష్ణువు బలిని పాతాళానికి పంపిన తరువాత, సంవత్సరానికి ఒకసారి భూలోకానికి వచ్చి ప్రజలను దర్శించి ఆశీర్వదించే వరం ఇచ్చాడని పురాణాలు చెబుతాయి. సంక్రాంతికి ముందు రోజు బలిని ఆహ్వానించేందుకు గాను ఇళ్ల ముందర భోగి మంటలు వేస్తారని పెద్దల మాట.

**గోదాదేవి సంకల్పం – భోగి రోజునే కళ్యాణ ఘడియ:** ధనుర్మాసంలో అవతరించిన గోదాదేవి, విష్ణుమూర్తిని వరుడిగా పొందాలనే సంకల్పంతో 30 రోజుల పాటు తిరుప్పావై పాశురాలు పాడుతూ వ్రతం చేసింది. ఆ సంకల్పానికి ఫలితంగా రంగనాథుడు ప్రత్యక్షమై గోదాదేవిని వివాహం చేసుకున్న దినమే భోగి పర్వదినమని సంప్రదాయం. అందుకే ఈ రోజున ఆలయాల్లో గోదాదేవి–రంగనాథుల కళ్యాణం వైభవంగా నిర్వహిస్తారు.

**షట్తిల ఏకాదశి – పాటించాల్సిన నియమాలు :** భోగి రోజున వచ్చిన షట్తిల ఏకాదశి సందర్భంగా ఆచరించాల్సిన నియమాలకు విశేష ప్రాధాన్యం ఉంది. ఉపవాసం లేదా సాత్వికాహారం తీసుకోవాలి. నువ్వుల నూనె లేదా నువ్వుల పిండితో అభ్యంగన స్నానం చేయాలి. స్నానజలంలో నల్ల నువ్వులు కలపడం, నువ్వులను ఏదో ఒక రూపంలో సేవించడం, నువ్వుల దానం శని ప్రభావం నుంచి బయటపడేస్తాయి.

**భోగి మంటలతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు:** జనవరి నెలలో చలి ఎక్కువగా ఉంటుంది. చలి నుంచి రక్షణ పొందేందుకే ఈ సమయంలో భోగి మంటలను వేస్తారు. భోగి మంటల వలన చలి తీవ్రత నుంచి తప్పించుకోవచ్చు. పిడకలను కూడా వాటిలో వేస్తారు. వీటిని కాల్చడం వలన గాలి శుద్ధి అవుతుంది. సూక్ష్మజీవులు తొలగిపోతాయి. శ్వాస సంబంధిత సమస్యలతో పాటు అనేక రకాల అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుంది.

ఎంవిఎస్ సత్య హైదరాబాద్



## ఉత్తరాయణానికి ముందస్తు ఆహ్వానం



భోగి అనంతరం సూర్యుడు దక్షిణాయనం నుంచి ఉత్తరాయణంలోకి ప్రవేశిస్తాడు. ఇది దేవతల పగలు ప్రారంభమయ్యే శుభకాలంగా భావిస్తారు. చీకటి నుంచి వెలుగులోకి... శీతాకాలం నుంచి ఉత్సాహకాలానికి... బాధల నుంచి ఆశల వైపు సాగే మార్పుని భోగి సూచిస్తుంది. ఆధ్యాత్మికంగా చూస్తే, దక్షిణాయనంలో ఎదురైన కష్టనష్టాలను మంటల్లో దహనం చేసి, ఉత్తరాయణంతో సుఖసంతోషాలను స్వాగతించడమే భోగి

## 2026 భోగి అరుదైన ఆధ్యాత్మిక సమ్మేళనం



2026లో భోగి పండుగ రోజునే పుష్య మాసం కృష్ణ పక్షం ఏకాదశి ప్రారంభమవుతోంది. ఇది షట్తిల ఏకాదశిగా ప్రసిద్ధి. తిథి ప్రారంభం జనవరి 13 మధ్యాహ్నం 3:18 నిమిషాలకు ప్రారంభమై.. జనవరి 14 సాయంత్రం 5:53 గంటలకు ముగుస్తుంది. భోగి పండుగకు ఏకాదశి తిథి కలవడం అత్యంత అరుదైన యోగమని పండితులు పేర్కొంటున్నారు. ఈ కారణంగా 2026 భోగి సాధారణ పండుగ కాకుండా మహావిశిష్టమైన దినంగా నిలుస్తోంది. భోగి మంటలు సాయంత్రం సమయంలో వేయడం శుభప్రదం కాదు కాబట్టి.. జనవరి 14 తెల్లవారుజామున పండుగ జరుపుకోవాలని పండితులు సూచిస్తున్నారు.

# అలిస్సా హీలీ రిటైర్మెంట్




ఆస్ట్రేలియా కెప్టెన్ అలిస్సా హీలీ మంగళవారం అంతర్జాతీయ క్రికెట్ నుండి తన పదవీ విరమణను ప్రకటించింది. 'విల్లో టాక్'పాడ్కాస్ట్లో మాట్లాడుతూ ఆమె ఈ నిర్ణయాన్ని వెల్లడించింది. భారత్తో జరగబోయే ద్వైపాక్షిక సిరీస్ తన చివరి అంతర్జాతీయ సిరీస్ అని, 16 ఏళ్ల సుదీర్ఘ కెరీర్ తర్వాత తాను వీడ్కోలు పలుకుతున్నానని ఆమె పేర్కొంది.ఫిబ్రవరి 15 నుంచి ప్రారంభమయ్యే స్వదేశీ సిరీస్లో భారత్, ఆస్ట్రేలియాతో తలపడనుంది. ఈ సిరీస్లో మూడు టీ20లు, మూడు వన్డేలు మరియు ఒక టెస్ట్ మ్యాచ్ ఆడతారు. ఆస్ట్రేలియా తరఫున హీలీ చివరి మ్యాచ్ మార్చి 6న పెర్త్లో జరగనుంది, ఇది ఒక టెస్ట్ మ్యాచ్."రాబోయే భారత సిరీస్ ఆస్ట్రేలియా తరఫున నాకు చివరిది కావడం మిశ్రమ భావాలను కలిగిస్తోంది," అని హీలీ పాడ్కాస్ట్లో మాట్లాడుతూ చెప్పింది.హీలీ విజయాలు ఈ ఆస్ట్రేలియా క్రికెటర్ ఎనిమిది ప్రపంచ కప్ గెలిచిన జట్లలో భాగమైంది. ఫైనల్లో అత్యధిక వ్యక్తిగత స్కోరు నమోదు చేయడం మరియు వికెట్ కీపర్గా మహిళల టీ20లో అత్యధిక డిస్మిసల్స్ చేయడం ఆమె విజయాలలో ఉన్నాయి. ఆమెకు 2019లో బెలిండా క్లార్క్ అవార్డు లభించింది మరియు రెండుసార్లు మహిళల క్రికెటర్ ఆఫ్ ది ఇయర్గా ఎన్నికైంది. 2022 కామన్వెల్త్ క్రీడల్లో స్వర్ణ పతకం సాధించడంలో ఆస్ట్రేలియా జట్టుకు ఆమె కీలక పాత్ర పోషించింది.డబ్ల్యూపీఎల్ వేలంలో అమ్ముడుపోని హీలీ గతేడాది నవంబర్లో జరిగిన డబ్ల్యూపీఎల్ 2026 వేలంలో ఈ స్టార్ ఆస్ట్రేలియా వికెట్ కీపర్ బ్యాటర్ అమ్ముడుపోలేదు.గాయం కారణంగా హీలీ 2025 ఎడిషన్కు దూరమైంది,"ఆస్ట్రేలియా తరఫున ఆడటంపై నాకు ఇప్పటికీ మక్కువ ఉంది, కానీ ప్రారంభం నుండి నన్ను నడిపించిన ఆ పోటీతత్వం కొంతవరకు తగ్గింది, కాబట్టి వీడ్కోలు పలకడానికి ఇదే సరైన సమయం అనిపిస్తోంది. నా దేశానికి ప్రాతినిధ్యం వహించడం ఒక అద్భుతమైన గౌరవం,ఈ సిరీస్లో మూడు టీ20లు, మూడు వన్డేలు మరియు ఒక టెస్ట్ మ్యాచ్ ఆడతారు. ఆస్ట్రేలియా తరఫున హీలీ చివరి మ్యాచ్ మార్చి 6న పెర్త్లో జరగనుంది, ఇది ఒక టెస్ట్ మ్యాచ్."రాబోయే భారత సిరీస్ ఆస్ట్రేలియా తరఫున నాకు చివరిది కావడం మిశ్రమ భావాలను కలిగిస్తోంది, మరియు ఆకుపచ్చ మరియు బంగారు రంగు జెర్సీలో చివరి సిరీస్ ఆడే అవకాశం లభించినందుకు నేను కృతజ్ఞురాలిని," అని ఆమె జోడించింది.హీలీ అంతర్జాతీయ కెరీర్ హీలీ ఆస్ట్రేలియా జాతీయ జట్టు తరఫున 10 టెస్టులు, 123 వన్డేలు మరియు 162 టీ20లు ఆడింది. ఆమె అన్ని ఫార్మాట్లలో కలిపి అంతర్జాతీయ క్రికెట్లో 7000 కంటే ఎక్కువ పరుగులు సాధించింది. వికెట్ల వెనుక కూడా ఆమె చురుకుగా ఉండి, 275 డిస్మిసల్స్ చేసింది. ఆమె తన కెరీర్లో ఎక్కువ భాగం వైస్ కెప్టెన్గా ఉంది మరియు 2023లో జట్టు కెప్టెన్గా నియమితులయ్యారు. హీలీ విజయాలు ఈ ఆస్ట్రేలియా క్రికెటర్ ఎనిమిది2022 కామన్వెల్త్ క్రీడల్లో స్వర్ణ పతకం సాధించడంలో ఆస్ట్రేలియా జట్టుకు ఆమె కీలక పాత్ర పోషించింది. ప్రపంచ కప్ గెలిచిన జట్లలో భాగమైంది. ఫైనల్లో అత్యధిక వ్యక్తిగత స్కోరు నమోదు చేయడం మరియు వికెట్ కీపర్గా మహిళల టీ20లో అత్యధిక డిస్మిసల్స్ చేయడం ఆమె విజయాలలో ఉన్నాయి. ఆమెకు 2019లో బెలిండా క్లార్క్ అవార్డు లభించింది మరియు రెండుసార్లు మహిళల క్రికెటర్ ఆఫ్ ది ఇయర్గా ఎన్నికైంది. 2022 కామన్వెల్త్ క్రీడల్లో స్వర్ణ పతకం సాధించడంలో ఆస్ట్రేలియా జట్టుకు ఆమె కీలక పాత్ర పోషించింది.డబ్ల్యూపీఎల్ వేలంలో అమ్ముడుపోని హీలీ గతేడాది నవంబర్లో జరిగిన డబ్ల్యూపీఎల్ 2026 వేలంలో ఈ స్టార్ ఆస్ట్రేలియా వికెట్ కీపర్ బ్యాటర్ అమ్ముడుపోలేదు.గాయం కారణంగా హీలీ 2025 ఎడిషన్కు దూరమైంది, కానీ మొదటి రెండు సీజన్లలో యూపీ వారియర్జ్ తరఫున ప్రాతినిధ్యం వహించింది.

# అర్బెలోవా రియల్ మాడ్రిడ్ కోచ్



స్పానిష్ ఫుట్బాల్ దిగ్గజం రియల్ మాడ్రిడ్ జనవరి 13 సోమవారం అల్వారో అర్బెలోవాను జట్టు కొత్త ప్రధాన కోచ్గా నియమించింది. స్పానిష్ సూపర్ కప్ ఫైనల్లో బార్సిలోనా చేతిలో 2-3 తేడాతో ఓడిపోయిన తర్వాత క్లబ్ జాబి అలోన్సోను కోచింగ్ హోదా నుండి తొలగించింది. ఓటమి తర్వాత, క్లబ్ త్వరలోనే అలోన్సోతో విడిపోయినట్లు ప్రకటించింది మరియు అల్వారో అర్బెలోవాను కొత్త మేనేజర్గా నిర్ధారించింది.అలోన్సో 2023-24 బుండెస్లిగా టైటిల్కు బేయర్ లెవర్కుసేన్కు నాయకత్వం వహించాడు, టోర్నమెంట్లో బేయర్న్ మ్యూనిచ్ ఆధిపత్యాన్ని ముగించాడు. గత సీజన్లో జట్టు రెండవ స్థానంలో నిలిచింది మరియు జర్మన్ క్లబ్తో అతని అద్భుతమైన పనితీరుకు ధన్యవాదాలు, గత జూన్లో రియల్ మాడ్రిడ్ అలోన్సోను నియమించింది. క్లబ్ చరిత్రలో అత్యంత విజయవంతమైన కోచ్ కార్లో అన్సెలోట్టి స్థానంలో అతను ఉన్నాడు. సీజన్ ముందుకు సాగుతున్న కొద్దీ, లాస్ బ్లాంకోస్ లా లిగాలో తమ అగ్రస్థానాన్ని చిరకాల ప్రత్యర్థి బార్సిలోనా చేతిలో కోల్పోయాడు. వారు ప్రస్తుతం లీగ్ లీడర్లు బార్సిలోనా కంటే నాలుగు పాయింట్లు వెనుకబడి ఉన్నారు. అలాగే, వారు ఛాంపియన్స్ లీగ్లో ఏడవ స్థానంలో ఉన్నారు, ఆరు మ్యాచ్లలో 12 పాయింట్లు సాధించారు. నవంబర్లో మాంచెస్టర్ సిటీ చేతిలో రియల్ జట్టు ఛాంపియన్స్ లీగ్లో ఓడిపోయినప్పటి నుండి, అలోన్సోను క్లబ్ తొలగించనుందని వార్తలు వచ్చాయి. అయితే, స్పానిష్ సూపర్ కప్ ఫైనల్కు చేరుకున్న తర్వాత, వారు గత ఐదు మ్యాచ్లను గెలిచారు మరియు ఎల్ క్లాసికో అలోన్సో భవిష్యత్తుకు నిర్ణయాత్మకంగా మారనుంది. ఫైనల్లో ఓటమితో, అలోనోస్ను క్లబ్ తన పదవి నుండి తొలగించింది.మాజీ రియల్ మాడ్రిడ్ ఆటగాడితో వారి ఒప్పందాన్ని పరస్పర అంగీకారంతో రద్దు చేసినట్లు క్లబ్ సోమవారం ప్రకటించింది."రియల్ మాడ్రిడ్ అభిమానులకు క్సాబి అలోన్సో ఎల్లప్పుడూ ఆప్యాయత మరియు ప్రేమకు మూలంగా ఉంటాడు. ఎందుకంటే అతను రియల్ మాడ్రిడ్ యొక్క లెజెండ్ మరియు క్లబ్కు ఎల్లప్పుడూ విలువను ఇచ్చాడు. అందువల్ల, రియల్ మాడ్రిడ్ అతని నివాసంగా ఉంటుంది."అల్వారో అర్బెలోవా ఎవరు?అర్బెలోవా గత సంవత్సరం జూన్ నుండి క్లబ్ యొక్క దీ జట్టు కాస్టిల్లాకు కోచ్గా ఉన్నారు మరియు క్లబ్ యొక్క యూత్ అకాడమీతో కూడా పనిచేశారు. అర్బెలోవా 2020లో తన కోచింగ్ కెరీర్ను ప్రారంభించాడు మరియు వివిధ వయసులవారిలో విభిన్న పాత్రలను పోషించాడు. 2022-23 సీజన్లో అతను జువెనిల్-ూా (అండర్-19) జట్టుకు కోచ్గా పనిచేసినప్పుడు అతని అతిపెద్ద విజయం లభించింది."అతను 2020-2021 సీజన్లో అండర్-14 'ఎ' జట్టుకు కోచ్గా వ్యవహరించి లీగ్ టైటిల్ గెలుచుకున్నాడు, 2021-2022 సీజన్లో అండర్-16 జట్టుకు మరియు 2022 నుండి 2025 వరకు అండర్-19 జట్టుకు కోచ్గా ఉన్నాడు. అండర్-19 జట్టు కోచ్గా, అతను 2022-2023 సీజన్లో ట్రెబుల్ (లీగ్, కోపా డెల్ రే మరియు ఛాంపియన్స్ కప్) మరియు 2024-2025 సీజన్లో లీగ్ టైటిల్ గెలుచుకున్నాడు," అని రియల్ మాడ్రిడ్ ప్రకటనలో పేర్కొంది.2025-26 సీజన్కు ముందు, అతను కాస్టిల్లా జట్టు ప్రధాన కోచ్ హోదాలో క్లబ్ దిగ్గజం రౌల్ స్థానంలో బాధ్యతలు స్వీకరించాడు. జట్టుకు బాధ్యతలు చేపట్టిన 19 మ్యాచ్లలో, మాడ్రిడ్ 10 విజయాలు, తొమ్మిది డ్రాలు మరియు ఒక ఓటమిని నమోదు చేసింది.

# 14 ఏళ్ల స్కేటింగ్ స్టార్ రుద్రాంశ్

అతనికి కేవలం 14 సంవత్సరాలు మాత్రమే, కానీ అతని పతకాలు మరియు ట్రోఫీల సేకరణ అతని వయస్సును మించిపోయింది. ఇది ధన్బాద్కు చెందిన స్కేటర్ రుద్రాంశ్ కథ. రుద్రాంశ్ ఇప్పటికే 10 బంగారు పతకాలతో సహా 37 పతకాలను గెలుచుకున్నాడు. అతను జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలలో అనేక పోటీలలో విజయం సాధించాడు. కానీ అతను ఇంకా సంతృప్తి చెందలేదు. ఒలింపిక్స్లో భారతదేశానికి బంగారు పతకం సాధించాలనే తన కలను నెరవేర్చుకోవడానికి అతను పగలు రాత్రి కష్టపడతాడు.రుద్రాంశ్ తన నాలుగేళ్ల వయసులో పాఠశాల పోటీలో తన మొదటి పతకాన్ని గెలుచుకున్నాడు. అక్కడి నుండే అతని విజయ పరంపర కొనసాగింది. ఇటీవల, గ్వాలియర్లో జరిగిన జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీలో బంగారు పతకం సాధించి, అతను బొగ్గు గని ప్రాంతానికి మరియు జార?ండ్కు కీర్తిని తెచ్చాడు.తన మొదటి ఛాంపియన్షిప్లో పాల్గొన్నప్పుడు తాను చాలా ఆందోళన చెందానని రుద్రాంశ్ చెప్పాడు. తాను పతకం గెలవగలనా లేదా అని ఆలోచించానని అన్నాడు. అతని మనసులో చాలా ఆలోచనలు మెదులుతున్నాయని చెప్పాడు. ఆ రకమైన ట్రాక్పై అది అతనికి మొదటి పోటీ. ఇతర రాష్ట్రాల క్రీడాకారులతో పోటీ పడాల్సి వచ్చింది. కానీ క్రమంగా, అతని ఆందోళన తగ్గి, అతని ప్రదర్శన మెరుగుపడింది.ఈ యువ స్కేటర్ తన తల్లిదండ్రులతో కలిసి ధన్బాద్లోని బినోద్ నగర్లో నివసిస్తున్నాడు. రుద్రాంశ్ తండ్రి రజనీష్ కుమార్ మాట్లాడుతూ, 2017లో ముంబైలో జరిగిన పాఠశాల స్కేటింగ్ పోటీలో రుద్రాంశ్ తన మొదటి పతకాన్ని గెలుచుకున్నప్పుడు అతనికి సుమారు నాలుగున్నర సంవత్సరాలు అని చెప్పారు. అయితే, కోవిడ్-19 మహమ్మారి సమయంలో, వారి కుటుంబం మొత్తం ముంబై నుండి ధన్బాద్కు మారింది.అప్పుడు అతను గోల్ఫ్ గ్రౌండ్లోని ఒక చిన్న ప్రదేశంలో స్కేటింగ్ సాధన చేయడం ప్రారంభించాడు. గురుగ్రామ్లో జరిగిన పోటీలో భారతదేశం నుండే కాకుండా ఒమన్, సింగపూర్, దుబాయ్ మరియు మారిషస్ వంటి ఇతర దేశాల విద్యార్థులు కూడా పాల్గొన్నారని అతను చెప్పాడు. ఆ పోటీలో రుద్రాంశ్ ఒక బంగారు మరియు ఒక రజత పతకాన్ని గెలుచుకున్నాడు.అంతర్జాతీయ స్థాయిలో రుద్రాంశ్ భారతదేశానికి బంగారు పతకం తీసుకువస్తాడని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సాధన కోసం రుద్రాంష్ను మొహాలీ, హైదరాబాద్, గ్వాలియర్ మరియు నోయిడాకు తీసుకెళ్లాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్యారడైజ్ అనే స్కేట్ కంపెనీ రుద్రాంష్కు స్పాన్సర్షిప్ అందించి, అతనికి శిక్షణ ఇస్తోంది.స్కేటింగ్ కోచ్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ, రుద్రాంష్ మరియు అతని తల్లిదండ్రుల అంకితభావం ప్రశంసనీయం అని అన్నారు.స్కేటింగ్లో రుద్రాంష్కు అద్భుతమైన సహజ వేగం ఉందని, పాఠశాల ప్రాంగణంలో ఫ్లాట్ ట్రాక్ రింక్ను సిద్ధం చేశారని ఆయన చెప్పారు. సాధన కోసం బ్యాంక్డ్ ట్రాక్ చాలా ముఖ్యం. ధన్బాద్లో ఈ సౌకర్యం అందుబాటులో ఉంటే, అతను ఇంకా మెరుగ్గా రాణిస్తాడు. రుద్రాంశ్ తన ప్రతిభను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రదర్శించగలడు," అని కుమార్ చమత్కరించారు.రుద్రాంశ్ గోవింద్పూర్లోని జీడీ గోయెంకా పాఠశాలలో






చదువుతున్నాడు. పాఠశాల ఛైర్మన్ మృత్యుంజయ్ సింగ్ మాట్లాడుతూ, రుద్రాంష్కు స్కేటింగ్ అంటే సర్వస్వం అని అన్నారు."చదువులో అతను ఇతర పిల్లల లాగే ఉంటాడు. పాఠశాల అతనికి ఆడుకోవడానికి సమయం ఇస్తుంది. అతని ప్రతిభను మరియు ఇతర పిల్లల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, స్కేటింగ్ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు పాఠశాల ప్రాంగణంలో ఒక రింక్ను నిర్మించాము, ఇది పిల్లలకు చాలా ప్రయోజనకరంగా ఉంది," అని సింగ్ చెప్పారు.జార?ండ్లో స్కేటింగ్ రంగంలో వనరుల కొరత తీవ్రంగా ఉందని, స్కేటింగ్ కోసం సరైన ట్రాక్ అవసరమని రుద్రాంశ్ చెబుతున్నాడు.శిక్షణ కోసం అతను రాష్ట్రం వెలుపలకు వెళ్లాల్సి వస్తుంది. ప్రాక్టీస్ కోసం అతను ఢిల్లీ, నోయిడా, హైదరాబాద్ సహా పలు ప్రాంతాలకు ప్రయాణించాల్సి వస్తుంది. ఆసియా క్రీడల్లో భారతదేశానికి బంగారు పతకం సాధించడమే రుద్రాంశ్ కల. స్కేటింగ్ రంగంలో మెరుగైన వనరులను అందించాలని అతను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు.ఇదిలా ఉండగా, స్కేటింగ్ అసోసియేషన్ ఛైర్మన్ డాక్టర్ ఆర్పి భూషణ్ మాట్లాడుతూ, స్కేటింగ్ ప్రాక్టీస్ కోసం రింక్ చాలా అవసరమని అన్నారు. "రింక్పై ప్రాక్టీస్ చేయకుండా ఏ ఆటగాడూ జాతీయ, అంతర్జాతీయ పోటీలలో రాణించలేడు. ఢిల్లీ-జాతీయ రాజధాని ప్రాంతంలో తప్ప మరెక్కడా ఫ్లాట్ ట్రాక్ రింక్లు అందుబాటులో లేవు," అని భూషణ్ అన్నారు.రాంచీలోని ఖేల్గావ్లో మరో రింక్ నిర్మిస్తున్నారని, అయితే అది ఇంకా పూర్తి కాలేదని ఆయన చెప్పారు. జార?ండ్లో 250 నుండి 300 మంది పిల్లలు స్కేటింగ్లో పాలుపంచుకుంటున్నారు. ధన్బాద్లో సుమారు 300 మంది పిల్లలు నమోదు చేసుకున్నారు.వనరులతో పాటు, స్కేటింగ్ రంగంలో మంచి కోచ్లు కూడా అవసరమని ఆయన అన్నారు. వనరుల కొరత ఉన్నప్పటికీ, రుద్రాంశ్ ప్రదర్శన చాలా బాగుందని, ఇందులో అతని తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించారని ఆయన తెలిపారు.

# సన్ రైజర్స్ హెడ్ కోచ్ వెటోరి




సన్రైజర్స్ యాజమాన్యం తమ జట్టు హెడ్కోచ్ పేరును ప్రకటించింది. డానియెల్ వెటోరికి స్వాగతం పలుకుతున్నట్లు వెల్లడించింది. ఆండ్రూ ఫ్లింటాఫ్ స్థానంలో వెటోరిని నియమించినట్లు అధికారిక ప్రకటన విడుదల చేసింది. 2023 సీజన్ నుంచి కన్ఫ్యూజ్ అయ్యారా?... ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఞూా)లో ఆటగాడిగా సత్తా చాటిన న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ డానియెల్ వెటోరి చాన్నాళ్లక్రితమే కోచ్ అవతారం ఎత్తిన విషయం తెలిసిందే. గతంలో ఆర్సీబీతో మమేకం అయిన వెటోరి.. 2023 సీజన్ నుంచి సన్రైజర్స్ హైదరాబాద్ జట్టు హెడ్కోచ్గా కొనసాగుతున్నాడు. వెటోరి మార్గదర్శనంలో ూ=ఎ ఐపీఎల్-2024లో ఫైనల్కు కూడా చేరింది. ఈ క్రమంలో యాజమాన్యం అతడినే హెడ్కోచ్గా కొనసాగిస్తోంది. 2026లోనూ ూ=ఎ కోచ్గా వెటోరీనే మార్గదర్శనం చేయనున్నాడు. తాజాగా.. సన్రైజర్స్ లీడ్స్ జట్టుకు కూడా హెడ్కోచ్గా మేనేజ్మెంట్ అతడిని నియమించింది.

భారీ ధరకు కొనుగోలు : ఇంగ్లండ్లో జరిగే ది హండ్రెడ్ లీగ్లో భాగమైన నార్తర్న్ సూపర్చార్జర్స్ను సన్ గ్రూపు కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. దాదాపు రూ. 1100 కోట్ల భారీ ధరకు ఈ ఫ్రాంఛైజీని దక్కించుకుని.. సన్రైజర్స్ లీడ్స్గా పేరు మార్చింది. ఈ జట్టుకు ఆండ్రూ ఫ్లింటాఫ్ హెడ్కోచ్గా ఉండగా.. ఇప్పుడు ఆ స్థానాన్ని డానియెల్ వెటోరీతో భర్తీ చేసింది.

ఫ్లింటాఫ్కు వీడ్కోలు : కాగా గత రెండు సీజన్లుగా 'నార్తర్న్ సూపర్చార్జర్స్కు కోచ్గా వ్యవహరించాడు ఫ్లింటాఫ్. అతడి శిక్షణలో 2024లో నాలుగో స్థానంతో సీజన్ ముగించిన జట్టు.. 2025లో ఎలిమినేటర్ వరకు చేరుకుంది. అయితే, వెటోరీపై నమ్మకంతో ఫ్లింటాఫ్కు వీడ్కోలు పలికి.. అతడిని తమ హెడ్కోచ్గా నియమించింది సన్ గ్రూపు.

ఫ్లింటాఫ్కు గుడ్బై : కాగా లీగ్లోని అన్ని ఫ్రాంఛైజీల కంటే తనకు తక్కువ జీతం చెల్లించేందుకు సన్రైజర్స్ సిద్ధపడిందని ఫ్లింటాఫ్ బహిరంగంగానే ఆరోపించాడు. అయితే, యాజమాన్యం మాత్రం.. తాము భారీగానే ఆఫర్ చేసినా.. తన స్థాయికి అది తగదంటూ అతడే బంధం తెంచుకున్నాడని పేర్కొంది.కాగా సన్ గ్రూప్ ఐపీఎల్లో హైదరాబాద్, సౌతాఫ్రికా టీ20 లీగ్లో ఈస్టర్న్కేప్ ఫ్రాంఛైజీలను కలిగి ఉన్న విషయం తెలిసిందే. కావ్యా మారన్ ఈ జట్ల వ్యవహారాలు చూసుకుంటారు.

# పీఎస్జీ షాకింగ్ ఓటమి




పారిస్ సెయింట్-జర్మైన్ అకాడమీ ఉత్పత్తి జోనాథన్ ఐకోన్ సోమవారం తన పాత క్లబ్ను వెంటాడాడు, పారిస్ ఖీజ వారి నగర ప్రత్యర్థులపై 1-0 తేడాతో విజయం సాధించి ఫ్రెంచ్ కప్లో చివరి 16కి చేరుకుంది. ప్రత్యామ్నాయ ఐకోన్ చివరి 20 నిమిషాల్లో స్వదేశంలో కత్తితో పొడిచి పార్క్ డెస్ ప్రిన్సెస్లో 16 సార్లు విజేతలుగా మరియు ప్రస్తుత ఛాంపియన్లుగా నిలిచిన ఆధిపత్య రికార్డును ఆశ్చర్యపరిచాడు. 2022 తర్వాత ూా+ తమ తొలి హోమ్ గేమ్ను కోల్పోయింది మరియు 2014 తర్వాత వారి మొదటి చివరి-32 ఓటమిని చవిచూసింది.మేము నిజంగా సంతోషంగా ఉన్నాము, మేము బాగా డిఫెండ్ చేసుకోగలిగాము," అని ఐకోన్ ఫ్రాన్స్ టెలివిజన్తో అన్నారు."నా గోల్తో నేను నిజంగా సంతోషంగా ఉన్నాను, కేవలం ఆనందం, మరియు ఇది నా చివరి గోల్ కాదని నేను ఆశిస్తున్నాను" అని ఆయన జోడించారు.పట్టణం దాటడానికి ముందు పారిస్ ఖీజ అకాడమీతో తన కెరీర్ను ప్రారంభించిన ఆతిథ్య జట్టు మాజీ కెప్టెన్ మమదౌ సఖో, మైదానంలో తన రిటైర్మెంట్ ప్రకటించాడు.1990 తర్వాత సిటీ ఆఫ్ లైట్లో జరిగిన మొదటి టాప్-ఫ్లైట్ డెర్బీలో ఈ నెల ప్రారంభంలో జట్లు తలపడ్డాయి, డిజైర్ డౌ మరియు ఉస్మానే డెంబెలే ఛాంపియన్స్ లీగ్ హోల్డర్ల కోసం 2-1 విజయంలో గోల్ చేశారు.అప్పటి నుండి,ూా+ గత గురువారం కువైట్లో పెనాల్టీలతో ప్రత్యర్థులు మార్సెయిల్ను ఓడించి ఫ్రెంచ్ ఛాంపియన్స్ ట్రోఫీని ఎత్తివేసింది.లగ్జరీ గూడ్స్ బ్రాండ్ ూఎవీఎ మరియు రెడ్ బుల్ మద్దతుతో కొత్తగా ప్రమోట్ చేయబడిన పారిస్ (ూఖీజ), లిగ్ 1లో 15వ స్థానంలో ఉంది, రెండు పాయింట్లు రెలిగేషన్ ప్లే-ఆఫ్ బెర్త్తో నాంటెస్ కంటే పైన.మొదటి అర్ధభాగంలో లూయిస్ ఎన్రిక్ స్వదేశీ జట్టు ఆధిపత్యం చెలాయించింది, జార్జియాకు చెందిన ఖ్విచా క్వారత్స్?లియా ప్రతిష్టంభనను బద్దలు కొట్టకుండా బెదిరింపులకు దిగింది.గాయం కారణంగా విరామానికి ఐదు నిమిషాల ముందు ఐకోన్ స్థానంలో నిలిచే ముందు ూఖీజ వింగర్ అలిమామి గోరీకి సందర్శకులకు ఉత్తమ ప్రారంభ అవకాశం లభించింది.రెండవ అర్ధభాగం ప్రారంభమైన పది నిమిషాల్లోూఖీజ సెంటర్-బ్యాక్ మౌస్తఫా మ్బో నుండి వచ్చిన స్లో పాస్ ూా+కి గోల్ చేయడానికి బంగారు అవకాశం ఇచ్చింది, కానీ గోల్ కీపర్ ఒబెద్ న్యాంబాడియో గొంకాలో రామోస్ వంకరగా చేసిన ప్రయత్నాన్ని పంచ్ చేశాడు.ఆట ఇంకా 15 నిమిషాలు మిగిలి ఉండగా, ూా+ ఇంకా అగ్రస్థానంలో ఉండగా, దాడి చేసే ఐకోన్ తన జట్టుకు 1-0 స్కోరు సాధించి, సంబరాలు చేసుకోవడానికి నిరాకరించే ముందు ూఖీజ కౌంటర్ను బ్రేక్ చేసింది.గాయం సమయం ఏడు నిమిషాలలో డౌ ఈక్వలైజర్కు అంగుళాల దూరంలోకి వచ్చాడు, తరువాత న్యాంబాడియో మరొక అద్భుతమైన సేవ్ చేసి అద్భుతమైన వ్యక్తిగత ప్రదర్శనను ముగించి లాంగ్-రేంజ్ విటిన్హాను ఆపాడు. ౖస్టెక్.రౌండ్ చివరి ఆటలో, మార్సెయిల్లే ఆరవ-టైర్ బేయుక్స్కు వెళుతుంది, ఆట నార్మాండీలోని కేన్స్ స్టేడ్ మైఖేల్-డి'ఓర్నానోలోని ఫుల్-హౌస్ ముందు వేరే చోటికి తరలించబడింది.శతాబ్దాల నాటి వస్త్రాల నిలయమైన బేయుక్స్, టోర్నమెంట్లో మిగిలి ఉన్న అత్యల్ప జట్టు, డ్రాతో ఉత్తర ఫ్రాన్స్లో మ్యాచ్ ప్రారంభానికి ముందు చివరి 16 రౌండ్ పోటీలు జరిగాయి.శనివారం, మాజీ వోల్వ్స్ కోచ్ గ్యారీ ఓ'నీల్, నాలుగో డివిజన్ జట్టు అవ్రాంచెస్పై 6-0 తేడాతో విజయం సాధించి స్ట్రాస్బర్గ్ బాస్గా తన పదవీకాలాన్ని ప్రారంభించాడు.

# విజయ్ హజారే సెమీస్ ఖరారు



విజయ్ హజారే ట్రోఫీ ఎలైట్ గ్రూప్ సెమీఫైనల్ జట్లు ఖరారు కావడంతో, సెమీఫైనల్ లైనప్ సిద్ధమైంది. సెమీఫైనల్లో కర్ణాటక జట్టు విదర్భతో తలపడనుండగా, సౌరాష్ట్ర జట్టు పంజాబ్తో పోటీపడనుంది.విదర్భ 76 పరుగుల తేడాతో విజయంవిదర్భ జట్టు ఢిల్లీపై సమష్టి ప్రదర్శనతో 76 పరుగుల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచిన ఢిల్లీ బ్యాటింగ్ ఎంచుకోగా, ఓపెనర్లు అమన్ మోఖాడే, అథర్వ తైడే బ్యాటింగ్కు దిగారు. ఈ ఇన్నింగ్స్లో తైడే, యశ్ రాథోడ్ తమ ప్రదర్శనలతో రాణించారు. రాథోడ్ 73 బంతుల్లో ఎనిమిది ఫోర్లు, రెండు సిక్సర్లతో 86 పరుగులు చేశాడు.ధ్రువ్ షోరే కూడా 49 పరుగుల ఇన్నింగ్స్తో తన వంతు సహకారం అందించాడు.ఇషాంత్ శర్మ, నవదీఎఢిల్లీ జట్టు 224 పరుగులకే ఆలౌట్ అయింది, ఈ ఇన్నింగ్స్లో కేవలం ఒకే ఒక్క అర్ధ సెంచరీ నమోదైంది.

# సినిమా



## తెలుగు ప్రేక్షకులను అలరించేలా
# అనగనగా ఒక రాజు

ఈ సంక్రాంతికి భారీ అంచనాల నడుమ విడుదలవుతున్న అసలు సిసలైన పండుగ సినిమా అనగనగా ఒక రాజు. మూడు వరుస ఘన విజయాలతో ప్రేక్షకుల హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న స్టార్ ఎంటర్‌టైనర్ నవీన్ పొలిశెట్టి కథానాయకుడిగా నటించిన ఈ చిత్రాన్ని.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. నూతన దర్శకుడు మారి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మీనాక్షి చౌదరి కథానాయిక. తాజాగా చిత్ర బృందం ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ పొలిశెట్టి మాట్లాడుతూ.. అందరికీ ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు. మన తెలుగువారికి సంక్రాంతి అనేది ప్రత్యేకమైన పండుగ. ఎన్ని బాధలున్నా అవన్నీ మర్చిపోయి మన వాళ్ళను కలుసుకొని సంతోషంగా ఉంటాం. ఒత్తిడిని పక్కన పెట్టి, పిండి వంటలు తింటూ, నలుగురితో నవ్వుకుంటూ చాలా సరదాగా ఉంటాం. అలాంటి ఎనర్జీనే అనగనగా ఒక రాజులో చూడబోతున్నారు. మన ఒత్తిడిని దూరం చేసి, హాయిగా నవ్వించేలా సినిమా ఉంటుంది. ట్రైలర్ కి మీ నుంచి వచ్చిన అద్భుతమైన స్పందన.. సినిమాపై మా నమ్మకాన్ని రెట్టింపు చేసింది. ట్రైలర్ లో ఉన్న జోక్స్ ని సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఒక పర్ఫెక్ట్ పండగ సినిమాలా ఉంది, ఒక ఫ్యామిలీ ఎంటర్టైనర్ లా ఉంది, చాలా చాలా బాగుంది అంటూ అన్ని వర్గాల నుంచి మంచి స్పందన లభించింది. ఇప్పటికే బుకింగ్స్ కి అద్భుతమైన స్పందన లభిస్తోంది. ముఖ్యంగా ఓవర్సీస్ లో ప్రీ సేల్స్ తోనే నా గత చిత్రాల ఓపెనింగ్స్ ని దాటేసింది. మీరు ఈ సినిమాపై చూపుతున్న ఆసక్తికి తగ్గట్టుగానే.. మిమ్మల్ని అలరించేలా ఈ సినిమా ఉంటుంది అన్నారు.

## మన శంకర వర ప్రసాద్ గారును సెలబ్రేట్ చేసుకుంటున్న ప్రేక్షకులకు థాంక్ యూ
- అనిల్ రావిపూడి



మన శంకర వర ప్రసాద్ గారును సెలబ్రేట్ చేసుకుంటున్న ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రేక్షకులకు థాంక్ యూ సో మచ్– అనిల్ రావిపూడి మెగాస్టార్ చిరంజీవి, హిట్ మెషిన్ అనిల్ రావిపూడి మెగా బ్లాక్ బస్టర్ మన శంకర వర ప్రసాద్ గారు విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో అలరించారు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మించిన ఈ చిత్రంలో నయనతార కథానాయిక నటించారు. శ్రీమతి అర్చన ఈ చిత్రాన్ని ప్రజెంట్ చేశారు. ప్రిమియర్స్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా జనవరి 12న విడుదలైన ఈ చిత్రం మెగా బ్లాక్ బస్టర్ సక్సెస్ ని అందుకొని రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్స్ తో హౌస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ మెగా బ్లాక్ బస్టర్ థాంక్ యూ మీట్ నిర్వహించారు. అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. ఈ సంక్రాంతిని కూడా నాకు ఇంత మెమొరబుల్ గా చేసిన ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రేక్షకులందరికీ థాంక్యూ సో మచ్. మళ్లీ మళ్లీ ఇలాంటి మంచి సినిమాలు తీసి మీకు ఆనందాన్ని ఇచ్చి దాని ద్వారా కృతజ్ఞతలు తెలియజేసుకుంటాను. నా కెరీర్ లో చాలా ఫాస్ట్ గా ఫినిష్ చేసిన స్క్రిప్ట్ ఇది. 25 రోజుల్లో స్క్రిప్ట్ పూర్తి చేశాను. దానికి కారణం మెగాస్టార్ చిరంజీవి గారు. కాసేపు చిరంజీవి గారు అనకుండా సగటు ప్రేక్షకులు చిరంజీవి గారిని ఎలా అభిమానిస్తారో అనుకుంటే.. డైలాగులు చాలా కూల్ గా క్యాజువల్ బాడీ లాంగ్వేజ్ తో మాట్లాడాలంటే దానికి ఇన్స్పిరేషన్ ఇచ్చింది... చిరంజీవి, కంటి నుంచి నీళ్లు బయటికి రాకుండా మనందరినీ ఏడిపించాలంటే... చిరంజీవి, డ్యాన్స్ ని గ్రేస్ ఫుల్ గా చేయాలంటే.. చిరంజీవి, వందమంది ఫైటర్స్ ఎదురుగా నిలబడితే ఒక ఆటిట్యూడ్ తో సిగరెట్ వెలిగించి బాసిజం చూపించాలంటే.. చిరంజీవి.. ఇలా చెప్పుకుంటూ పోతే నటనలో ఉన్న నవరసాలని అద్భుతంగా అందంగా తన మార్క్ స్టైల్ తో మనందరికీ ప్రజెంట్ చేసింది చిరంజీవి, అలాంటి చిరంజీవి గారికి కథ రాస్తున్నప్పుడు ఆయనలో ఉన్న ప్రత్యేకతలు అన్నిటిని కలుపుకుంటూ వెళ్లిపోయాను.

## జపాన్‌లో 'పుష్ప కున్రిన్'గా

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కెరీర్‌లోనే అతిపెద్ద బ్లాక్‌బస్టర్‌గా నిలిచి, భారత సినీ పరిశ్రమను షేక్ చేసిన చిత్రం 'పుష్ప 2: ది రూల్'. ఇప్పుడీ చిత్రం జపాన్‌లో సందడి చేయనుంది. విడుదలైన రోజు నుంచే ఓ సెన్సేషనల్‌గా మారిన ఈ సినిమా ఇండియన్ సినీ బాక్సాఫీస్ దగ్గర తిరుగులేని బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించింది. ఈ సినిమాలో జపాన్‌కు సంబంధించి ఓ స్పెషల్ రెఫరెన్స్ కూడా ఉన్న సంగతి తెలిసిందే. పుష్ప ఎంట్రీ ఫైట్ సీన్ జపాన్ నేపథ్యంలో సాగుతుంది. ఇందులో అల్లు అర్జున్ స్వయంగా జపనీస్‌లో డైలాగ్స్ చెప్పటం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. జపాన్ ప్రేక్షకుల్లో పుష్ప 2పై మరింత ఆసక్తిని పెంచనున్నాయి. పుష్ప 2 సినిమాను జపాన్‌లో 'పుష్ప కున్రిన్'గా జనవరి 16న విడుదల వుతోన్న సందర్భంగా అల్లు అర్జున్ తన కుటుంబ సభ్యులతో కలిసి టోక్యో చేరుకున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ అందమైన నగరం ఉన్న ఫొటోను తీసి పోస్ట్ చేశారు. దీనికి సింపుల్‌గా టోక్యో అనే క్యాప్షన్ పెట్టారు. గీక్ పిక్చర్స్, షోచికు సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి పుష్ప మ్యాడ్‌నెస్‌ను జపాన్ సిల్వర్ స్క్రీన్స్ మీదకు తీసుకు వస్తున్నాయి. జపాన్ ప్రేక్షకులకు ఇండియన్ బ్లాక్ బస్టర్స్ సినిమాలకు మంచి ఆదరణ చూపారు. ఈ నేపథ్యంలో పుష్ప కున్రిన్ ఘన విజయం సాధిస్తుందని నిర్మాతలు నమ్మకంగా ఉన్నారు.



• అల్లు అర్జున్

## రాణీ ముఖర్జీ ప్రధాన పాత్రలో
# 'మర్దానీ 3'



ప్రముఖ నిర్మాణ సంస్థ యశ్‌రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై రాణీ ముఖర్జీ ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'మర్దానీ 3' ట్రైలర్ విడుదలైంది. హిందీ చిత్ర పరిశ్రమలోని ఉమెన్ ఓరియెంటెడ్ చిత్రాల్లో 'మర్దానీ 3' సక్సెస్‌ఫుల్ ఫ్రాంచైజీలో భాగంగా అందరినీ మెప్పిస్తోంది. దశాబ్దానికి పైగా ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణతో పాటు, విమర్శకులు ప్రశంసలను కూడా సినిమా అందుకుంటోంది. మన దేశంలో మహిళా పోలీస్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న ఫిల్మ్ యూనివర్స్‌గా, సినీ ప్రేమకుల హృదయాల్లో కల్ట్ మూవీగా మర్దానీ ఫ్రాంచైజీ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకుంది. ఈ ఫ్రాంచైజీలో భాగంగా రూపొందిన 'మర్దానీ 3'లో వృత్తిలోరాజీ పడకుండా ధైర్య సాహసాలను ప్రదర్శించే పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ శివానీ శివాజీ రాయ్ పాత్రలో రాణీ ముఖర్జీ కనిపించనున్నారు. దేశంలో అదృశ్యమైపోతున్న అనేక మంది బాలికలను కాపాడేందుకు ఆమె చేసే పోరాటమే ఈ సినిమా కథాంశం. ఈ మర్దానీ 3లో రాణీ ముఖర్జీ పాత్రను ఎదిరించే క్రూరమైన విలన్ రోల్‌లో ప్రముఖ నటి మల్లికా ప్రసాద్ నటించారు. న్యాయం కోసం చేసే ఈ పోరాటం మరింత హిసాత్మకంగా ఉండనుంది. మర్దానీ 3లో సైతాన్ ఫేమ్ జానకి బొడివాలా కీలక పాత్రలో నటించటం ద్వారా మర్దానీ ఫ్రాంచైజీలోకి ఎంట్రీ ఇచ్చారు. ఈ చిత్రానికి ది రైల్వే మెన్ ద్వారా అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ఆయుష్ గుప్తా కథ, స్క్రీన్‌ప్లే అందించారు.

# హీటెక్కిస్తున్న గ్లోబల్ స్టార్



• ప్రియాంక చోప్రా

గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా ఎప్పటికప్పుడు తన నటనతోనే కాదు అందంతో కూడా ఆడియన్స్ ను ఆకట్టుకుంటూ ఉంటుంది. ఇటీవల గోల్డెన్ గ్లోబ్ అవార్డ్స్ వేడుకల్లో సందడి చేసిన ఈ ముద్దుగుమ్మ.. తాజాగా తన ఇంస్టాగ్రామ్ వేదికగా కొన్ని ఫోటోలను పంచుకుంది. ఇప్పటివరకు గోల్డెన్ గ్లోబ్ అవార్డ్స్ వేదికపై తన భర్త నిక్ జోనస్ తో కలిసి సందడి చేసిన ఈమె.. తాజాగా క్రీమ్ కలర్ డ్రెస్ ధరించి అందాలు ఆరబోస్తూ అభిమానులను ఉక్కిరిబిక్కిరి చేసింది. మరొకసారి తన భర్తతో కలిసి ఫోటోలకు ఫోజులిచ్చింది ఈ ముద్దుగుమ్మ. ఈ ఫోటోలు చూసిన అభిమానులు గ్లామర్ తో ఇంకెంత హీటెక్కిస్తావ్ అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఇకపోతే ఇక్కడ తన భర్త నిక్ జోనస్ తో కలిసి దిగిన ఫోటోలు అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. అమ్మడి అందానికి ఫిదా అవుతున్నారు అభిమానులు. అంతేకాదు పలు రకాల కామెంట్లతో కామెంట్ బాక్స్ నింపేస్తున్నారు.. మొత్తానికైతే గోల్డెన్ గ్లోబ్ అవార్డ్స్ ఈవెంట్ తర్వాత ప్రియాంక చోప్రా షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ప్రియాంక చోప్రా ప్రస్తుతం తెలుగులో చేస్తున్న చిత్రం వారణాసి. లెజెండ్రీ దిగ్గజ దర్శకుడు రాజమౌళి దర్శకత్వంలో సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా నటిస్తున్న చిత్రం ఇది. ఆఫ్రికన్ అడవులలో యాక్షన్ అడ్వెంచర్ మూవీగా రాబోతున్న ఈ చిత్రంలో మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. అంతేకాదు ఈ సినిమాలో ప్రకాష్ రాజ్ మరోసారి మహేష్ బాబుకు తండ్రిగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో మందాకిని అనే పవర్ఫుల్ పాత్రలో ప్రియాంక చోప్రా నటిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా నుండి ఈమె ఫస్ట్ లుక్ పోస్టర్ ను కూడా మేకర్స్ రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. అందులో చీర కట్టుకొని చేతిలో గన్ను పట్టుకొని యాక్షన్ పెర్ఫార్మెన్స్ తో అందరినీ ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం నటిగా కొనసాగుతున్న ఈమె.. 2000 సంవత్సరంలో ప్రపంచ సుందరి కిరీటాన్ని దక్కించుకుంది. ఆ తర్వాతే సినిమాలలో అవకాశాలు లభించాయి. అలా తొలిసారి 2002లో తమిళ చిత్రం తమిళన్ ద్వారా ప్రేక్షకులకు పరిచయమైంది ఈ ముద్దుగుమ్మ.

## అమర్‌దీప్ చౌదరి సుమతీ శతకం నుండి
# తొలి మెలోడి



విజన్ మూవీ మేకర్స్ బ్యానర్ పై సాయి సుధాకర్ కొమ్మలపాటి నిర్మాతగా ఎంఎం నాయుడు రచన దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం సుమతీ శతకం. అమర్దీప్ చౌదరి, శైలి చౌదరి జంటగా నటిస్తున్న ఈ చిత్రంలో టేస్టీ తేజ, మహేష్ విట్ట, జెడివి ప్రసాద్, ఆకెళ్ళ గోపి కృష్ణ, కిరణ్ విజయ్, మిర్చి కిరణ్, నెల్లూరు నీరజ, మలక్పేట్ శైలజ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి నహిద్ మహమ్మద్ ఎడిటింగ్ చేయగా ఎస్ హలేష్ సినిమాటోగ్రాఫర్ గా చేశారు. ఇప్పటికే ఈ చిత్రం నుండి విడుదల అయిన ఫస్ట్ లుక్ ? టీజర్ కు ప్రేక్షకుల నుండి మంచి స్పందన లభించింది. ఫిబ్రవరి 6వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న సందర్భంగా ఈ చిత్రం నుండి ఎక్కడే ఎక్కడే పాటను మేకర్స్ విడుదల చేశారు. తిరుపతి జావన రాసిన ఈ పాటకు ధనుంజయ్ సీపన తన స్వరాన్ని జోడించి అద్భుతంగా పాడారు. ఈ చిత్రానికి సుభాష్ ఆనంద్ సంగీతాన్ని అందించారు. ప్రస్తుతం ఈ పాట యూట్యూబ్ ద్వారా ఆదిత్య మ్యూజిక్ లో ప్రేక్షకులకు అందుబాటులో ఉంది. ఇక ఈ పాట విషయానికి వస్తే ఎక్కడే ఎక్కడే అంటూ మొదలైన ఈ పాట మంచి మెలోడి రూపంలో లవ్ సాంగ్ అని అర్థం అవుతుంది. ఎంతో అర్థమంతమైన లిరిక్స్ ఉన్న ఈ పాట త్వరలోనే మంచి చార్ట్ బస్టర్ గా చిత్రానికి ప్లస్ గా నిలుస్తుంది అని తెలుస్తుంది.






# నారీ నారీ నడుమ మురారితో ఇది శర్వా సంక్రాంతి అవుతుంది



చార్మింగ్ స్టార్ శర్వా, రామ్ అబ్బరాజు దర్శకత్వంలో నటిస్తున్న హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ నారీ నారీ నడుమ మురారి. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రై. లిమిటెడ్‌తో కలిసి అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మించిన ఈ చిత్రంలో సంయుక్త, సాక్షి వైద్య కథానాయికలుగా నటిస్తున్నారు. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్ క్రియేట్ చేసింది. జనవరి 14న ఈ చిత్రం థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్ రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. నిర్మాత అనిల్ సుంకర మాట్లాడుతూ.. నిర్మాతగా ఇది 16వ సంవత్సరం. జనవరి 14, 2010 నమో వెంకటేశా విడుదలైయింది. యాదృచ్ఛికంగా జనవరి 14న నారీనారీ నడుమ మురారి రిలీజ్ అవుతుంది. సామజవరగమన ఒక మిరాకిల్. కోవిడ్ సమయంలో అసలు సినిమాలు జరుగాతయా లేదా ఆనుకున్న సమయంలో శ్రీవిష్ణు గారు ఒక్క కాల్ తో సినిమా చేశారు. ఈ సినిమాలో కూడా శ్రీ విష్ణు గారికి ఒక మంచి క్యామియో రోల్ ఉంది. ఆయన ఉన్నంత సేపు మీరు నవ్వుతూనే ఉంటారు. శ్రీ విష్ణు గారు డబ్బింగ్ లో ఇంప్రవైజ్ చేసిన డైలాగులు చాలా బాగున్నాయి. సామజ.. కథ చెప్పిన తర్వాత ఆ క్యారెక్టర్ లో నరేష్ గారిని తప్పితే మరొకరిని ఊహించలేను. ఆయన కోసం రెండు నెలలు ఆగాను. ఆయన ఓకే చేసిన తర్వాత ఆ రోజే సినిమా హిట్ అనుకున్నాం. ఈ సినిమా చూసిన తర్వాత డబల్ హిట్ అంటారు. డైరెక్టర్ రామ్ అద్భుతంగా తీర్చిదిద్దారు. కామెడీ ఎంటర్‌టైన్మెంట్ ఎమోషన్ డ్రామా అన్ని అద్భుతంగా ఉంటాయి. సాక్షి, సంయుక్త ఇద్దరు కూడా చాలా చక్కగా పెర్ఫార్మ్ చేశారు. సంయుక్త చాలా సపోర్ట్ చేసింది. సాక్షి మా హీరోయిన్. తనకి హిట్ ఇవ్వలేకపోయానే ఒక చిన్న వెలితి ఉండేది. ఈ సినిమాతో తనకి కచ్చితంగా హిట్ పడుతుంది. ఇది తనకి బిగ్గెస్ట్ సక్సెస్ అవుతుంది. రామ్ మోస్ట్ హార్డ్ వర్కింగ్ డైరెక్టర్. కంటెంట్ బాగుంటే గ్యారెంటీగా ఆడేస్తుందనే సీజన్ సంక్రాంతి. అది నా ఫస్ట్ సినిమా నుంచి తెలిసింది. నమో వెంకటేశా జనవరి 7వ తేదీకి షూటింగ్ పూర్తి అయింది. జనవరి 14 లో సినిమా రిలీజ్ చేశాం. హౌస్ ఫుల్ గా రన్ అయ్యింది. ఈ సినిమా విషయంలో కూడా చాలామందికి కొన్ని అనుమానాలు ఉండొచ్చు. అయితే సినిమా ట్రైలర్ రిలీజ్ అయిన తర్వాత మా కాన్ఫిడెన్స్ ఏంటో అందరికీ అర్థమైపోయింది. ఆలస్యం నవ్వులు మొదలైపోతాయి.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044